


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
ఆదివారం | 19 మే 2024 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 172
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం శుద్ధ. ఏకాదశి మ.1.08, హస్త రా.2.50, వర్జ్యం ఉ.9.31 నుంచి 11.18 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం సా.4.30 నుంచి 5.30 వరకు

## పోలింగ్ అనంతర హింసపై
# సిట్ దర్యాప్తు ప్రారంభం

● సిట్‌కు బాధ్యత వహిస్తున్న బ్రిజ్‌లాల్ ● శుక్రవారం రాత్రి డీజీపీతో సమావేశం ● 13 మందితో బ్రిజ్‌లాల్ టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు ● పోలింగ్ స్టేషన్‌లలో జరిగిన గొడవలపై దృష్టి


6 లో

ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, లోక్‌సభ పోలింగ్ అనంతరం జరిగిన హింసాత్మక ఘటనలపై సిట్ దర్యాప్తు ప్రక్రియ ప్రారంభమైంది. వినీత్ బ్రిజ్‌లాల్ నేతృత్వంలో ఏర్పాటైన 13 మంది సభ్యులతో కూడిన సిట్ ఇవాళ తొలిసారిగా ఆన్‌లైన్‌లో సమావేశమైంది. సిట్‌కు బాధ్యత వహిస్తున్న బ్రిజ్‌లాల్ శుక్రవారం రాత డీజీపీతో సమావేశమయ్యారు. అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాల్సి ఉన్నందున ఉదయాన్నే పని ప్రారంభించారు. మార్నింగ్ 13 మందితో బ్రిజ్‌లాల్ మాట్లాడారు. టెలీకాన్ఫరెన్స్‌లో సమావేశమైన సిట్ సభ్యులు...రెండు రోజుల్లో చేపట్టాల్సిన దర్యాప్తు, పర్యటించాల్సిన ప్రాంతాలను గుర్తించారు. దర్యాప్తు ఏ అంశాలపై ఉండాలి... ఎవరెవర్ని విచారించాలి...ఇప్పటి వరకు జరిగిన దర్యాప్తు అంశాలు ఏంటనే దానిపై సమగ్ర అవగాహనకు వచ్చారు.

## మోడీ వ్యాఖ్యలు
# సరికావు

● ఓటర్లను రెచ్చగొడుతున్నారన్న కాంగ్రెస్ ● కస్సుమన్నకాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ● ప్రధానిపై సత్వర చర్యలు ఈసీ తీసుకోవాలని డిమాండ్ ● మహారాష్ట్రలో 46 సీట్లు గెలుస్తామని ఏఐసిసి చీఫ్ ధీమా ● రాజ్యాంగ ప్రకారం అన్నింటినీ పరిరక్షిస్తామని స్పష్టీకరణ

లోక్సభ ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓటర్లను రెచ్చగొడుతున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. విపక్ష 'ఇండియా'కి ఓటు వేసి గెలిపిస్తే రామాలయంపై బుల్డోజర్ నడిపిస్తుందంటూ పదేపదే ప్రధాని చేస్తున్న వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


6 లో

## ధైర్యముంటే అరెస్టు చేసుకోండి : సిఎం కేజ్రీవాల్ సవాల్


2 లో

● తమ పార్టీకి చెందిన వారిని ఒక్కొక్కరినీ జైలుకు పంపిస్తూ మోడీ గేమ్ ఆడుతున్నారని విమర్శ ● రేపు మధ్యాహ్నం బీజేపీ కార్యాలయానికి వస్తాం... అరెస్ట్ చేసుకోండని ఆగ్రహం ● ఆమ్ ఆద్మీ పార్టీ చేసిన తప్పేమిటని నిలదీసిన కేజ్రీవాల్

## తెలంగాణకు ప్రశ్నించే గొంతుకలు కావాలి


6 లో

● పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్ రెడ్డిని గెలిపించాలి
● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఈరోజు తెలంగాణకు కావలసింది అధికార స్వరాలు కాదు.. ధిక్కార స్వరాలు.. ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఖమ్మం వరంగల్ నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ కేటీఆర్ ట్వీట్ చేశారు.బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి హన్మకొండ జిల్లాలోని ఒక మారుమూల గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. ప్రతిష్టాత్మక బిట్స్ పిలానిలో విద్యాభ్యాసం చేశారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ధరణిపై, సాగునీటి ప్రాజెక్టులపై
# సీఎం సమీక్ష

● ఎన్నికల కోడ్ అమల్లో కేబినెట్ భేటీకి ఈసీ అనుమతి కోరిన ప్రభుత్వం ● రాత్రి ఏడు గంటల వరకు ఈసీ నుంచి లేని స్పందన ● రాత్రి వరకు సచివాలయంలోనే వేచి ఉన్న మంత్రులు, అధికారులు ● ఈసీ నుంచి అనుమతి రాకపోవడంతో కేబినెట్ భేటీ వాయిదా

వివరాలు-6లో



# లండన్‌లో దిగిన జగన్ ఫ్యామిలీ

● ఫ్లైట్ దిగాక ఎయిర్ పోర్టులో అభిమానులు జై జగన్ నినాదాలు ● రెండువారాలు అక్కడే ఉండి జూన్ ఒకటిన తిరిగిరానున్న ఏపి సిఎం ● జగన్ ఇండియా నుంచి వెళ్తున్న సమయంలో అనుమాతుని గుర్తింపు ● అమెరికాలోని వాషింగ్టన్‌కు చెందిన డాక్టర్ తుళ్లూరు లోకేష్ నిర్ధారణ ● విపక్షాల మండిపాటు

ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల్లో కీలక ఘట్టమైన పోలింగ్ ముగియడంతో.. విదేశీ పర్యటనకు వెళ్లారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. శుక్రవారం రాత్ర కుటుంబ సభ్యులతో కలిసి విజయవాడ (గన్నవరం ఎయిర్‌పోర్ట్) నుంచి బయల్దేరి వెళ్లిన సంగతి తెలిసిందే. శుక్రవారం రాత్ర బయలుదేరిన సీఎం జగన్.. ఇవాళ మధ్యాహ్నం లండన్ చేరుకున్నారు. జగన్ లండన్ విమానాశ్రయంలో దిగగానే.. అక్కడ కూడా జై జగన్ అంటూ నినాదాలు మారుమోగాయి.


3 లో

## అంతా ఇంతే!




ఆయన అక్కడ ఉంటేనే బెటర్ సార్ ఏపీలో ఉంటే మరిన్ని గొడవలు జరుగుతాయి

## స్ట్రాంగ్ రూంల వద్ద
# భద్రత పెంచండి


2 లో

● రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా ఆదేశాలు ● శ్రీకాకుళంలో ఈసీ పర్యటన ● జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజిర్ జిలాని సమూన్, ఎస్పీలతో కలిసి స్ట్రాంగ్ రూంల పరిశీలన

ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్టమైన భద్రత పాటించే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా ఆదేశించారు. శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూంలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారితో పాటు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ , జిల్లా ఎస్పీ జి.ఆర్. రాధికలతో కలిసి శనివారం ఆయన పరిశీలించారు.

## దిమ్మతిరిగేలా,
# మాడుపగిలేలా


3 లో

● కడప కోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే పై స్పందించిన వైఎస్ షర్మిల ● దురాత్ముల నీచబుద్ధికి చెంపపెట్టు ● న్యాయమే గెలుస్తుందని నిరూపణ అయ్యిందని హర్షం ● ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



## ధైర్యముంటే అరెస్టు చేసుకోండి : మోడీకి ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ సవాల్

ఢిల్లీ: ఆమ్‌ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మాలీవాల్ పై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్ పాల్పడిన ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేవుతోంది. దీంతో బిభవ్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. దీనిపై కేజ్రీవాల్ స్పందించారు. పార్టీ నేతలతో భాజపా ప్రధాన కార్యాలయానికి చేరుకుంటానని.. వీలైతే అందరినీ అరెస్టు చేసుకోవాలంటూ సవాల్ చేశారు.ప్రధాని మోదీ జీ.. మీరు ఆప్ నేతలైన మనీశ్ సిసోదియా, సంజయ్‌సింగ్, నాతో సహా ఒక్కొక్కరినీ కారాగారానికి పంపిస్తూ గేమ్ ఆడుతున్నారు. ఆదివారం మధ్యాహ్నం 12గంటలకు నేను నా పార్టీ సీనియర్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎంపీలందరితో కలిసి భాజపా ప్రధాన కార్యాలయానికి వస్తా. ఎవరెవరిని జైల్లో పెట్టాలనుకుంటున్నారో ఒకేసారి పెట్టేయండి. నేతల్ని జైల్లో పెట్టడం ద్వారా పార్టీని అణిచివేయాలను మీరు అనుకుంటున్నారు. ఇలాంటి చర్యలతో పార్టీ విచ్ఛిన్నం కాదు.. కావాలంటే ప్రయత్నించండి అన్నారు. మాలీవాల్‌ను బయటకు పంపిన భద్రతా సిబ్బంది.. కేజ్రీవాల్ నివాసం నుంచి మరో వీడియో.

**మేం చేసిన తప్పేంటి..? :** ఇంతకీ ఆప్ ఏం తప్పు చేసింది?పేదలకు నాణ్యమైన విద్య, మొహల్లా క్లినిక్‌లను అందించడమే అది చేసిన తప్పా? మంచి పనులకు అడ్డుకట్ట వేసేందుకే భాజపా తీవ్రంగా యత్నిస్తోంది. మా నేతలందరినీ జైల్లో పెట్టి ఆప్‌ను నాశనం చేయాలని చూస్తోంది. అది ఎన్నటికీ జరగదు. ఆప్ ప్రజల గుండెల్లో ఉంది అని కేజ్రీవాల్ దుయ్యబట్టారు.

**డ్రామాలు ఆపండి: భాజపా**

ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలపై భాజపా స్పందించింది. సొంత పార్టీ మహిళా నేతపై జరిగిన దాడిపై కేజ్రీవాల్ మౌనం వహిస్తున్నారు.

# పోలింగ్ అనంతర హింసపై
# సిట్ దర్యాప్తు ప్రారంభం

- సిట్‌కు బాధ్యత వహిస్తున్న బ్రిజ్‌లాల్ • శుక్రవారం రాత్రి డీజీపీతో సమావేశం
- 13 మందితో బ్రిజ్‌లాల్ టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు
- పోలింగ్ స్టేషన్‌లలో జరిగిన గొడవలపై దృష్టి



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, లోక్‌సభ పోలింగ్ అనంతరం జరిగిన హింసాత్మక ఘటనలపై సిట్ దర్యాప్తు ప్రక్రియ ప్రారంభమైంది. వినీత్ బ్రిజ్‌లాల్ నేతృత్వంలో ఏర్పాటైన 13 మంది సభ్యులతో కూడిన సిట్ ఇవాళ తొలిసారిగా ఆన్‌లైన్‌లో సమావేశమైంది. సిట్‌కు బాధ్యత వహిస్తున్న బ్రిజ్‌లాల్ శుక్రవారం రాత డీజీపీతో సమావేశమయ్యారు. అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాల్సి ఉన్నందున ఉదయాన్నే పని ప్రారంభించారు. మార్నింగ్ 13 మందితో బ్రిజ్‌లాల్ మాట్లాడారు. టెలికాన్ఫరెన్స్‌లో సమావేశమైన సిట్ సభ్యులు...రెండు రోజుల్లో చేపట్టాల్సిన దర్యాప్తు, పర్యటించాల్సిన ప్రాంతాలను గుర్తించారు. దర్యాప్తు ఏ అంశాలపై ఉండాలి... ఎవరెవర్ని విచారించాలి...ఇప్పటి వరకు జరిగిన దర్యాప్తు అంశాలు ఏంటనే దానిపై సమగ్ర అవగాహనకు వచ్చారు. అనంతరం బాధిత ప్రాంతాల్లో పర్యటనకు బయల్దేరారు. 13 మంది సభ్యులతో ఏర్పాటైన సిట్ పోలింగ్ అనంతరం హింస చెలరేగిన ప్రాంతాల్లో పర్యటన కోసం టీమ్‌లుగా విడిపోయింది. ప్రధానంగా హింసాత్మక ఘటనలు నాలుగు ప్రాంతాల్లో జరిగాయి. అందుకే సిట్ బృందం కూడా నాలుగు టీమ్‌లుగా విడిపోయింది. ఒక్కో బృందం ఒక్కో ప్రాంతంలో పర్యటించి అక్కడ జరిగిన ఘటనలపై సమగ్ర విచారణ చేపట్టనున్నారు. సిట్ సభ్యులు మాచర్ల, నరసరావుపేట, చంద్రగిరి, తాడిపత్రిలో పర్యటనకు బయల్దేరి వెళ్లారు. అక్కడ ఇప్పటికే పోలీసులు దర్యాప్తులో తేలిన వివివరాలు తీసుకోనున్నారు. ఆ రోజు జరిగిందే మీడియా నుంచి వీడియో ఫుటేజ్ కూడా తీసుకోనున్నారు. సీసీ కెమెరాల ఫుటేజ్‌న విశ్లేషించనున్నారు. స్థానిక పోలీసులతో మాట్లాడి పోలింగ్‌కు ముందు రోజు నుంచి ఏం జరిగిందనే వివరాలు రాబట్టబోతున్నారు. పోలింగ్ స్టేషన్‌లలోజరిగిన గొడవలపై కూడా దృష్టి సారించారు. పోలింగ్ అనంతరం జరిగిన గొడవలపై ఏర్పాటైన సిట్ బృందంలోని సభ్యులుగా ఎవరెవరు ఉన్నారంటే... ఏసీబీ ఎస్పీ రమాదేవి, అదనపు ఎస్పీ సౌమ్యలత, ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి, సీఐడీ డీఎస్పీ శ్రీనివాసులతోపాటు వీ శ్రీనివాస్‌రావు, రవి మనోహర్ చారీ అనే మరో ఇద్దరు డీఎస్పీలు ఉన్నారు. వీళ్లతోపాటు వెంకటరావు, రామకృష్ణ, భూషణం, ఎన్ ప్రభాకర్, శివప్రసాద్, జీఐ శ్రీనివాస్, ఎస్ఐలను కూడా సిట్‌లో నియమించారు. ఈ 13 మంది కలిసి రెండు రోజుల్లో ఆయా ప్రాంతాల్లో పర్యటించి అధికారులను, ఇతర వర్గాలను విచారించి రెండ నివేదిక సమర్పించాల్సి ఉంటుంది. అనంతరం దాన్ని పరిశీలించిన తర్వాత ఎన్నికల సంఘం మరిన్ని చర్యలు తీసుకోనుంది. ఇప్పటికే పలువురు ఐపీఎస్ అధికారులపై వేటు వేసింది. మరికొందరిపై శాఖాపరమైన విచారణకు ఆదేశించింది. ఇప్పుడు ఈ నివేదిక వచ్చిన తర్వాత మరిన్ని చర్యలు ఉండే అవకాశం ఉందని పోలీసు వర్గాలు చెబుతున్నాయి.

మరో వైపు పలు ఘటనల్లో పోలీస్ ఉన్నతాధికారుల వైఫల్యం కనిపించడంతో ఇద్దరు ఎస్పీ స్థాయి అధికారుల్ని సస్పెండ్ చేశారు. మరికొంత మందిని బదిలీ చేశారు. పలువురు దిగువస్థాయి పోలీసు అధికారుల్ని సస్పెండ్ చేశారు. ఇప్పటికే కౌంటింగ్ అనంతర హింస ఎక్కువగా ఉంటుందని ఇంటలిజెన్స్ వర్గాలు హెచ్చరికలు జారీ చేయడంతో పెద్ద ఎత్తున బలగాలను ఏపీకి తరలిస్తున్నారు.

## లండన్‌లో దిగిన జగన్ ఫ్యామిలీ



అమరావతి... ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల్లో కీలక ఘట్టమైన పోలింగ్ ముగియడంతో.. విదేశీ పర్యటనకు వెళ్లారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. శుక్రవారం రాత్ర కుటుంబ సభ్యులతో కలిసి విజయవాడ (గన్నవరం ఎయిర్‌పోర్ట్) నుంచి బయల్దేరి వెళ్లిన సంగతి తెలిసిందే. శుక్రవారం రాత్ర బయలుదేరిన సీఎం జగన్.. ఇవాళ మధ్యాహ్నం లండన్ చేరుకున్నారు. జగన్ లండన్ విమానాశ్రయంలో దిగగానే.. అక్కడ కూడా జై జగన్ అంటూ నినాదాలు మారుమోగాయి. ఎయిర్‌పోర్ట్‌లో ఫ్లైట్ దిగి కారు ఎక్కుతుండగా అభిమానులు జై జగన్ అంటూ నినాదాలు చేశారు. చిరునవ్వుతో జగన్ ఎయిర్‌పోర్టులో ఉల్లాసంగా కనిపించారు. ఈ నెల 31వ తేదీ తిరిగి బెజవాడ చేరుకోనున్నారు సీఎం వైఎస్ జగన్.. అయితే, సీఎం జగన్ లండన్ వెళ్లే సమయంలో ఎయిర్ పోర్ట్‌లో అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తిని పోలీసులు అదువులోకి తీసుకున్నారు. పోలీసులు అదువులోకి తీసుకున్న వ్యక్తి అమెరికాలోని వాషింగ్టన్‌కు చెందిన డాక్టర్ తుళ్లూరు లోకేష్ గా గుర్తించారు.. లోకేష్ కి అమెరికన్ సిటీజన్ షిప్ ఉన్నట్టు కూడా నిర్ధారణకు వచ్చారు పోలీసులు.. అయితే, సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి విదేశీ పర్యటనకు సంబంధించిన కొన్ని మెసేజ్ లు ముందుగానే లోకేష్ పెట్టినట్టు గుర్తించారు.. సీఎం జగన్ వెళ్లే సమయంలో ఎయిర్‌పోర్ట్‌లో లోకేష్ కనపడటంతో అదువులోకి తీసుకున్నారు పోలీసులు.. అయితే, పోలీసులు గట్టిగా ప్రశ్నించడంతో గుండె పోటు వచ్చిందని లోకేష్ చెప్పినట్టుగా తెలుస్తుండగా.. ఆ వెంటనే లోకేష్‌ను ఆస్పత్రిలో చేర్చారు పోలీసులు.. అయితే, సీఎం జగన్ విదేశీ పర్యటనకు లోకేష్‌కి సంబంధం ఏంటి? ఆ సమయంలో ఎందుకు ఎయిర్‌పోర్ట్‌కు వచ్చాడు..? లోకేష్.. సీఎం విదేశీ పర్యటనకు సంబంధించిన మెసేజ్‌లను ఎవరికి పెట్టాడు..? తదితర అంశాలను తెలుసుకునే ప్రయత్నాలు ఉన్నారు పోలీసులు. కాగా ఆంధ్రప్రదేశ్ ఆపద్ధర్మ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తరుచుగా తాను పేదవాడినని చెబుతుంటారు. పెత్తందారులతో యుద్ధం చేస్తున్నానని, అందరూ ఈ పేదవాడివైపు నిలవాలంటూ పిలుపునిస్తుంటారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అయితే ఫోన్ లేదని చెప్పారు. ప్రస్తుత లండన్ పర్యటనపై సోషల్ మీడియాలో నెటిజన్ల మధ్య పెద్ద చర్చ నడుస్తోంది. పెత్తందారులంతా భూమి మీదే ఉన్నారని, పేదవాడు మాత్రం ఆకాశంలో విమానాల్లో ఉన్నాడంటూ పోస్టులమీద పోస్టులు పెడుతున్నారు. దీనిపై వైసీపీ తరఫున, తెలుగుదేశం పార్టీ తరఫున రెండుగా విడిపోయిన నెటిజన్లు సోషల్ మీడియాలో యుద్ధం చేస్తున్నారు.

వైఎస్ జగన్ కుటుంబ సమేతంగా లండన్ పర్యటనకు వెళ్లారు. వాస్తవానికి ఇది వ్యక్తిగత పర్యటన అని చెబుతున్నారు. అటువంటప్పుడు ప్రభుత్వ నిధుల నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకూడదు. కానీ ఆయన రక్షణ కోసం కోట్ల రూపాయలను ఖర్చుపెట్టాల్సి వస్తోంది. దాదాపు రెండువారాలు అక్కడే ఉండి జూన్ ఒకటిన తిరిగిరానున్నారు. విస్టా జెట్ కంపెనీకి చెందిన బొంబార్డియర్ 7500 అనే అత్యంత విలాసవంతమైన విమానంలో జగన్ లండన్ వెళ్లారు. గంటకు రూ.12 లక్షలు ఖర్చుపెట్టే వ్యక్తి పేదవాడా? పెత్తందారా? అంటూ తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు ప్రశ్నిస్తున్నారు. ఖర్చంతా

**ప్రభుత్వమే భరించాలి..**

ఆపద్ధర్మ ముఖ్యమంత్రి జగన్ కు రక్షణగా ఇప్పటికే నలుగురు అధికారులు లండన్ వెళ్లారు. వారికి విమాన టికెట్లు, వసతి, ఇతర్రతా ఖర్చులు కలిపి రూ.కోటిన్నర అవుతోంది. ఈ ఖర్చంతా ప్రభుత్వమే భరించాలి. సీఎం జగన్ వ్యక్తిగత పర్యటన కాబట్టి ఆయన వరకు ఆయన ఖర్చుపెట్టుకున్నా భద్రతా సిబ్బంది ఖర్చు మాత్రం రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి.

# ఏపీలోని మూడు జిల్లాలకు ఎస్పీల నియామకం



- రణరంగంగా పల్నాడు, అనంతపురం, తిరుపతి జిల్లాలు • మొత్తం వ్యవహారంపై కేంద్ర ఎన్నికల కమిషన్ కన్నెర్ర
- ఆయా జిల్లాల ఎస్పీలు, పలువురు పోలీసు ఉన్నతాధికారులపై ఈసీ వేటు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో జరిగిన గొడవలు అన్నీ ఇన్నీ కావు. ముఖ్యంగా ఎన్నికల తర్వాత కూడా పల్నాడు, అనంతపురం, తిరుపతి జిల్లాలు రణరంగంగా మారిన పరిస్థితి.! దీంతో ఈ మొత్తం వ్యవహారంపై కేంద్ర ఎన్నికల కమిషన్ కన్నెర్రజేసి ఆయా జిల్లాల ఎస్పీలు, పలువురు పోలీసు ఉన్నతాధికారులపై వేటు వేసింది. ఇందులో పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాలకు చెందిన ఎస్పీలు, పలువురు పోలీసు ఉన్నతాధికారులు ఉన్నారు. ఏపీలో అసలేం జరుగుతోందని రాష్ట్ర సీఎస్, డీజీపీలను ఢిల్లీకి పిలిపించుకున్న ఈసీ సమగ్ర నివేదిక కోరడం జరిగింది. మరోవైపు సిట్ కూడా ఏపీలోకి దిగిపోయింది. సరిగ్గా ఈ పరిస్థితుల్లోనే మూడు జిల్లాలకు కొత్త పోలీస్ బాస్‌లను కేంద్ర ఎన్నికల కమిషన్ నియమించడం జరిగింది.

**కొత్త ఖాకీ బాస్‌లు వీరే!**

పల్నాడు జిల్లాకు మల్లికా గర్గ్, తిరుపతి జిల్లాకు హర్షవర్ధన్, అనంతపురం జిల్లాకు గౌతమి శాలిని నియమిస్తున్నట్లు కేంద్ర ఎన్నికల కమిషన్ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు శనివారం సాయంత్రం ఏపీ సీఎస్ జవహర్ రెడ్డికి సీఈసీ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కాగా.. తిరుపతి, పల్నాడు, అనంతపురం జిల్లాల్లో జరిగిన అల్లర్లపై వెంటనే చర్యలు చేపట్టిన ఈసీ మూడు జిల్లాల్లో ఉన్న ఎస్పీలను బదిలీ చేసింది. దీంతో ఈ పోస్టులు ఖాళీ అయ్యాయి. ఎస్పీ స్థాయి ఐపీఎస్ అధికారులు లేరని.. మూడు పోస్టులకు ఏపీ ప్రభుత్వం ఐదుగురు పేర్లతో కూడిన ప్యానల్‌ను పంపించింది. ఒక్కో ఎస్పీ పోస్ట్‌కు ముగ్గురు పేర్ల చొప్పున ప్యానల్ పంపాల్సిందేనని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఒక్కో ఎస్పీ పోస్ట్‌కు ముగ్గురేసి అధికారుల పేర్లను సీఎస్ పంపడం జరిగింది. అనంతరం.. పల్నాడు, అనంతపురం, తిరుపతి ఎస్పీలుగా ముగ్గుర్ని నియమించడం జరిగింది. ఇదిలా ఉంటే.. . పల్నాడు జిల్లాకు కొత్త కలెక్టర్‌గా లత్కర్ శ్రీకేశ్ బాలాజీని ఎన్నికల కమిషన్ ఈ రోజు(శనివారం) నియమించింది. మరోవైపు ఇప్పటివరకు పల్నాడు కలెక్టర్‌గా ఉన్న తొలేటి శివశంకర్‌ను ఇటీవల ఈసీ బదిలీ చేసిన విషయం తెలిసిందే. పల్నాడులో జరిగిన హింసాత్మక సంఘటనలు నేపథ్యంలో శివశంకర్‌ను ట్రాన్స్ ఫర్ చేశారు.

## బాటిళ్లలో పెట్రోల్, డీజిల్ పోయవద్దు




అమరావతి : ఏపీలో ఎన్నికల సమయంలో, ఆ తర్వాత జరిగిన హింసాత్మక ఘటనల నేపథ్యంలో ఈసీ కీలక ఆదేశాలు జారీ చేసింది. కంటైనర్లు, బాటిళ్లలో పెట్రోల్, డీజిల్ పోయవద్దని పెట్రోల్ బంక్ నిర్వాహకులను ఎన్నికల సంఘం ఆదేశించింది. ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు వాహనాల్లో మాత్రమే ఇంధనం నింపాలని స్పష్టం చేసింది. నిబంధనలు ఉల్లంఘిస్తే ఆయిల్ బంకుల లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించింది. ఈ మేరకు అన్ని బంకుల యజమానులకు నోటీసులు పంపింది. పోలింగ్ తర్వాత ఏపీలో పలుచోట్ల హింసాత్మక ఘర్షణల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది. ఏపీలో ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత పల్నాడు, అనంతపురం, జమ్మలమడుగు, తిరుపతి, తదితర ప్రాంతాల్లో అల్లర్లు చెలరేగాయి. టీడీపీ, వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు రాళ్లు, రాడ్లు, కర్రలు, కత్తులు, పెట్రోల్ బాంబులతో దాడుల చేసుకున్నారు. ఈ దాడుల్లో చాలా మంది గాయాలపాలయ్యారు. అయితే ఈ ఘటనలపై ఎన్నికల సంఘం సీరియస్‌గా స్పందించింది. పలువురు అధికారులను బదిలీ చేసింది. మరికొందరిపై శాఖాపరమైన చర్యలకు ఆదేశించింది. ఇదిలా ఉండగా.. ఏపీలో ఎన్నికల తరవాత కూడా పరిస్థితులు తీవ్రస్థాయిలో ఉన్నాయి. పెట్రోలు బంకుల్లో పని చేసేవాళ్ళు పెట్రోలు పోయాలంటే భయపడుతున్నారు.. బాటిల్ తీసుకొస్తే పెట్రోలు పోయవద్దని పోలీసులు నోటీసులు ఇస్తే.. బ్లేడు బ్యాచ్‌లు మాత్రం రాత్రి వచ్చి తగులబెడతాం అంటున్నారు.

# స్ట్రాంగ్ రూంల వద్ద భద్రత పెంచండి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా ఆదేశాలు • శ్రీకాకుళంలో ఈసీ పర్యటన
- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజిర్ జిలాని సమూన్, ఎస్పీలతో కలిసి స్ట్రాంగ్ రూంల పరిశీలన



శ్రీకాకుళం : ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్టమైన భద్రత పాటించే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా ఆదేశించారు. శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూంలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారితో పాటు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ , జిల్లా ఎస్పీ జి.ఆర్. రాధికలతో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. శ్రీకాకుళం పార్లమెంటుతో పాటు, ఎనిమిది శాసన నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ ఉన్న భద్రతా పరిస్థితులను గమనించారు. తలువులకు వేసిన తాళాలను, తాళాలకున్న సీళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని చోట్లా సీసీ కెమెరాలు పరిశీలన చేశారు. తనిఖీ అనంతరం సందర్శకుల రిజిష్టర్ లో ఆయన సంతకం చేశారు. మూడంచెలు గల కేంద్ర పోలీసు బలగాల గార్డును, జిల్లా ఆర్మ్డ్ పోలీసు గార్డు, సివిల్ పోలీసు బందోబస్తులను ఆయన పరిశీలించారు. ఇక్కడి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అనధికార వ్యక్తులను స్ట్రాంగ్ రూంలు ఉన్న ప్రాంతంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించరాదన్నారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం అన్ని విధాలుగా జాగ్రత్తలు వహించాలన్నారు. ఈవిఎం కంట్రోల్ రూంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తమీమా అన్సారియా, టెక్కలి రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా పరిషత్ సీఈవో వెంకటేశ్వరరావు, డిపిఓ వెంకటేశ్వరరావు, ఆయా నియోజకవర్గాలకు సంబంధించి రిటర్నింగ్ అధికారులు డాక్టర్ భరత్ నాయక్, సి.హెచ్. రంగయ్య, అప్పారావు, లక్ష్మణమూర్తి, సుదర్శన్ దొర, రామ్మోహనరావు, తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

## అరాచకాలు చేసినవారు పారిపోయారు



అమరావతి: తిరుపతి, తాడిపత్రి, అనంతపురం, పల్నాడు ప్రాంతాల్లో జరిగిన దాడులపై సిట్ ఉన్నత అధికారులకు తెలుగుదేశం పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు.దాడులకు సంబంధించి వివరాలను సాక్షాధారాలతో సీట్ అధికారులకు అందజేసినట్లు టీడీపీ సీనియర్ నేత వర్లరామయ్య తెలిపారు. మొత్తం 30 ఘటనలకు సంబంధించిన వివరాలు తమ రిప్రజెంటేషన్లో పొందుపరిచామని చెప్పారు. తప్పు చేసిన వారు ఎంతటివారినైనా వదిలే ప్రసక్తి లేదన్న సిట్ అధికారి వినీత్ బ్రిజల్ చెప్పారని అన్నారు. చాలాకాలం తర్వాత స్వేచ్ఛగా డీజీపీ కార్యాలయానికి వచ్చామని చెప్పారు. ఇప్పటివరకు డీజీపీ కార్యాలయం వైసీపీ కార్యాలయం అనే భావన ఉండేదన్నారు. వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డితో పాటు అల్లర్లకు కారకులైన వారిపై చర్యలు తీసుకుని వైసీపీ నాయకులు పేరు మోసిన దొంగల ముఠా అని విమర్శించారు. వైసీపీ నాయకులు ఎవరైతే అరాచకాలు చేశారో వారు రాష్ట్రం దాటి పారిపోయారని వర్ల రామయ్య ఆరోపించారు.

### పల్నాడులో హింసాత్మక ఘటనలపై
## భారీగా కేసులు నమోదు



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : పల్నాడు జిల్లాలో ఎన్నికల రోజు, ఆ తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై పోలీసులు భారీగా కేసులు నమోదు చేస్తున్నారు. ఇప్పటికే తెలుగుదేశం, వైసీపీ వర్గీయులపై వందల సంఖ్యలో కేసులు నమోదు చేశారు. దాడులు, ఘర్షణలకు సంబంధించిన వీడియోల సాయంతో నిందితులను గుర్తిస్తున్నారు. పోలీసుల తీరుపై తెలుగుదేశం కార్యకర్తల కుటుంబీకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఘర్షణల సమయంలో తమ వారు అక్కడ లేపోయినా అన్యాయంగా కేసుల్లో ఇరికించారని ఆరోపిస్తున్నారు. గురజాల నియోజకవర్గంలో 100 కేసులు నమోదు చేసి 192 మంది పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. దాచేపల్లి మండలంలో 70, పిడుగురాళ్ల మండలంలో 62 మందిపై కేసులు పెట్టారు. మరో 67మందిపై ఐపీసీ 307, 324, 323 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. సత్తెనపల్లి నియోజక వర్గంలో 34 కేసులు 70 మంది నిందితులను గుర్తించారు.పెదకూరపాడు నియోజకవర్గంలో ఐదు కేసులు, 99 మంది నిందితులను గుర్తించారు. నరసరావుపేట నియోజకవర్గంలో 20 కేసులు నమోదు చేసి 60 మందిని నిందితులుగా చేర్చారు. మరో 11 మందిపై ఐపీసీ 147, 148, 324 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మాచర్లలో అత్యధికంగా హింసాత్మక ఘటనలు జరిగినప్పటికీ కేసుల విషయంలో అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గోప్యత పాటిస్తున్నారు. పల్నాడు జిల్లా కారంపూడిలో ఈనెల 14న జరిగిన దాడులు, హింసాత్మక ఘటనలకు సంబంధించి అరెస్టులు మొదలయ్యాయి. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నేతృత్వంలో కారంపూడిలో టీడీపీ కార్యాలయాన్ని ధ్వంసం చేయడంతో పాటు, ప్రైవేటు ఆస్తులపై దాడులు చేశారు.

# ప్రధాని స్థాయిని దిగజారుస్తున్న మోడీ

- మతోన్మాదంతో ప్రజలను రెచ్చకొడుతున్నారు • ఎన్నికల అనంతరం రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, ఇసుక అక్రమాలపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలి
- పాత్రికేయులతో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ




రాజమండ్ర, సూర్య బ్యూరో ప్రతినిధి : గత పదేళ్ల కాలంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు ఏ ఒక్క మంచి పని చేయలేదని ప్రాజెక్టులు పరిశ్రమలు నెలకొల్పలేదని, చివరికి పోలవరం ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని ఈ క్రమంలో ఓడిపోతున్నామని తెలిసి నరేంద్ర మోడీ మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని ప్రధాని స్థాయిని దిగజార్చుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ విమర్శించారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయా రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో ప్రజలను మభ్యపెట్టడానికి పచ్చి అబద్దాలు ఆడుతున్నారని, కులాన్ని మతాన్ని ఉపయోగించి ఓట్లు పొందాలని చూస్తున్నారని ఆయన విమర్శించారు. ఇండియా కూటమి అధికారలోకి వస్తే ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు ముస్లింలకు ఇస్తారని చెప్పడం దారుణమన్నారు. చివరకు ఏ స్థాయిలో మాట్లాడుతున్నారంటే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అయోధ్యలో రాముని విగ్రహాన్ని టెంట్లో వేస్తారని చెప్పడం ఇది ప్రధానికి తగునా అని అన్నారు. దేవాలయాలను బుల్డోజర్లతో కూలుస్తారని చెప్పడమంటే ఇంతకన్నా సిగ్గుచేటు ఏమైనా ఉందా అని మోడీని ప్రశ్నించారు. ఇలాంటి మాటల పై దేశంలో ఉన్న లౌకిక పార్టీలు, ప్రజాస్వామ్య శక్తులు మాట్లాడాలన్నారు.రాష్ట్రంలో వైసీపీ, టీడీపీ, జనసేన ముగ్గురు మోడీకి వంతపాడుతున్నారని రామకృష్ణ అన్నారు. చంద్రబాబు, పవన్, జగన్ లకు మోడీపై ప్రేమ లేదని, భయం ఉందని, ఏదో కేసు పేరుతో జైల్లో వేస్తారని భయం ఉందన్నారు. దానికి ఉదాహరణ ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఘటన కారణమన్నారు. కేంద్రంలో 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా బడా కార్పొరేట్ వ్యక్తులకు అమ్మివేసారన్నారు. దేశంలో పేదరికం తగ్గలేదు : ధరలు తగ్గలేదు. ఏం సాధించారని మోడీని రామకృష్ణ సూటిగా ప్రశ్నించారు. దేశంలో మోడీ వ్యతిరేక పవనాలువీస్తున్నాయని, దీన్ని పక్కదారి పట్టించడానికి మత ఉన్మాదాన్ని మోడీ రెచ్చగొడుతున్నారని రామకృష్ణ తెలిపారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎన్టీ రామారావు లౌకిక వ్యవస్థ పై గట్టిగా ఉన్నారని, చంద్రబాబు జగన్మోహన్ రెడ్డి కూడా లౌకి వ్యవస్థ పరిరక్షణకై పోరాడాలని ఆయన కోరారు. భారతదేశ ఎన్నికల చరిత్రలో ఏనాడూ రాష్ట్రంలో ఎన్నికల అనంతరం జరుగుతున్న ఘటనలు ఎప్పుడూ లేవన్నారు. వాస్తవంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పోలీసుల సాయంతో ఎన్నికలు నిర్వహించాలని ప్రతిపక్షాలను భయపెట్టాలని చూశారన్నారు కానీ ఎన్నికల కమిషన్ పారదర్శంగా అమలు చేసి డీజీపీను ఐజి చివరకు ఐఏఎస్లను కూడా బదిలీ చేసిందని ఆయన గుర్తు చేశారు. గోదావరి నడిబొడ్డున ఇసుక ఎంత అక్రమంగా తవ్వుతున్నారో మీ అందరికీ తెలుసు అన్నారు కొత్త ఇసుక పాలసీ అమలు చేస్తానని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి లక్షలాది భవన నిర్మాణ కార్మికులు రోడ్డుని పడే విధంగా పాలసీ చేసారన్నారు చివరకు సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని మంచి తీర్పు ఇచ్చిందని దీనిపై ఉన్నత విచారణ జరిపించాలని కోరారు. రాష్ట్రంలో జగన్, కేంద్రంలో మోడీ పాలన పోతుందని తాము విశ్వసిస్తున్నామని రామకృష్ణ అన్నారు. విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు జిల్లా సహాయ కార్యదర్శి కే రాంబాబు నగర కార్యదర్శి వి కొండలరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విజయమే లక్ష్యంగా మీ కృషి అభినందనీయం



అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : దర్శి తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అభినందించారు. హైదరాబాదులో శనివారం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చంద్రబాబునాయుడు తో భేటీ అయ్యారు. ఆమెతోపాటు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, కడియాల రమేష్ చంద్రబాబుని కలిసిన వారిలో ఉన్నారు. మీరు ఎన్నికల్లో చేసిన కృషి ప్రశంసనీయమని చంద్రబాబు నాయుడు అభినందించారు, ప్రజల్లోకి వెళ్లి గెలుపు కోసం ఎన్నికల ప్రచార వ్యూహాలు, వైసీపీ దౌర్జన్యాలు, దాడులను ఎదుర్కొని పోరాడి విజయం వైపు అడుగులు వేస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఎన్నికలలో అత్యధికంగా పోలింగ్ అయిన దర్శి నియోజకవర్గంలో ఓటర్ల చైతన్యం, యువత ఎక్కువగా పాల్గొనడం, మహిళలలు ఎక్కువగా ఓట్లు వేయడం లక్ష్మిని విజయ వైపు నడిపించిందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



# జమ్మలమడుగులో అల్లర్లు

**ముగ్గురు ఎంపీ అభ్యర్థులను ఊరు దాటించిన పోలీసులు**

జమ్మలమడుగు : ఏపీ లో ఎన్నికల(సమయంలో పలుచోట్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. అయితే ఎన్నికల కోడ్ అమల్లో ఉండగానే ఈ ఘటనలు జరగడం పట్ల ఎలక్షన్ కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సంబంధిత అధికారుల పై ఈసీ వేటు కూడా వేసింది.కఠిన ఆదేశాలు కూడా జారీ చేసింది. ఎన్నికల ఫలితాల తర్వాత 15 రోజులు వరకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని హోంశాఖకు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపింది. అవసరమైతే భారీగా కేంద్రబలగాలను వినియోగించుకోవాలని సూచించింది. దీంతో పోలీసులు కఠిన నిబంధనలు అమలు చేస్తున్నారు. ఈసీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను ఊరు దాటిస్తున్నారు. వారి ఇళ్ల వద్ద భారీగా మోహరించారు. కడప జిల్లా జమ్మలమడుగులో మూడు ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థుల కదలికలపై ఫోకస్ పెట్టారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్ రెడ్డిని హైదరాబాద్ తరలించారు. కడప టీడీపీ(గ్రా) ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డిని బనగానపల్లికి పంపారు. జమ్మలమడుగు బీజేపీ అభ్యర్థి ఆది నారాయణరెడ్డిని హైదరాబాద్కు పంపించారు. మూడు రోజులుగా ఈ అభ్యర్థులను హౌస్ అరెస్ట్ చేశారు. గ్రామంలో ఉంటే మళ్లీ ఉద్రిక్తతలు చోటు చేసుకునే అవకాశం ఉందని వీరిని బయట ప్రాంతాలకు తరలించారు.



# స్ట్రాంగ్ రూంల వద్ద భద్రత పటిష్టంగా ఉండాలి


● రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా ● జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజిర్ జిలాని సమూన్, ఎస్పీలతో కలిసి స్ట్రాంగ్ రూంల పరిశీలన

శ్రీకాకుళం, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్టమైన భద్రత పాటించే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా ఆదేశించారు. శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూంలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారితో పాటు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ , జిల్లా ఎస్పీ జి.ఆర్. రాధికలతో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. శ్రీకాకుళం పార్లమెంటుతో పాటు, ఎనిమిది శాసన నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ ఉన్న భద్రతా పరిస్థితులను గమనించారు. తలుపులకు వేసిన తాళాలను, తాళాలకున్న సీళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని చోట్లా సీసీ కెమెరాలు పరిశీలన చేశారు. తనిఖీ అనంతరం సందర్శకుల రిజిష్టర్ లో ఆయన సంతకం చేశారు. మూడంచెలు గల కేంద్ర పోలీసు బలగాల గార్డును, జిల్లా ఆర్మ్ పోలీసు గార్డు, సివిల్ పోలీసు బందోబస్తులను ఆయన పరిశీలించారు. ఇక్కడి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అనధికార వ్యక్తులను స్ట్రాంగ్ రూంలు ఉన్న ప్రాంతంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించరాదన్నారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం అన్ని విధాలుగా జాగ్రత్తలు వహించాలన్నారు. ఈవిఎం కంట్రోల్ రూంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తమీమా అన్సారియా, టెక్కలి రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా పరిషత్ సీఈవో వెంకటేశ్వరరావు, డిపిఓ వెంకటేశ్వరరావు, ఆయా నియోజకవర్గాలకు సంబంధించి రిటర్నింగ్ అధికారులు డాక్టర్ భరత్ నాయక్, సి.హెచ్. రంగయ్య, అప్పారావు, లక్ష్మణమూర్తి, సుదర్శన్ దొర, రామ్మోహనరావు, తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.



# బంగాళాఖాతంలో వాయుగుండం

● కోస్తాంధ్రకు అతి భారీ వర్ష సూచన
● ఈ నెల 22 నాటికి నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం
● మే 24 నాటికి వాయుగుండం
● ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు
● కోస్తాంధ్ర, తెలంగాణ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు
● దక్షిణ అండమాన్ సముద్రంలో చురుగ్గా నైరుతి రుతుపవనాలు
● 23 వరకు ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు



విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడే అవకాశాలు ఉన్నట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నెల 22న నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే సూచనలు ఉన్నట్టు తెలిపింది. అల్పపీడనం బలపడి మే 24 నాటికి వాయుగుండంగా మారుతుందని వివరించింది. ప్రస్తుతం కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా శ్రీలంక వరకు ఉపరితల ద్రోణి ఆవరించి ఉంది. సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తున ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. అదే సమయంలో తమిళనాడులోని ఉత్తర భాగం వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది. ఈ నేపథ్యంలో, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో మే 23 వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతవరణ శాఖ పేర్కొంది.

కోస్తాంధ్రతో పాటు, తెలంగాణ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. మరోవైపు నైరుతి రుతుపవనాల విషయంలో వాతావరణ శాఖ తియ్యని కబురు అందించింది. నైరుతి రుతుపవనాలు దక్షిణ అండమాన్ సముద్రంలో ప్రవేశించాయని, ప్రస్తుతం ఇవి చురుగ్గా కదులుతున్నాయని వివరించింది. రేపటికి బంగాళాఖాతంలోని ఆగ్నేయ ప్రాంతాలపై నైరుతి రుతుపవనాలు విస్తరిస్తాయని తెలిపింది. 22 నాటికి నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం : ఈ నెల 22న నైరుతీ బంగాళాఖాతంపై అల్పపీడనం ఏర్పడే సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇది బలపడి మే 24 నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా శ్రీలంక వరకూ ఉపరితల ద్రోణి ఆవరించి ఉంది. సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తున ఇది కొనసాగుతోంది. ఈ కారణంగా ఈ నెల 23 వరకూ ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. కోస్తాంధ్ర, తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.



# దిమ్మతిరిగేలా, మాడుపగిలేలా

● కడప కోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే పై స్పందించిన వైఎస్ షర్మిల ● దురాత్ముల నీచబుద్ధికి చెంపపెట్టు ● న్యాయమే గెలుస్తుందని నిరూపణ అయ్యిందని హర్షం ● ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

హైదరాబాద్: ఏపీ ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత నుంచి సైలెంట్గా ఉన్న ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల.. తాజాగా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. వైఎస్ వివేకా హత్యకేసు గురించి మాట్లాడవద్దంటూ కడప కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు శుక్రవారం స్టే విధించింది. ఈ నేపథ్యంలో ట్వీట్ చేసిన షర్మిల.. ఈ విజయం తొలి అడుగు మాత్రమేనని పేర్కొన్నారు. దురాత్ముల నీచబుద్ధికి దిమ్మతిరిగేలా, మాడుపగిలేలా, వివేకానందరెడ్డి గారి హత్య విషయంలో నిన్న సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది. భావప్రకటన స్వేచ్ఛపై ఈ రాక్షసమూక చేయబోయిన దాడిని తిప్పికొట్టి, ఎప్పటికైనా ధర్మపోరాటంలో చివరికి న్యాయమే గెలుస్తుందని నిన్న నిరూపణ అయ్యింది. అధికార బలాన్ని ఉపయోగించి, మూర్ఖత్వంతో ఇలాంటి చిల్లర కుట్రలు చేసేవారికి ఈ స్టే చెంపపెట్టు.ఈ విజయం తొలి అడుగు మాత్రమే. రాబోయే రోజుల్లో, వివేకానందరెడ్డి గారి కుటుంబానికి న్యాయం కోసం పోరాటం ఉధృతం చేస్తాము. చిట్టచివరిగా విజయం, నిజం, న్యాయం వైపే ఉంటాయని చూపిస్తాం అంటూ షర్మిల ట్వీట్ చేశారు.

మరోవైపు కడప లోక్ సభ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగిన వైఎస్ షర్మిల.. వైసీపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్యకేసు ప్రధానంగా వైఎస్ అవినాష్ రెడ్డి, వైఎస్ జగన్ మీద తీవ్ర విమర్శలు చేశారు. వైఎస్ వివేకా హత్యకేసులో నిందితులను చట్టసభల్లోకి వెళ్లనీయకూడదనే ఉద్దేశంతోనే తాను కడప నుంచి పోటీచేస్తున్నట్లు ప్రకటించిన షర్మిల.. ప్రచారం మొత్తం వివేకా హత్యకేసుపై ఆరోపణలు చేస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో కోర్టు విచారణలో ఉన్న అంశంపై బహిరంగ వ్యాఖ్యలు సరికాదంటూ వైసీపీ వర్గాలు కోర్టును ఆశ్రయించగా.. పిటిషన్ విచారించిన కడప కోర్టు, వైఎస్ వివేకా హత్యకేసు గురించి మాట్లాడవద్దంటూ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కడప జిల్లా కోర్టు తీర్పును వైఎస్ షర్మిల సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. కడప కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై శుక్రవారం స్టే విధించింది.

కడప కోర్టు ఉత్తర్వులు వాక్ స్వాతంత్రం, స్వేచ్ఛను హరించేలా ఉన్నాయని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ప్రతివాదుల వాదన వినకుండా ఏకపక్షంగా ఉత్తర్వులు ఇచ్చారంటూ.. ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను వేసవి సెలవుల తర్వాత చేపడతామని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ వైఎస్ షర్మిల ట్వీట్ చేశారు.

# ప్రధాని స్థాయిని దిగజారుస్తున్న మోడీ

● మతోన్మాదంతో ప్రజలను రెచ్చకొడుతున్నారు ● ఎన్నికల అనంతరం రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, ఇసుక అక్రమాలపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలి
● పాత్రికేయులతో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ



రాజమండ్రి, సూర్య బ్యూరో ప్రతినిధి : గత పదేళ్ల కాలంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు ఏ ఒక్క మంచి పని చేయలేదని ప్రాజెక్టులు పరిశ్రమలు నెలకొల్పలేదని, చివరికి పోలవరం ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని ఈ క్రమంలో ఓడిపోతున్నామని తెలిసి నరేంద్ర మోడీ మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని ప్రధాని స్థాయిని దిగజార్చుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ విమర్శించారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయా రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో ప్రజలను మభ్యపెట్టడానికి పచ్చి అబద్దాలు ఆడుతున్నారని, కులాన్ని మతాన్ని ఉపయోగించి ఓట్లు పొందాలని చూస్తున్నారని ఆయన విమర్శించారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు ముస్లింలకు ఇస్తారని చెప్పడం దారుణమన్నారు. చివంకు ఏ స్థాయిలో మాట్లాడుతున్నారంటే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అయోధ్య లో రాముని విగ్రహాన్ని టెంట్లో వేస్తారని చెప్పడం ఇది ప్రధానికి తగునా అని అన్నారు. దేవాలయాలను బుల్డోజర్లతో కూలుస్తారని చెప్పడమంటే ఇంతకన్నా సిగ్గుచేటు ఏమైనా ఉందా అని మోడీని ప్రశ్నించారు. ఇలాంటి మాటల పై దేశంలో ఉన్న లౌకిక పార్టీలు, ప్రజాస్వామ్య శక్తులు మాట్లాడాలన్నారు.రాష్ట్రంలో వైసీపీ, టీడీపీ, జనసేన ముగ్గురు మోడీకి వంతపాడుతున్నారని రామకృష్ణ అన్నారు. చంద్రబాబు, పవన్, జగన్ లకు మోడీపై ప్రేమ లేదని, భయం ఉందని, ఏదో కేసు పేరుతో జైల్లో వేస్తారని భయం ఉందన్నారు. దానికి ఉదాహరణ ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఘటన కారణమన్నారు. కేంద్రంలో 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా బడా కార్పొరేట్ వ్యక్తులకు అమ్మివేసారన్నారు.

దేశంలో పేదరికం తగ్గలేదు : ధరలు తగ్గలేదు. ఏం సాధించారని మోడీని రామకృష్ణ సూటిగా ప్రశ్నించారు. దేశంలో మోడీ వ్యతిరేక పవనాలువీస్తున్నాయని, దీన్ని పక్కదారి పట్టించడానికి మత ఉన్మాదాన్ని మోడీ రెచ్చగొడుతున్నారని రామకృష్ణ తెలిపారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎన్టీ రామారావు లౌకిక వ్యవస్థ పై గట్టిగా ఉన్నారని, చంద్రబాబు జగన్మోహన్ రెడ్డి కూడా లౌకి వ్యవస్థ పరిరక్షణకై పోరాడాలని ఆయన కోరారు. భారతదేశ ఎన్నికల చరిత్రలో ఏనాడూ రాష్ట్రంలో ఎన్నికల అనంతరం జరుగుతున్న ఘటనలు ఎప్పుడూ లేవన్నారు. వాస్తవంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పోలీసుల సాయంతో ఎన్నికలు నిర్వహించాలని ప్రతిపక్షాలను భయపెట్టాలని చూశారన్నారు కానీ ఎన్నికల కమిషన్ పారదర్శంగా అమలు చేసి డీజీపీను ఐజి చివరకు ఐఏఎస్లను కూడా బదిలీ చేసిందని ఆయన గుర్తు చేశారు. గోదావరి నడిబొడ్డున ఇసుక ఎంత అక్రమంగా తవ్వుతున్నారో మీ అందరికీ తెలుసు అన్నారు కొత్త ఇసుక పాలసీ అమలు చేస్తానని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి లక్షలాది భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడే విధంగా పాలసీ చేసారన్నారు చివరకు సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని మంచి తీర్పు ఇచ్చిందని దీనిపై ఉన్నత విచారణ జరిపించాలని కోరారు. రాష్ట్రంలో జగన్, కేంద్రంలో మోడీ పాలన పోతుందని తాము విశ్వసిస్తున్నామని రామకృష్ణ అన్నారు. విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు జిల్లా సహాయ కార్యదర్శి కే రాంబాబు నగర కార్యదర్శి వి కొండలరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ విధానాలపై ప్రశ్నిస్తే.. వేధిస్తారా?

**కిడ్నాప్ చేసి దాడి చేశారని ఎన్ఆర్ఐ వైద్యుడు లోకేశ్ ఆరోపణలు**

విజయవాడ: జగన్ అవినీతి, అక్రమాలపై ప్రశ్నించినందుకే తనను కిడ్నాప్ చేసి దాడి చేశారని ఎన్ఆర్ఐ వైద్యుడు లోకేశ్ కుమార్ తెలిపారు. గన్నవరం ఎయిర్పోర్టులో ఉన్న తనను సీఎం భద్రతా సిబ్బంది గుర్తుపట్టి అకారణంగా అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఛాతి నొప్పి వస్తోందని చెప్పినా పట్టించుకోకుండా హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికన్ పౌరుడైన తనపై పోలీసులు, అధికారులు దౌర్జన్యంగా వ్యవహరించారని మండిపడ్డారు. వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించి, అమానుషంగా ప్రవర్తించిన పోలీసులపై ప్రైవేటు కేసులు పెట్టి.. వారిపై చర్యలు తీసుకునే వరకు న్యాయ పోరాటం చేస్తానని లోకేశ్ కుమార్ స్పష్టం చేశారు. సీఎం జగన్ విదేశీ పర్యటనకు వెళ్తున్న సమయానికి కొన్ని గంటల ముందు గన్నవరం విమానాశ్రయం వద్ద డాక్టర్ లోకేశ్ కుమార్ను పోలీసులు గుర్తించి నిర్బంధించారు. వైకాపా పాలన, అవినీతి, అక్రమాలు, మనీలాండరింగ్ అంశాలను ప్రధానంగా ఉటంకిస్తూ డాక్టర్ లోకేశ్ పలు వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. ఇటీవల అమెరికా నుంచి రాష్ట్రానికి వచ్చిన ఆయన తిరిగి అమెరికా వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఎయిర్ ఇండియా విమానంలో దిల్లీకి వెళ్లి.. అక్కడి నుంచి అమెరికా తిరుగు ప్రయాణం అయ్యేందుకు టికెట్ ప్రింటింగ్ కోసం గన్నవరం విమానాశ్రయానికి వెళ్లగా..పోలీసులు నిర్బంధించారని లోకేశ్ తెలిపారు. ఆ తర్వాత వివిధ ప్రాంతాలు తిప్పారని, ఛాతీపై బలంగా కొట్టారని ఆరోపించారు. ఈ ఘటనపై అమెరికా ఎంబసీతో పాటు ప్రధాని కార్యాలయం, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ తదితరులకు సమాచారం ఇచ్చినట్టు చెప్పారు.

# ఎన్నికల కమిషన్ అనుమతి నిరాకరణతో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా

అమరావతి...శనివారం మధ్యాహ్నం కేబినేట్ సమావేశం నిర్వహించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున కేబినేట్ సమావేశానికి ప్రభుత్వం ఈసీ అనుమతి కోరింది. కానీ శనివారం రాత్ర వరకు ఈసీ నుంచి అనుమతి రాలేదు. ఈసీ నుంచి ఎలాంటి స్పందన లేకపోవటంతో ఈరోజు జరగాల్సిన కేబినేట్ భేటీ నిలిచిపోయింది. ఈసీ నుంచి ఏ క్షణమైన అనుమతి వస్తుందని మంత్రులు అందరూ శనివారం మధ్యాహ్నం నుంచి రాత్ర వరకు సచివాలయంలో వేచి ఉన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు అన్ని విభాగాల అధికారులు కేబినేట్ భేటీకి హాజరయ్యేందుకు ఆఫీసులకు చేరుకున్నారు. కానీ రాత్ర 7 గంటల వరకు ఈసీ నుంచి స్పందన లేకపోవటంతో కేబినేట్ భేటీ జరగలేదు. సీఎంతో పాటు మంత్రులు వెనుదిరిగి వెళ్లారు. రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, ఖరీఫ్ పంటల ప్రణాళిక, రైతులకు సంబంధించిన పలు కీలకమైన విషయాలపై ఈ భేటీలో చర్చించాలని ఎజెండా సిద్ధం చేసుకున్నారు. కానీ ఈసీ నుంచి స్పందన లేకపోవటంతో రైతుల సంక్షేమం, అత్యవసరమైన అంశాలపై చర్చించలేకపోయామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం. అందుకు సంబంధించిన వేడుకల నిర్వహణతో పాటు పునర్విభజనకు పదేండ్లు పూర్తి కావటంతో ఇప్పటివరకు రెండు రాష్ట్రాల మధ్య పెండింగ్లో ఉన్న అంశాలు, పునర్విభజన చట్టంలో పెండింగ్లో ఉన్న కీలకమైన అంశాలను కేబినేట్ భేటీలో చర్చించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. కేబినేట్ భేటీ వాయిదా పడటంతో ఇవేవీ చర్చ జరగలేదు. ఈసీ నుంచి అనుమతి ఎప్పుడు వస్తే.. అప్పుడే కేబినేట్ భేటీ జరపాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. సోమవారం లోపు ఈసీ నుంచి అనుమతి రాకపోతే, అవసరమైతే మంత్రులతో కలిసి ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి అనుమతి కోరుతామని చెప్పారు.

# నాయి బ్రాహ్మణ విద్యార్థులకు ఆర్థిక సహకారం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతరత్న కర్పూరి ఠాకూర్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణ పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించేందుకు చర్చించేందుకు ఆదివారం ఉదయం పదిగంటలకు సమావేశం నిర్వహించబడునని ఎం సూర్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ కోఠి లోని బీసీ వెల్ఫేర్ సెంటర్ లో సమావేశం నిర్వహించబడుతుందని రిటైర్డ్ డిఆర్ఓ ఎం. సూర్యనారాయణ తెలిపారు. నాయి బ్రాహ్మణ నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించడం వల్ల వారు ఉన్నత విద్యను అభ్యసించేందుకు సులభతరమవుతుందని తద్వారా నాయి బ్రాహ్మణ జాతికి వారు ఉపయోగపడతారని ఆయన తెలిపారు విజ్ఞులైన నాయి బ్రాహ్మణ మేధావులు ఆలోచన పరులు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## పల్నాడు కలెక్టర్, మూడు జిల్లాలకు ఎస్పీలను నియమించిన ఈసీ

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : పల్నాడు జిల్లా కలెక్టర్గా లట్కర్ శ్రీకేశ్ బాలాజీతో పాటు మూడు జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. పల్నాడు ఎస్పీగా మల్లికా గార్గ్, తిరుపతి ఎస్పీగా హర్షవర్ధన్, అనంతపురం ఎస్పీగా గౌతమి సాలిని నియమించింది. ఏపీలో పోలింగ్ రోజు, ఆ తర్వాత చెలరేగిన హింసపై కేంద్ర ఎన్నికల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సీఎస్ జవహర్ రెడ్డి, డీజీపీతో భేటీ తర్వాత అసహనం వ్యక్తం చేస్తూ మూడు జిల్లాలకు చెందిన కీలక ఉన్నతాధికారులపై కొరడా ఝుళిపించింది. పల్నాడు, అనంతపురం జిల్లా ఎస్పీలపై సస్పెన్షన్ వేటు వేసిన ఈసీ ఇద్దరినీ వెంటనే విధుల్లోంచి తప్పించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సీఎస్, డీజీపీలను ఆదేశించింది.

## సీసాల్లో పెట్రోలు, డీజిల్ నింపొద్దు

**ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు**

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని పెట్రోలు బంకుల నిర్వాహకులకు ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. సాధారణ ఎన్నికల నియామవళి ప్రకారం కంటెయినర్లు, సీసాల్లో పెట్రోలు, డీజిల్ నింపవద్దని సూచించింది. ఓట్ల లెక్కింపు తదుపరి చర్యలు పూర్తయ్యే వరకు వాహనాలకు మాత్రమే ఇంధనం నింపాలని ఆదేశించింది. పౌరసరఫరాలశాఖ ద్వారా రాష్ట్రంలోని పెట్రోల్, డీజిల్ బంకు యజమానులకు నోటీసులు అందాయి. అందులోని నిబంధనలు ఉల్లంఘిస్తే బంకు లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించింది. ఈసీ, పౌరసరఫరాలశాఖ ఆదేశాలను యజమానులందరూ తప్పనిసరిగా పాటించాలని డీలర్ల సమాఖ్య అధ్యక్షులు రావి గోపాలకృష్ణ కోరారు.

# ఇసుక రవాణా లారీలకు టార్పాలిన్ తప్పనిసరి

**గనుల శాఖకు హైకోర్టు ఆదేశం**

అమరావతి.... రోడ్డుపై ప్రయాణిస్తున్న సమయంలో మీ ముందు ఏదైనా లారీ వెళితే.. ఒక్కసారిగా ఆ లారీ వెంట పెద్ద ఎత్తున దుమ్ము, దూళి చెలరేగుతుంటుంది. ఒక్కోసారి వాహనంలో నుంచి ఇసుక గాలికి ఎగిరి వాహనదారులు కళ్లల్లో పడుతుంది. ఇది అనేక సార్లు పెను ప్రమాదాలకు కారణమవుతోంది. సాధారణంగా ఇసుక, ఇతర ఖనిజ సంపద రవాణా సమయంలో లారీలపై తప్పనిసరిగా టార్పాలిన్ వేయాలి. కానీ, లారీ డ్రైవర్లు వీటిని ఎక్కడా అమలు చేయడం లేదు. దీనివల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఇసుక, ఇతర ఖనిజ సంపద రవాణా సమయంలో లారీలు వల్ల కలుగుతున్న వాయు, శబ్ద కాలుష్య నివారణ, గ్రామస్తులకు కలుగుతున్న అసౌకర్య తొలగించేందుకు హైకోర్టుకు కీలక చర్యలు చేపట్టింది.

విచారణలో కోర్టుకు సహాయకులుగా(అమికస్క్యూరీ) వ్యవహరిస్తున్న సీనియర్ న్యాయవాదులు నోర్మా అల్వారెస్, కేవీఎస్ మూర్తి చేసిన పలు సూచనలను ధర్మాసనం పరిగణలోకి తీసుకుంది. ఇసుక రవాణా చేస్తున్న అన్ని ట్రక్కులపై టార్పాలిన్లు కప్పడం తప్పనిసరి చేసేలా రాష్ట్రంలో ప్రస్తుతం మైనింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న జీసీకేసీ ప్రాజెక్ట్స్, ప్రతిమ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థలను ఆదేశిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని హైకోర్టు గనులు, భూగర్భశాఖ అధికారులను ఆదేశించింది. టార్పాలిన్ కప్పకుండా రవాణా చేస్తే ఎంత జరిమానా విధించాలనే విషయంపై తదుపరి విచారణలో తేలుస్తామని హైకోర్టు పేర్కొంది. ఈ విషయమై సలహాలు ఇచ్చే అంశాన్ని ఏజీ, అమికస్ క్యూరీలకు హైకోర్టు విడిచిపెట్టింది. ట్రక్కులు ఏ సమయంలో తిరిగేందుకు అనుమతించాలనే దానిపైనా అమికస్ క్యూరీ, ఇసుక రవాణాలో భాగస్వాములైన వారితో సంప్రదించాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో..



తదుపరి విచారణలో ఈ అంశాన్ని చర్చిస్తామని హైకోర్టు పేర్కొంది. తదుపరి విచారణను జూలై 31కి హైకోర్టు వాయిదా వేసింది. పల్నాడు జిల్లా అమరావతి మండలం వముత్తాయపాలెం గ్రామ సమీపంలోని కృష్ణానదిలో జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ ఇసుక అక్రమ తవ్వకాలు జరువుతోంది. నదికి అడ్డంగా ర్యాంపులు ఏర్పాటు చేసి ఇసుకను భారీ వాహనాలతో తరలిస్తున్నారని పేర్కొంటూ జీవీఎస్ఎస్ వరప్రసాద్, మరో ఐదుగురు 2023 ఏప్రిల్లో పిల్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంతోపాటు మరికొన్నింటినీ కలిపి హైకోర్టు తాజాగా విచారిస్తోంది. గోవాలో ఇసుక అక్రమ రవాణా, శబ్ద, వాయు కాలుష్య నిర్మూలనకు తీవ్రంగా కృషి చేసిన న్యాయవాది, పర్యావరణ వేత్త నోర్మా అల్వారెస్ను ధర్మాసనం అమికస్ క్యూరిగా నియమించింది. ఇప్పటికే ఈ కేసులో సీనియర్ న్యాయవాది కేవీఎస్ మూర్తి కూడా అమికస్ క్యూరీగా వ్యవహరిస్తున్నారు.

అత్యంత ప్రమాదకర డెంగ్యూ వ్యాధి పట్ల సంపూర్ణ అవగాహన, వ్యాధి నివారణ పట్ల పరిజ్ఞానం, వ్యాధి చికిత్స మార్గాలు లాంటి అంశాలను సామాన్య ప్రజలకు అవగాహన కలిగించాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ నేతృత్వంలో ప్రతి ఏట జాతీయ డెంగ్యూ నివారణ దినం ( నేషనల్ డెంగ్యూ డే) పాటించుట ఆనవాయితీగా మారింది. జాతీయ డెంగ్యూ దినం-2024 నినాదంగా రేపటి తరాన్ని పరిరక్షించుటలో డెంగ్యూ నివారణ మన కర్తవ్యం అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. భారత దేశవ్యాప్తంగా విస్తరించిన డెంగ్యూ వైరల్ వ్యాధి ఆడ ఏడస్ ఎజిప్టి రకమైన దోమకాటుతో సంక్రమిస్తున్నది. ఈ వ్యాధికి 4 రకాల (డెంగ్యూ వైరస్-1 నుంచి డెంగ్యూ వైరస్-4 వరకు) స్టీరియో టైప్ వైరస్‌లు కారణమని తెలుస్తున్నది.

## డెంగ్యూ వ్యాధి దూరం చేద్దాం

2017లో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో అత్యధిక డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయని, 2021లో ఒక్క పంజాబ్లోనే అత్యధికంగా 16,129 డెంగ్యూ కేసులు బయట పడ్డాయని గణాంకాలు తెలుపుతున్నాయి. చికిత్సతో నయం చేయగల డెంగ్యూ వ్యాధి రెండవ సారి సోకితే ప్రాణాంతకంగా మారవచ్చు. దోమకాటు అనంతరం 3-14 రోజుల్లో డెంగ్యూ వ్యాధి లక్షణాలు బయట పడతాయి. డెంగ్యూ వైరస్‌కు సరైన ఆంటీ-వైరల్ ఔషధాలు లేనప్పటికీ తొలి దశలో గుర్తిస్తే చికిత్స సులభం అవుతుంది. డెంగ్యూ రోగులు చికిత్స సమయంలో ద్రవ ఆహారం విధిగా తీసుకోవాలని సూచిస్తున్నారు. దోమ కాటుతో డెంగ్యూతో పాటు మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, జీకా అంటువ్యాధి లాంటివి వస్తాయని మనకు తెలుసు. ప్రపంచవ్యాప్తంగా 15 జూన్ రోజున అంతర్జాతీయ డెంగ్యూ వ్యతిరేక దినం పాటించబడుతున్న విషయం మనకు తెలుసు.

డెంగ్యూ వ్యాధి సోకిన రోగుల్లో అధిక జ్వరం, తలనొప్పి, కండర కీళ్ళ నొప్పులు, ఆకలి మందగించడం, వాంతులు, రక్తస్రవం, బిపి తగ్గడం, ప్లేట్లెట్లు పడిపోవడం, అలసట (ఫాటిగ్యూ), దురద దద్దుర్లు (రాషెస్), కంటి వెనుక నొప్పి లాంటి రోగ లక్షణాలు కలుస్తాయి. రక్త పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేస్తారు.

గృహ పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలి. నీటి పాత్రలకు మూతలు పెట్టాలి. కుటుంబ సభ్యులు శరీరం పూర్తిగా కప్పేలా దుస్తులు ధరించాలి. దోమ తెరలు, దోమలను వికర్షించే ఔషధాలు వాడాలి. దోమలు దరి చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. డెంగ్యూ నివారణ, నియంత్రణ ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని తెలుసుకోవాలి. దోమల తావులను గుర్తించి నాశనం చేయడం, దోమ కాటు నుంచి స్వయం రక్షణ పొందడం, తొలి దశలోనే గుర్తించడం, దోమల నియంత్రణకు తగు చర్యలు తీసుకోవడం మరువరాదు. డెంగ్యూ లాంటి పలు వ్యాధుల నియంత్రణకు, రోగ నిరోధకశక్తి పెరుగుదలకు ధ్యానం, ప్రాణాయామం, శారీరక వ్యాయామం, యోగా, పోషకాహారం తీసుకోవడం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

ప్రపంచవ్యాప్తంగా 40 కోట్ల డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయని డబ్ల్యూహెచ్ఓ ప్రకటిస్తున్నది. దాదాపు 50 శాతం ప్రపంచ జనాభా డెంగ్యూ ముంగిట నిలిచి ఉన్నదని గమనించాలి. డెంగ్యూ నివారణకు చేయి చేయి కలువుదాం అనే నినాదంతో ప్రాణాంతక వ్యాధి కట్టడికి తగు జాగ్రత్తలు తీసుకుందాం. మనల్ని దోమ కాటు వేయక ముందే మనమే దోమలను ఖతం చేద్దాం.


**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**

suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# అబద్ధాలాడినా అతికినట్లు ఉండాలి

- రోజు రోజుకీ సమతూల్యతని కోల్పోతున్న కాషాయదండు
- దేశ ప్రధానమంత్రిననే విషయాన్ని మరచి, వ్యక్తిగత విమర్శలు
- నవ్వుల పాలవుతున్న ప్రధాని విద్వేష ప్రసంగాలు
- కాంగ్రెస్ నేతల మాటలను అసందర్భంగా వక్రీకరించిన తీరులు
- హిందువులు, ముస్లీంల మధ్యమత చిచ్చు పెట్టే లా మాటల తూటాలు



**- డాక్టర్.కోలాహలం రామ్ కిషోర్**
**, 9849328496**

దేశంలో పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీకి అనుకూలంగా ఆశించిన ఫలితాలను వచ్చే అవకాశం లేదని ఆయనకు ఉన్న ఇంటిలిజెన్స్ సమాచార వ్యవస్థ ద్వారా కబురందింది. దానితో ఆయన మానసిక సమతుల్యతను కోల్పోయారు. మోడీ తాను ఈ దేశ ప్రధానమంత్రిననే విషయాన్ని మరచి,తన వ్యక్తిగత స్థాయి, దేశ గౌరవాన్ని మంటగలపి అదుపుతప్పి పచ్చి అసత్యాలతో, అసంబద్ధంగా రాజస్థాన్ ఎన్నికల సభలో ప్రసంగించాడు. అకారణంగా కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో లేని మాటలు, మాజీ ప్రధాని మన్ మోహన్ సింగ్ అనని మాటలను అన్నట్లుగా ఆయన ప్రసంగంలోని మాటలను అసందర్భంగా వక్రీకరించి అసహనంతో, ఆవేశంగా ప్రసంగించాడు. క్షణాల్లో ప్రపంచ మీడియా మోడీని, ఆయన సంకుచిత మతత్వ విద్వేష రాజకీయాలను ఎండగడుతూ పలు వ్యాఖ్యానాలు, కథనాలతో దుమ్మెత్తిపోసింది. ఎలాగూ మన దేశంలో మూడొంతులు ప్రధాన పత్రికలు, టెలివిజన్ మోడీ మిత్రుడు అదానీ ఆధీనంలో ఉన్నాయి. వాటికి పక్షవాతం వచ్చి చాలా కాలం అయింది. అవి ఎలాగూ నోరు విప్పి నిజాలు చెప్పవు. ఇక సోషల్ మీడియాలో కూడా మోడీ వాట్సప్ యూనివర్సిటీ భజన బృందం మోడీని పొగడటం తప్ప నిజాలు చెప్పవు. మిగతా సోషల్ మీడియా వర్గాలు దేశ విదేశాలలో ఆయన బండారం బయటపెడుతూ వివిధ రకాల పోస్టులతో హల్చల్ చేస్తున్నాయి. ఇంతకు ఆయన ఏమి మాట్లాడారో చూద్దాం.

ఎప్పుడో 2006లో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ మాట్లాడుతూ దేశ వనరుల మీద తొలి హక్కుదారులు ముస్లింలకేనని చెప్పాడని ఆయన ఉపన్యాసాన్ని వక్రీకరించి ప్రస్తావించాడు. ఈ దేశంలో ముస్లింలు వారు ఇతర దేశాల నుండి వలసవచ్చిన చొరబాటుదారులు అని ముద్ర వేశాడు. కాంగ్రెస్ అధికారానికి వస్తే హిందూ మహిళల పుస్తెలతో సహా, హిందువుల ఆస్తులన్నీ స్వాధీనం చేసుకొని ముస్లింలకూ, అధిక సంతానం గల చొరబాటుదారులకే పంచుతుందని తన ఎన్నికల ప్రణాళికలో రాసుకుందని కాంగ్రెస్‌ను ఆడిపోసుకున్నాడు. హిందువులు కష్టపడి సంపాదించుకున్న సొమ్మును చొరబాటుదారులు అయిన ముస్లింలకు పంచుతారని, అలా ఇవ్వాలా? మీరు దానికి అంగీకరిస్తారా? అంటూ హిందువులు, ముస్లింల మధ్యమత చిచ్చు పెట్టే విధంగా ప్రధాని నరేంద్రమోడీ రాజస్థాన్ బన్స్వారా ఎన్నికల సభలో ఆరోపించారు. పైగా ప్రస్తుత కాంగ్రెస్ ఎన్నికల మానిఫెస్టోలో ఇదే విషయాన్ని ప్రస్తావించిందని మరో అబద్ధాన్ని మోడీ గట్టిగా వాదించారు.

కానీ, మన్మోహన్ సింగ్ లాంటి గౌరవ ప్రదమైన వ్యక్తి మాటలను వక్రీకరించి మోడీ అలా అబద్ధాలు మాట్లాడి ఉండాల్సింది కాదు అని బీజేపీ, ఆర్ఎస్సెస్ అభిమానులే కొందరు బహిరంగంగా అంటున్నారు. అసలింతకు మోదీ అలా ఎందుకు మాట్లాడాల్సి వచ్చింది ? లోగుట్టు పెరుమాళ్ళకెరుక అన్న చందాన, లోక్‌సభ ఎన్నికల్లో పరిస్థితి దిగజారిన స్థితి గురించి మోడీకి పీపుల్స్ పల్స్ రేట్ తెలియవచ్చింది. తన అంచనాలు గతి తప్పిన స్థితిలో ఈ అసత్యాల ప్రేలాపనలు వచ్చాయి. ప్రతిసారి ఎన్నికలో ఏదో ఒక జిమ్మిక్కులతో ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టి ఓట్లు దండుకోవడం ఆయనకున్న అలవాటే. ఈ ఎన్నికల్లో కూడా అలాంటి ట్రిక్‌నే ఎంచుకున్నాడు. అందుకే హిందూ, ముస్లిం మతస్థులను ఏదో నెపం మోపి చీలిస్తే తప్ప ఈ సారి ఎన్నికలలో బయటపడలేమనే భయం పట్టుకుందేమో ?అందుకే ఈఅబద్ధాల ప్రచారానికి ఒడిగట్టాడు. మోడీ చెప్పిన అంశాల్లో నిజాలను వక్రీకరించే ప్రయత్నం కాస్తా బెడిసిగొట్టింది.

బహుశా, ప్రపంచంలో ఇంత వరకుఏ దేశాధినేత చెప్పనన్ని పచ్చి అబద్ధాలు మోదీ చెప్పారని కొన్ని మీడియా సంస్థలు నిర్ధారించాయి. ఇలా అసత్యాలను ఆలవోకగా ఏలాంటి సంకోచాలు లేకుండా చెప్పటంలో ఆయన సిద్ధహస్తుడు. కానీ ప్రపంచ మీడియా ఊరుకుంటుందా! ఆయన ఉపన్యాసంలో వాస్తవాలను నిర్ధారించుకొని మరీ ప్రచురించాయి. అసలు మోడీ ఏం చెప్పారో 'ది క్వింట్' అనే పత్రిక వాస్తవాలతో సాక్షాలను చూపుతూ వెల్లడించింది.దాన్ని కాదని మోడీ చెప్పిందే నిజమని బుకాయించే దమ్ము బీజేపీకీ గానీ, దాని అనుబంధ సంస్థలకు గానీ లేకపోయింది. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుండి కేంద్రంలోనూ,అధిక రాష్ట్రాలలోనూ పరి పాలన చేసింది కాంగ్రెస్ పార్టీనే కదా? అప్పుడు ఏమహిళల మెడలోబంగారం తీసుకొని, ఏ ముస్లిం స్త్రీలకు ఎన్నడు కాంగ్రెస్ ఇచ్చింది? చొరబాటుదారులు ఎవరు? ఎవరి సంపద గుంజుకొని ఎవరికిపంచింది? అధిక సంతానం కనేది కేవలం ముస్లింలేనా? మోడీ తోడపుట్టిన వారు ఎందరు? అమిత్ షా తోడపుట్టిన వారు ఎందరు? వెనకటి రోజుల్లో అధిక సంతానం వారూ, వీరు అనే తేడా లేకుండా కనేవారు. సంతానం భగవంతుడు ఇచ్చే వరం. మనం కృత్రిమంగా సంతానం కనకుండా ఆపుకుంటే పాపం అనే భీతి ప్రజలకు ఉండేది.ఆనాటి సమాజంలో అధిక సంతానం కల తల్లులను ప్రత్యేకంగా గౌరవించేవారు. వారి చల్లని దీవెన తమ సంతానానికి ఉండాలనీ కోరుకునే వారు.

ఫ్యామిలీ ప్లానింగ్ పథకం అమలులోకి వచ్చేంత వరకు బర్త్ కంట్రోల్ ఉండేది కాదు. ఇద్దరు లేక ముగ్గురు చాలు నినాదం ప్రభుత్వం ఇచ్చింది. ఆ తరువాత ఒక్కరూ లేక ఇద్దరు చాలు నినాదంగా బలపడింది. ప్రభుత్వ ఉద్యోగులకు పరిమిత కుటుంబాన్ని కలిగి ఉంటే ఇంక్రిమెంట్లు ఇచ్చేవారు. కుటుంబ నియంత్రణ చేయించుకున్నందుకు బహుమతులు, ఉద్యోగులు అయితే సెలవులు ఇచ్చేవారు. ఇవన్నీ మరచి మొదటి విడత పోలింగ్ చూసి బంబేలు పడిపోయి, రానున్న ఎన్నిక ఫలితాలు తనను అధికారానికి ఎక్కడ దూరం చేస్తాయో అన్న ఫోబియాలో అర్ధం,ఎర్థం లేకుండా...ఒకదానిపై మరొకటి అసత్యాలను చెబుతూరాజస్తాన్లో ఎన్నికల సభలో మాట్లాడిన ప్రతీమాట అసత్యమేనని ప్రపంచ మీడియా క్షణాల్లో వైరల్ చేసింది.

గతంలో రాహుల్ గాంధీ విదేశాల్లో మోడీ విధానాల గురించి మాట్లాడి దేశ పరువు తీశారని విమర్శించిన బిజెపి ఇప్పుడు నరేంద్రమోడీ దేశంలో ఉండే చేసిన వ్యాఖ్యలు దేశపరువును ప్రశ్నార్థకం చేసినందున ఏం సమాధానం చెబుతుంది ? ఫ్రాన్స్ 24 టీవీ, వెబ్‌సైట్ ఆశ్చర్యం కలిగించని అసహ్యకర ప్రసంగం అన్న శీర్షికతో వార్తను ప్రసారం చేసింది. ఈ ప్రసంగం తరువాత మోడీ మీద చర్య తీసుకోవాలని పదిహేడు వేల మంది పౌరులు ఎన్నికల కమిషన్‌కు పంపిన వినతి పత్రాల మీద సంతకాలు చేసినట్లు పేర్కొన్నది. గత పది సంవత్సరాలుగా భారత్లో ఎన్నికలను పరిశీలిస్తున్నవారికి మోడీ ప్రసంగం ఆశ్చర్యం కలిగించలేదని, తన పార్టీ పునాదిని పెంచుకొనేందుకు ఎంతకైనా మోది దిగజారి విద్వేష ప్రసంగాలు చేయటంలో జయప్రదమైనట్లు పేర్కొన్నది. తాజాగా చేసిన అసహ్యకర ప్రసంగం గత పది సంవత్సరాలలో చేసిన ప్రచారానికి అనుగుణంగా ఉందని, ప్రపంచ వేదికల మీద చెప్పే మాటలకు పూర్తి విరుద్ధంగా స్వదేశంలో ప్రసంగాలు చేస్తున్నట్లు ఒక విశ్లేషకుడు చెప్పిన మాటలను ఉటంకించింది..

భారతీయ ముస్లింలను చొరబాటుదారులని మోడీ ఎందుకు వర్ణించారు ?ఎందుకంటే అతను మాత్రమే నిలువెల్లా ద్వేషాన్ని పెంచుకుని అనగలడు అంటూ అమెరికాలోని ప్రముఖ పత్రిక న్యూయార్క్ టైమ్స్ ప్రచురించిన వార్తకు శీర్షిక పెట్టింది. భారత్‌లో పెద్ద సంఖ్యలో ఉన్న మైనారిటీ సామాజిక తరగతిని నిందిస్తూ సిగ్గులేకుండా ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడటానికి దేశంలో లేదా బయటా తన అధికారానికి ఆటంకాలు ఏర్పడతాయని ఆయనకు కనిపిస్తున్నట్లు స్పష్టం చేయటమే అని ఆ పత్రిక వ్యాఖ్యానించింది. దేశంలో అధికారం, హిందూ ధోరణలు లోతుగా నాటుకున్న తరువాత ఆర్థికంగా, దౌత్యపరంగా భారత ఎదుగుదలను అవకాశంగా తీసుకొని ప్రపంచ రాజనీతిజ్ఞుడిగా పాత్ర పోషించేందుకు దృష్టి సారించారు. ఆ క్రమంలో ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు స్వంత పార్టీ చేస్తున్న మతపరమైన విభజిత కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. కానీ స్వదేశంలో తన అధికారానికి కొన్ని ఆటంకాలు ఏర్పడినట్లు మోడీకి కనిపిస్తున్నదని స్పష్టం చేసింది.స్వదేశంలో నిఘా సంస్థలు(మీడియా, అధికారిక, అనధికారిక నిఘా) మొత్తంగా భారతీయ జనతా పార్టీకి అనువుగా మారాయి.చైనాను నిలువరించేందుకు గాను భారత్‌ను నిలబెట్టాలని చూస్తున్న కారణంగా దేశంలో నరేంద్రమోడీ ఏం చేస్తున్నారో చూడనిరాకరణ విదేశీ భాగస్వాముల్లో పెరుగుతున్నదని పేర్కొన్నది.ప్రతిపక్షాలను అణచివేయటం, మైనారిటీలను లక్ష్యం చేసుకుంటున్న కొన్ని మోడీ చర్యల గురించి ఢిల్లీలోని పశ్చిమదేశాల దౌత్యవేత్తలు ప్రయివేటు సంభాషణల్లో దాచుకోవటం లేదు. చైనా, వాణిజ్య ఒప్పందాల గురించి కేంద్రీకరించటం తప్ప గతంలో మాదిరి సానుకూలంగా లేనప్పటికీ బహిరంగంగా మాట్లాడకపోవటాన్ని మోడీ సొమ్ము చేసుకుంటున్నారని రాసింది. అనేక కారణాలతో ప్రపంచ రాజకీయాల్లో చైనాకు పోటీగా నిలబెట్టేందుకు తన జాతీయ ప్రయోజనాల రీత్యా అమెరికా ప్రభుత్వం నరేంద్రమోడీ గురించి బహిరంగంగా మాట్లాడటం లేదని అమెరికా విశ్లేషకుడు మార్కే అన్న మాటలను న్యూయార్క్ టైమ్స్ ఉటంకించింది. మోడీని విమర్శించటం అమెరికాలో ఉన్న భారత సంతతితో వివాదం తెచ్చుకోవటమే అవుతుందని, తమకు వ్యతిరేకంగా మారవచ్చని అమెరికా రాజకీయవేత్తలు భావిస్తున్నారని కూడా మార్కే అన్నాడు.మోడీ అంతర్గత రాజకీయాలతో తమ ప్రభుత్వం ఇబ్బంది పడుతున్నదని ఎంతకాలం మోడీ నాయకత్వంలోని భారత్‌ను విశ్వసిస్తుందన్నదే ప్రశ్న అని కూడా ఆయన చెప్పారు

మోడీ ప్రసంగాల గురించి అంతర్జాతీయ మీడియా ఇచ్చిన వార్తను ప్రపంచ పత్రికలన్నీ ప్రచురించాయి, టీవీలలో చెప్పారు. మనదేశంలోని ముస్లింలు, హిందువులందరి జన్యువులు ఒకటేనని ఆర్ఎస్ఎస్ నేతలు గతంలో సెలవిచ్చారు. వసుధైక కుటుంబమని చెబుతారు. కుట్రతో విభజించారని అఖండ భారత్‌ను ఏర్పాటు చేస్తామని చెబుతారు. మరి నరేంద్రమోడీ ముస్లింలను చొరబాటుదారులని ఎలా వర్ణించారు? సాధారణ పరిస్థితుల్లో అక్రమంగా వచ్చిన వారిని అలా వర్ణిస్తారు, అంతర్యుద్ధాలు, ఇతర విపత్తులు తలెత్తినపుడు వచ్చేవారిని చొరబాటుదారులు అంటారా? శ్రీలంకలో ఉగ్రవాదుల దాడులు, ప్రభుత్వ ప్రతిదాడులు సమయంలో అనేక మంది అక్కడి తమిళులు మనదేశానికి ఆశ్రితులుగా వచ్చారు. వారిని చొరబాటుదారులుగా వర్ణించే ధైర్యం నరేంద్రమోడీకి ఉందా ? ఆ మాటకు వస్తే మన పూర్వీకులందరూ ఆఫ్రికా, ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన వారే, రాజులు, రాజ్యాలు, సరిహద్దులు లేనపుడు జీవన పోరులో ఎక్కడో ఒక చోట స్థిరపడ్డారు. అంటే మోడీ భాష్యం ప్రకారం అందరూ చొరబాటుదారులే కదా. మోడీ తన విద్వేష ప్రసంగాలతో,తన వ్యక్తిగత ఇమేజీతో పాటు భారత దేశ ఇమేజిని కూడా దెబ్బతీయటం ఆయనకూ, దేశానికీ మంచిది కాద

# గురి తప్పుతున్న ఓటు అస్త్రం

- కష్టాలు అనుభవిస్తేనే నిజమైన సుఖం అంటే ఏమిటో స్ఫురణ
- నియంతృత్వ వ్యవస్థల చేదు అనుభవంతో ప్రజాస్వామ్యం విలువ
- ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ప్రభువులు కారు. కేవలం ప్రజా సేవకులే
- ఎన్నికల వ్యవస్థని, ,రాజకీయ రంగాల లో అపసవ్య ధోరణులు నిరోధించాలి
- ఓటరు విజ్ఞత మీదే దేశ, రాష్ట్రాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది.



**- సుంకవల్లి సత్తిరాజు**
**9704903463**

ప్రజాస్వామ్యం ప్రజల పాలిట వరం. కాని ఈ విషయం ఎందరికి అవగతమవుతుంది? ఎండలో తిరిగితేనే నీడ విలువ తెలుస్తుంది. కష్టాలు అనుభవిస్తేనే నిజమైన సుఖం అంటే ఏమిటో స్ఫురణకు వస్తుంది. కొన్ని దేశాల్లో కొనసాగుతున్న అప్రకటిత నియంతృత్వం, మరికొన్ని దేశాల ప్రజలు అనుభవిస్తున్న ప్రత్యక్ష నియంతృత్వ వ్యవస్థల చేదు అనుభవం ప్రజాస్వామ్యం లో స్వేచ్ఛ అనుభవిస్తున్న ప్రజలంతా తెలుసుకోవాలి. అప్పుడే ప్రజాస్వామ్యం యొక్క విలువ తెలుస్తుంది. ప్రజాస్వామ్యం స్వేచ్ఛకు ప్రతిరూపం. ఓటు ప్రజల చేతిలో వజ్రాయుధం. ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ప్రభువులు కారు. కేవలం ప్రజా సేవకులే అన్న భావం గుర్తుంచుకోవాలి. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. రాజకీయ వైరుధ్యాలు ప్రజాజీవనానికి ప్రతిబంధకం కారాదు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించే ప్రక్రియ. ప్రజల అభిప్రాయాలు పరిపాలనా విధానాలను బట్టి తారుమారు కావడం సహజం. ఈ సత్యాన్ని అన్ని రాజకీయ పక్షాలు గమనించాలి. ప్రజలు కూడా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి. ప్రలోభాలకు లొంగకూడదు. ఎక్కడ చూసినా, ఏ ఎన్నికల్లో చూసినా ఓటు వేటలో ధన ప్రవాహం ఏరులై పారుతున్న నేపథ్యంలో దీర్ఘకాలిక ప్రజా ప్రయోజనాలు దెబ్బతింటున్నాయి. ఇలాంటి పరిస్థితులు మారాలి. డబ్బు మీద వ్యామోహం నశించాలి. దేశాభివృద్ధి కోసం తపన పెరగాలి. దేశంలోని మేధావులు, రాజకీయ నాయకులు, వివిధ రంగాల ప్రముఖులు ఎన్నికల వ్యవస్థలోను,రాజకీయ రంగం లోను అపసవ్య ధోరణులను నిరోధించడానికి మేథోమధనం జరపాలి. కలుషితమైపోతున్న రాజకీయ వ్యవస్థను ప్రక్షాళన చేయకపోతే భావితరాలకు భవిష్యత్తు ఉండదు.భారతదేశం ప్రపంచంలో అధిక జనాభా గల దేశం. భిన్న మతాలతో,విభిన్న కులాలతో,సంస్కృతులతో ప్రత్యేకతను సంతరించుకున్న దేశానికి నియంతృాఎత్వం,అధ్యక్షతరహా పాలనా సరికాదని ఆనాడే మన పెద్దలు భావించారు.ప్రజాస్వామ్య పద్దతే శ్రేయస్కరమని, ప్రజాస్వామ్య వ్యవస్థలోనే అన్ని వర్గాల ప్రజలకూ సమన్యాయం జరుగుతుందని భావించారు.ప్రజాభీష్టం ప్రకారమే పాలన జరగాలని, ప్రజలెన్నుకున్న ప్రతినిధుల ద్వారానే పాలన జరగాలనేది ప్రజాస్వామ్య మూలసిద్ధాంతం. భారత దేశ ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఎలాంటి వివక్షత లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. యువత ఆలోచనలు, పెద్దల అనుభవాలు ప్రజాస్వామ్య వ్యవస్థ ను కాపాడాలి. ఓటు హక్కు అందుకు మార్గం సుగమం చేస్తుంది.ప్రజాస్వామ్యం పదికాలాలు వర్ధిల్లడానికి ఓటు హక్కు ఒక మహత్తర అవకాశం.

భారత దేశం బ్రిటీషు కబంధ హస్తాల నుండి విముక్తి చెంది, స్వాతంత్ర్యం పొందిన తర్వాత ప్రజాస్వామ్య, లౌకిక దేశంగా అవతరించింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రధానమైనవి. అలాంటి ఎన్నికలను ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సజావుగా నిర్వహించడానికి ఓటర్ల హక్కులను కాపాడడానికి ఒక స్వతంత్ర చట్టబద్ధమైన ఎన్నికల వ్యవస్థ ఏర్పడింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు విజ్ఞత మీదే దేశ, రాష్ట్రాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. ఓటు హక్కు ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తుంది. భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును దుర్వినియోగం చేసుకోరాదు. అయితే నేటి మన ప్రజాస్వామ్య వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలు ప్రజాస్వామ్యం పై ప్రజలకున్న నమ్మకాన్ని వమ్ము చేస్తున్నాయి. ఎన్నికల్లో ధనం,మద్యం ప్రజాస్వామ్యాన్ని శాసించడం దురదృష్టకరం.ఎన్నికల్లో గెలవడానికి రాజకీయ పక్షాలన్నీ అడ్డదార్లు త్రొక్కుతున్నాయి. ప్రజాస్వామ్య స్ఫూర్తిని పరిహాసప్రాయం చేస్తున్నాయి. యథాశక్తి ఓటరు కూడా ధన ప్రభావానికి లోనౌతున్నాడు.మద్యం మత్తులో విచక్షణ కోల్పోయి ఓటు హక్కును దుర్వినియోగం చేయడం జరుగుతున్నది. డబ్బుకు అమ్ముడు పోయిన వ్యక్తులు ప్రభుత్వాలను ప్రశ్నించే హక్కును కోల్పోయినట్టే. ఎన్నికల ముందు రాజకీయ పక్షాలు ఎరగా వేసే తాయిలాల వలలో చిక్కి సామాన్య ఓటరు మోసగింపబడుతున్నాడు. ఓటరులో చైతన్యం ఉన్నా రాజకీయ పార్టీల ఎన్నికల పాచికల్లో ఓడిపోయి, పూచిక పుల్లల్లా పరిగణింపబడడం, ఎన్నికల తర్వాత కూరలో కరివేపలా తృణీకరింప బడడం ప్రజాస్వామ్య మనుగడకు విఘాతం. ప్రజల స్వేచ్ఛను కాపాడడం,ప్రజాభీష్టానికి అనుకూలంగా నడచుకోవడం పాలకుల ధర్మం. ప్రజా ఉద్యమాలను పట్టించుకోకపోతే ప్రజాస్వామ్యం ఒక ప్రహసన ప్రాయంగా మారుతుంది. ఓటరు తమ బాధ్యతను విస్మరించకూడదు. ఓటరులో చైతన్యం రావాలి. ఓట్లను అమ్ముకుని, తమ జీవితాలను తామే నాశన చేసుకుంటున్నామన్న స్పృహ ఓటరులో కలగాలి. ఎన్నికల సంఘంలో కూడా మార్పురావాలి. అనేక సంస్కరణలు రావాలి. టి.ఎన్.శేషన్‌లా నిష్పక్షపాతంగా వ్యవహరించే వ్యక్తులే ఎన్నికల సారథ్యం వహించాలి. రకరకాల ప్రలోభాలు,వత్తిళ్ళు ఓటరును అయోమయానికి గురి చేస్తున్నాయి.ఓటరు దృక్పథంతో మార్పు రావాలి. ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక పాశుపతాస్త్రం లాంటిది. అది సక్రమంగా వినియోగపడాలి. ప్రజాస్వామ్యం చిరకాలం వర్ధిల్లాలి. ప్రజలకు నచ్చని ప్రభుత్వాలను, ప్రజాప్రతినిధులను రీకాల్ చేసే చట్టాలను రూపొందించాలి. అప్పుడే ఓటు విలువ, ఓటర్ల గౌరవం పెరుగుతుంది.పట్టణ ప్రాంత ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవడంలో నిర్లక్ష్యం వహించరాదు. ఈ విషయంలో గ్రామీణ ప్రజలను ఆదర్శంగా తీసుకోవాలి. ఓటు హక్కు ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతిబింబం. ఎక్కువ పర్యాయాలు ఓటు హక్కు వినియోగించుకోని పౌరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

# నగదు రహిత వైద్యం ఉద్యోగులకు అందేనా?

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఆరోగ్య,వసతి సౌకర్యాలు కల్పించడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత.తెలంగాణ రాష్ట్రంలో నగదు రహిత వైద్యాన్ని అందించాలని గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు, రిటైర్డ్ ఉద్యోగ సంఘాలు అనేక సమావేశాల్లో అడగడం వలన గత ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది.కమిటీ ఛైర్మన్‌గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సభ్యులుగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌లు, ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రతినిధులు, రిటైర్డ్ ఉద్యోగుల నుండి ఒక్కరిని తీసుకొని కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు నగదు రహిత వైద్యాన్ని అందించాలని ప్రతిపాదనలు రూపొందించడం జరిగింది.ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, రిటైర్డ్ ఉద్యోగులు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా లక్షలకు లక్షలు వైద్యానికి ఖర్చు చేయాల్సి వస్తుందని ఉద్యోగ, ఉపాధ్యాయ, రిటైర్డ్ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్టంట్ వేయడం, బైపాస్ సర్జరీ జరగడం,కంటి సమస్యలు, పంటి సమస్యలు,మోకాళ్ళ నొప్పులు, థైరాయిడ్ ఇంకా ఇతర ఏ వ్యాధులు సోకిన ప్రయివేటు, కార్పోరేట్ ఆసుపత్రులు లక్షలకు లక్షలు ఫీజుల రూపంలో చెల్లించాల్సి వస్తుంది. ఆసుపత్రికి వెళ్ళగానే బి.పి., సుగర్, రక్తపరీక్ష, ఎక్స్ రే,మల, మూత్ర పరీక్షలు, ఈసిజీ, ట్రేడింగ్ ఇంకా కొత్త కొత్త పేర్లతో టెస్ట్‌ల పేరుతో లక్షలకు లక్షలు వసూలు చేస్తున్నారు.ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల దగ్గర, రిటైర్డ్ ఉద్యోగుల దగ్గర డబ్బు లు లేకపోవడం వల్ల వైద్యానికి అయ్యే ఖర్చుల కోసం వివిధ బ్యాంకుల నుండి లోన్‌లు తీయడం అవి పారిపోకుండా చేతి బదులు తీసుకొని అప్పులు చేయడం జరుగుతుందని ఉద్యోగ, ఉపాధ్యాయులు అంటున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, జర్నలిస్టులకు జారీ చేసిన హెల్త్ కార్డులు ప్రయివేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లలో ఎక్కడ పని చేయడం లేదు. అనారోగ్యానికి గురైనప్పుడు ఆసుపత్రులకు వెళ్లి హెల్త్ కార్డులు చూపిస్తే ఇవి దేనికీ పనికి రావని, డబ్బులు చెల్లించి రీయంబర్స్‌మెంట్ చేసుకోమని ఉచిత సలహాలు ఇస్తున్నారు.ఐదు లక్షలు,పది లక్షలు, ఇరవై లక్షలు ఇంకా అధిక మొత్తలలో ఎంత డబ్బు ఖర్చు పెట్టి వైద్యం చేపించిన ప్రభుత్వం మాత్రం రెండు లక్షల రూపాయల లోపే రీయంబర్స్‌మెంట్ కింద మంజూరు చేసున్నారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం, గెజిటెడ్ అధికారుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర పూర్వ వైద్య శాఖ మంత్రి హరిష్ రావుని కలిసి నగదు రహిత వైద్యాన్ని అందించాలని కోరారు. పీఆర్సీ కమిటీ రికమండేషన్ చేసినట్లు బేసిక్ పే నుంచి ఒక్క శాతం హెల్త్ స్కీం కింద ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని లేకపోతే రెండు శాతం బేసిక్ పే నుంచి ఇస్తామని అనగానే పూర్వ వైద్య శాఖ మంత్రి రేపే ప్రయివేట్ ఆసుపత్రులలో, స్పెషాలిటీ హాస్పటల్‌లలో, సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌లలో హెల్త్ స్కీం కింద ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్యాన్ని అందిస్తామని అన్నారు. పూర్వ వైద్య శాఖ మంత్రి హరిష్ రావు గారు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ వీలైనంత త్వరగా నెరవేర్చాలని అనేక సార్లు కోరారు.ప్రైవేట్, స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లలో వైద్యం కోసం లక్షలకు లక్షలు అప్పులు చేసి వైద్యం చేపించేవారమని ఇప్పుడు ఆ బాధ తప్పుతుందని ఆనందాన్ని వ్యక్తం చేశారు

తెలంగాణ రాక ముందు జారీ చేసిన ఆరోగ్య కార్డులు అనారోగ్య కార్డులు గా మారాయని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం లో ఫ్రెండ్లీ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్యాన్ని అందిస్తామని చెప్పడం గొప్ప విషయం గా అభివర్ణిస్తున్నారు.ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆరోగ్యాన్ని రక్షించే బాధ్యతను ప్రభుత్వం గుర్తించాయని ఆనందాలు ఎక్కువ కాలం నిలువ లేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర వైద్య శాఖ, సంబంధిత అధికారులు తెలంగాణ రాష్ట్ర పూర్వ వైద్య శాఖ మంత్రి హరిష్ రావు గారు ఇచ్చిన హామీ ప్రకారం నగదు రహిత వైద్య జీ.వో ( ఉత్తర్వులు) జారీ చేయాలని ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు అందరూ కోరుకుంటున్నారు.తెలంగాణ రాష్ట్రంలో శాసన సభ ఎన్నికలు జరగడం కొత్త ప్రభుత్వ అధికారం లోకి రావడం వల్ల ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, రిటైర్డ్ ఉద్యోగుల, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు నగదు రహిత వైద్యం అనేది అందని ద్రాక్ష లా మారింది.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు లేదా తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, సంబంధిత అధికారులు ఉద్యోగులకు వీలైనంత త్వరగా నగదు రహిత వైద్యాన్ని అన్ని ప్రయివేటు, కార్పొరేట్, స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ అన్ని ఆసుపత్రుల్లో అందించేటందుకు చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు, నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు అందరూ తమ బేసిక్ పే నుండి ఒక శాతం నగదు రహిత ఆరోగ్యం కోసం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్ (ఈసీ) నుండి అనుమతి తీసుకొని ఉద్యోగ ఉపాధ్యాయ నగదు రహిత వైద్యాన్ని అందించడానికి చర్యలు తీసుకోవాలి.పోలీసు డిపార్ట్‌మెంట్ వారికి ఆరోగ్య భద్రత పేరు మీద పది లక్షల వరకు నగదు రహిత వైద్యాన్ని పొందడానికి అవకాశం ఉంది అదే మాదిరిగా ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, రిటైర్డ్ ఉద్యోగులకు వారిపై ఆధారపడిన వారికి నగదు రహిత వైద్యాన్ని అందించడానికి హెల్త్ కార్డు పేరిట ఆరోగ్య భద్రత కార్డులను మంజూరు చేయాలి.

**డాక్టర్. ఎస్. విజయ భాస్కర్,**
**9290826988**

## దిగొచ్చిన బంగారం, వెండి ధరలు



బంగారం,వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి.. నిన్నటి ధరలతో పోలిస్తే ఈరోజు ధరలు తగ్గుముఖం పట్టాయి.. బంగారం తులం పై 10 కి పైగా తగ్గగా , కిలో వెండి ధర పై 100 రూపాయలకు పైగా తగ్గింది.. ఈరోజు హైదరాబాద్ లో బంగారం 22 క్యారెట్ల ధర రూ. 67,590, 24 క్యారెట్ల ధర రూ.73,740 వద్ద కొనసాగుతుంది. అలాగే కిలో వెండి ధర రూ. 92,100 వద్ద ఉంది.. ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.67,590 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.73, 740 ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,590 ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.73,740 ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,690 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.73,840. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ..67,740 ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.74,180 గా ఉంది. హైదరాబాద్లో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.67,590, 24క్యారెట్ల గోల్డ్ ధర రూ.73,740 లుగా ఉంది. మిగిలిన అన్ని రాష్ట్రాల్లో ఇవే ధరలు కొనసాగుతున్నాయి.ఇక వెండి విషయానికొస్తే.. బంగారం తగ్గితే , వెండి భారీగా పెరిగింది .. చెన్నై లో 92,500 ముంబైలో 89,100 ఢిల్లీలో 89,100 బెంగుళూరు లో 88,500, అదే విధంగా హైదరాబాద్లో 92,500 వద్ద కొనసాగుతుంది.

## ప్రత్యేక ట్రేడింగ్ సెషన్లో సెన్సెక్స్ 88+, నిఫ్టీ 22,500 పైన లాభం



ముంబయి: స్టాక్ మార్కెట్లకు నేడు ప్రత్యేక ట్రేడింగ్ సెషన్ నిర్వహించారు. ఇందులో సూచీలు రాణించాయి. సెన్సెక్స్ 74వేల మార్కు దాటగా.. నిఫ్టీ 22,500 మైలురాయి పైన స్థిరపడింది. మొత్తం రెండు సెషన్లలో ప్రత్యేక ట్రేడింగ్ నిర్వహించగా... ఇందులో సెన్సెక్స్ 88.91 పాయింట్లు లాభపడి 74,005.94 వద్ద, నిఫ్టీ 35.9 పాయింట్ల లాభంతో 22,502 వద్ద స్థిరపడ్డాయి.దాదాపు అన్ని రంగాల షేర్లు రాణించాయి. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్, ఫార్మా, రియల్టీ షేర్లు లాభాలను దక్కించుకున్నాయి. నెస్లే ఇండియా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్ షేర్ల విలువ దాదాపు 2 శాతం పెరిగా.. జేఎస్డబ్ల్యూ స్టీల్ షేరు విలువ పతనమైంది. సాధారణంగా శనివారం మార్కెట్లు పనిచేయవు. కానీ, ప్రాథమిక సైట్లో ఏమైనా లోపాలు తలెత్తితే ఎదుర్కొనే సన్నద్ధతను పరీక్షించేందుకు శనివారం ఈక్విటీ, ఈక్విటీ డెరివేటివ్ విభాగాల్లో ప్రత్యేక ట్రేడింగ్ సెషన్ను బీఎస్ఈ , ఎన్ఎస్ఈ () నిర్వహించాయి. రెండు సెషన్లలో ఈ ప్రత్యేక ట్రేడింగ్ కొనసాగింది.మొదటి సెషన్ ఉదయం 9.15 గంటలకు ప్రారంభమై 10.15 గంటలకు.. రెండో సెషన్ 11.30 – 12.30 గంటల మధ్య ముగిసింది. తొలుత ప్రాథమిక సైట్లో.. తర్వాత డిజాస్టర్ రికవరీ సైట్లో ట్రేడింగ్ చేశారు. ఈ సమయంలో అన్ని సెక్యూరిటీస్, డెరివేటివ్ ఉత్పత్తులను ట్రేడింగ్ చేసుకునేందుకు అవకాశం ఇచ్చారు. గరిష్ఠ పరిమితిని 5 శాతంగా నిర్ణయించారు.

## ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చివరి త్రైమాసిక ఫలితాలు



గురుగ్రామ్ : భారతదేశంలోని ప్రముఖ ఇంటిగ్రేటెడ్ సప్లై చైన్ మరియు లాజిస్టిక్స్ సొల్యూషన్స్ ప్రొవైడర్, ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, 31 మార్చి, 2024తో ముగిసే ఆర్థిక సంవత్సరానికి ఈ రోజు తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది.ఎఫ్వై24 క్యూ4 ఫలితాలపై వ్యాఖ్యానిస్తూ, ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్ వినీత్ అగర్వాల్ మాట్లాడుతూ, ఆటోమొబైల్స్, ఇంజినీరింగ్, టెంపరేచర్ సెన్సిటివ్ ప్రొడక్ట్లు వంటి కీలక రంగాల్లో వృద్ధిని వుంజుకుని టీసీఐ అద్భుతమైన పనితీరును కనబరిచింది. 3 పిఎల్, వేర్హౌసింగ్, ఇన్బౌండ్–అవుట్బౌండ్ లాజిస్టిక్స్, క్రాస్–బోర్డర్, రైల్ మరియు కోస్టల్ మల్టీమోడల్ సొల్యూషన్లతో సహా మా చాలా సేవలకు బలమైన పైప్లైన్తో కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమైంది. ఇది మా క్లయింట్లు వారి ప్రాధాన్య లాజిస్టిక్స్ భాగస్వామిగా టిసిఐని ఎంచుకున్నారని వివరించారు.

## ఇలా సాఫ్ట్వేర్ జాబ్ గ్యారెంటీ!

### సుందర్ పిచాయ్ చెప్పిన టిప్స్ పాటిస్తే సరి



ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం రోజురోజుకీ విపరీతంగా పెరిగిపోతోంది. దీనితో సాఫ్ట్వేర్ ఇంజినీర్లలో తీవ్రమైన ఆందోళన నెలకొంది. తమకు ఉద్యోగాలు రావని, ఉన్న ఉద్యోగాలు కూడా పోతాయోమోనని భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ సాఫ్ట్వేర్ ఇంజినీర్లకు కొన్ని కీలకమైన సూచనలు చేశారు. అవేంటో ఇప్పుడు చూద్దాం.బట్టీ పట్టి చదవకండి!విద్యార్థి దశలో ఉన్న వారెవరైనా రోట్ లెర్నింగ్కు అలవాటు పడకూదని అంటే బట్టి పట్టి చదవకూడదని సుందర్ పిచాయ్ సూచించారు. ఇటీవల నిర్వహించిన ఓ ఇంటర్వ్యూలో, టాప్ టెక్ కంపెనీలు అయిన ఫేస్బుక్, యాపిల్, అమెజాన్, నెట్ఫ్లిక్స్, గూగుల్ సంస్థల్లో యువతీ, యువకులు ఇంటర్వ్యూల్లో విజయం ఎలా సాధించాలి? ఉద్యోగం ఎలా సంపాదించాలి? అనే విషయాలపై సలహా ఇవ్వాలని ఇంటర్వ్యూయర్ సుందర్ పిచాయ్ని కోరారు. దీనితో రోట్ లెర్నింగ్ (బట్టీ పట్టి చదవడం) మంచిది కాదని సుందర్ పిచాయ్ స్పష్టం చేశారు. ఏ విషయాన్ని అయినా లోతుగా అర్థం చేసుకోవాలని సూచించారు. అప్పుడే నిజమైన విజయం లభిస్తుందని పేర్కొన్నారు. కనుక ఇదే పద్ధతిని సాఫ్ట్వేర్ ఇంజినీర్లు అందరూ పాటించాలని సుందర్ పిచాయ్ సూచించారు. ఏదైనా అంశాన్ని తెలుసుకోవడానికి, అర్థం చేసుకోవడానికి మధ్య చాలా వ్యత్యాసం ఉందని సుందర్ పిచాయ్ పేర్కొన్నారు. ఈ వ్యత్యాసాన్ని వివరించేందుకు 'త్రీ ఇడియట్స్' సినిమాలోని ఓ సన్నివేశాన్ని ఆయన గుర్తుచేశారు. త్రీ ఇడియట్స్ సినిమాలోని ఓ సన్నివేశంలో 'వాట్ ఈజ్ ఏ మెషిన్?' అని ప్రొఫెసర్ ఓ విద్యార్థి(హీరో)ని అడుగుతారు. అప్పుడు అతను కంఠస్థం చేసిన డెఫినిషన్ను చెప్పకుండా, సాధారణ పదాలతో యంత్రం అంటే ఏమిటో వివరిస్తాడు. అది ఏ విధంగా పనిచేస్తుందో తెలియజేస్తాడు. విషయాన్ని గ్రహించడమంటే ఇదే అని సుందర్ పిచాయ్ అన్నారు. ఎవరైనా సాంకేతికతను లోతుగా అర్థం చేసుకోవాలి. అలా చేస్తేనే సరిగ్గా పరివర్తన చెందగలరు. ఏదైనా సాధించగలరు అని నేను నమ్ముతాను అని సుందర్ పిచాయ్ అన్నారు.

## టెక్నో నుంచి రెండు కొత్త మొబైల్స్

టెక్నో మొబైల్స్ కెమన్ సిరీస్ లో రెండు కొత్త ఫోన్లను భారత్ మార్కెట్లోకి తీసుకొచ్చింది. టెక్నో కెమన్ 30 5జీ , కెమన్ 30 ప్రీమియర్ 5జీ పేరిట వీటిని లాంచ్ చేసింది. 50ఎంపీ సెల్ఫీ కెమెరా, 5,000 ఎంఏహెచ్బ్యాటరీతో వస్తోన్న ఈ మొబైల్ ఇతర ఫీచర్లు, ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం..!

కెమన్ విడుదల చేసిన ఈ స్మార్ట్ఫోన్ 6.78 అంగుళాల ఫుల్ హెచ్డీ+ అమోలెడ్ డిస్ప్లేతో వస్తోంది. 120 హెచ్జెడ్ స్క్రీన్ రిఫ్రెష్ రేటు కలిగిఉంటుంది. ఇందులో 6 ఎన్ఎం డైమెన్సిటీ 7020 ప్రాసెసర్తో పని చేస్తుంది. వెనకవైపు 50ఎంపీ ప్రధాన కెమెరా, 2ఎంపీ డెప్త్ కెమెరా అమర్చారు. ఈ మొబైల్ రెండు వేరియంట్లలో లభిస్తుంది. 8జీబీ+256జీబీ వేరియంట్ ధర రూ.22,999గా కంపెనీ నిర్ణయించింది. 12జీబీ+256జీబీ వేరియంట్ ధర రూ.26,999గా కంపెనీ నిర్ణయించింది. ఈ ఫోన్ 6.77 అంగుళాల 1.5కె ఎల్టీపీఓ అమోలెడ్ స్క్రీన్, 120 హెచ్జెడ్ స్క్రీన్ రిఫ్రెష్ రేటుతో వస్తోంది. ఇందులో 4 ఎన్ఎం డైమెన్సిటీ 8200 ప్రాసెసర్ అమర్చారు. కెమెరాల విషయానికొస్తే ఇందులో.. 50ఎంపీ సోనీ ఐఎంఎక్స్ 890 ఓఐఎస్ కెమెరా, 50ఎంపీ టెలిఫొటో లెన్స్, 50ఎంపీ వైడ్ యాంగిల్ కెమెరాను అమర్చారు. ఈ మొబైల్ను కేవలం ఒక వేరియంట్లోనే అందుబాటులోకి తెచ్చారు. 12జీబీ+512జీబీ వేరియంట్ ధర రూ.39,999గా కంపెనీ నిర్ణయించింది.డ్యూయల్ సిమ్తో తీసుకొచ్చిన ఈ ఫోన్లు ఆండ్రాయిడ్ 14 ఆధారంగా పనిచేస్తాయి. దుమ్ము, నీరు చేరకుండా ఐపి53 రేటింగ్ను కలిగిఉంటాయి. 5,000 మెగాహెర్ట్జ్ బ్యాటరీ, 70 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయాన్ని కలిగిఉంటాయి. రెండు ఫోన్లు 50ఎంపీ సెల్ఫీ కెమెరాను కలిగిఉన్నాయి. వైఫై, బ్లూటూత్, ఎన్ఎఫ్సీ, జీపీఎస్, యూఎస్బీ టైప్–సి వంటి కనెక్టివిటీ ఫీచర్లు ఉన్నాయి. మే23 నుంచి రెండు ఫోన్ల అమ్మకాలు ప్రారంభం కానున్నాయి. ఎంపిక చేసిన క్రెడిట్ కార్డుల ద్వారా కొనుగోలు చేస్తే ప్రారంభ ఆఫర్ కింద రూ.3 వేలు ఇన్స్టంట్ డిస్కౌంట్ పొందొచ్చని కంపెనీ చెబుతోంది.

## స్కిల్లింగ్ ఎకోసిస్టమ్లో శిక్షకులకు ఫ్రేమ్వర్క్



న్యూఢిల్లీ : దేశాన్ని విక్షిత్ భారత్ 2047 ఊహించినందున, నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ నిరంతరం అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో డైనమిక్ వర్క్ఫోర్స్ను ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనిని తీర్చడానికి మంత్రిత్వ శాఖ ఒక రోడ్మ్యాప్ను రూపొందించింది, ఇక్కడ స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక నైపుణ్య పర్యావరణ వ్యవస్థల నుండి శిక్షకులు సరైన నైపుణ్యాలు మరియు సాంకేతికతతో అభ్యాసకులు భవిష్యత్ మార్కెట్లో పాల్గొనడంలో సహాయపడతారు.

ఫ్యూచర్ రైట్ స్కిల్స్ నెట్వర్క్ 21వ శతాబ్దపు అధ్యాపకుల అభివృద్ధికి ఒక ఫ్రేమ్వర్క్ మరియు మార్గదర్శకాలను రూపొందించే నైపుణ్యం పర్యావరణ వ్యవస్థ కోసం ట్రైనర్ డెవలప్మెంట్ స్ట్రాటజీని రూపొందించింది. డిజిటల్ సాధనాలు మరియు వనరులను ఉపయోగించి తరగతి గది అభ్యాసంలో డిజిటల్ బ్లెండెడ్ కంటెంట్ను ఏకీకృతం చేయాలని శిక్షకులు సిఫార్సు చేస్తున్నారు.

నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల నాణ్యత మరియు ప్రభావాన్ని ప్రభావితం చేసే సాంకేతిక మరియు వృత్తి విద్య మరియు శిక్షణ విభాగంలో అర్హత కలిగిన శిక్షకుల కొరత; మరియు సక్రమంగా లేని ఉపాధి, పరిమిత కెరీర్ పురోగతి అవకాశాలు మరియు తక్కువ-వేతనం కారణంగా అర్హత కలిగిన శిక్షకుల అట్రిషన్ను తగ్గించండి. అంతేకాకుండా, గుర్తింపు, పనితీరు మూల్యాంకనం, ప్రేరణ మరియు నైపుణ్యం పెంచడం ద్వారా ఇప్పటికే ఉన్న శిక్షకుల సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి పత్రం వ్యూహాలను కూడా అందిస్తుంది.స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రెన్యూర్షిప్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి అతుల్ కుమార్ తివారీ మాట్లాడుతూ, స్కిల్లింగ్ ఎకోసిస్టమ్ కోసం ట్రైనర్ డెవలప్మెంట్ స్ట్రాటజీ – ఫ్రేమ్వర్క్ మరియు మార్గదర్శకాలు – ప్రభుత్వం, పరిశ్రమలు మరియు అకాడెమియా యొక్క సహకార ప్రయత్నాలకు ఇది నిదర్శనం. శిక్షకుల అభివృద్ధికి సంపూర్ణమైన విధానంతో నైపుణ్యం పర్యావరణ వ్యవస్థ. స్కిల్ డెవలప్మెంట్ మరియు ఎంటర్ప్రెన్యూర్షిప్ మంత్రిత్వ శాఖ తన పదవ సంవత్సరంలో, విజయాలను పునరుజ్జీవింపజేయడం ఎంత ముఖ్యమో, అభివృద్ధి యొక్క సంభావ్య రంగాలపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యం.

ఇలాంటి ప్రయత్నాలు మంత్రిత్వ శాఖ చేస్తున్న మంచి పనిని ఏకీకృతం చేస్తాయని మరి యు పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని నేను దృఢంగా విశ్వసిస్తున్నాను. అని అన్నారు.

## యస్ గ్రాండియర్ని పరిచయం చేసిన యస్ బ్యాంక్

వినూత్న బ్యాంకింగ్ సొల్యూషన్లకు ప్రసిద్ధి చెందిన యస్ బ్యాంక్, భారతదేశం యొక్క వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎమర్జింగ్ సంపన్నుల విభాగంలో ప్రత్యేకమైన ఆర్థిక మరియు జీవనశైలి అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన ప్రత్యేకమైన బ్యాంకింగ్ ప్రోగ్రామ్ అయిన యస్ గ్రాండియర్ను ప్రారంభించినట్లు ప్రకటించింది. బిసిజి సిసిఐ యాజమాన్య ఆదాయ నమూనా ప్రకారం, రాబోయే దశాబ్దంలో 2.3 రెట్లు వృద్ధి రేటు అంచనా వేయబడింది, ఈ జనాభా భారతదేశంలో వినియోగదారుల బ్యాంకింగ్ యొక్క ప్రకృతి దృశ్యాన్ని పునర్నిర్వచించటానికి సెట్ చేయబడింది, దాని పెరుగుతున్న పునర్వినియోగపరచదగిన ఆదాయం మరియు అధునాతన వినియోగదారు అలవాట్లు గుర్తించబడతాయి. ధరల నివేదిక ప్రకారం 2046-47 నాటికి భారతీయ మధ్యతరగతి దాదాపు 61%కి రెట్టింపు కావడం, పెరుగుతున్న ఆదాయాలు మరియు మధ్యతరగతి మరియు అధిక–ఆదాయ విభాగాల విస్తరణ భవిష్యత్ వినియోగాన్ని పునర్నిర్మించాయి. ఎస్ గ్రాండియర్ అభివృద్ధి చెందుతున్న మార్కెట్ డైనమిక్స్ను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది, ఇక్కడ సంపన్నులు వారి జీవనశైలిని పూర్తి చేసే వ్యక్తిగతీకరించిన సేవలను ఎక్కువగా కోరుకుంటారు. రూ. 5 లక్షల సగటు నెలవారీ బ్యాలెన్స్ అర్హత థ్రెషోల్డ్ లేదా ఛ20 లక్షల నికర రిలేషన్షిప్ విలువ తో, రుణ సంబంధాలపై అదనపు పరిశీలనతో, ఈ వివేకవంతమైన కస్టమర్ బేస్ కోసం బ్యాంకింగ్ అనుభవాన్ని మెరుగు పరిచేందుకు ఎస్ గ్రాండియర్ స్థానంలో ఉంది.

## కంటి క్యాన్సర్పై అప్రమత్తత అవసరం

- ఎల్వీపీఈఐ ఆధ్వర్యంలో ప్రతి యేటా అవగాహన కార్యక్రమాలు
- కంటి కాన్సర్ నిపుణులు డా. కావ్య ఎం బెజ్జంకి



కడప : రెటినోబ్లాస్టోమా అనే కంటి క్యాన్సర్ పట్ల పిల్లల తల్లితండ్రులు నిరంతరం అప్రమత్తగా ఉండాలని కడప ఎల్విపిఇఐ రాజశేఖర రెడ్డి ప్రాంగణంలో కంటి కాన్సర్ నిపుణులు, ప్రాంగణ అధిపతి డా కావ్య ఎం బెజ్జంకి సూచించారు. ప్రపంచ రెటినోబ్లాస్టోమా కంటి క్యాన్సర్ అవగాహన వారోత్సవం సందర్భంగా శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ (ఎల్వీపీఈఐ) ఆధ్వర్యంలో ప్రతి ఏటా పలు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. రెటినోబ్లాస్టోమా అనే కంటి క్యాన్సర్ కు సంబంధించి అవగాహన కల్పించుటకు గత రెండు సంవత్సరాలుగా ప్రతి ఏడాది వైట్థాన్ పేరిట పరుగు/నడక (రన్నింగ్/వాక్) కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కంటి క్యాన్సర్ అత్యంత ఖరీదుతో దీర్ఘకాలం నిర్వర్తించవలసిన చికిత్స అన్నారు. సాధారణంగా రెటినోబ్లాస్టోమా అనే కంటి క్యాన్సర్ 3 సంవత్సరాల లోపు వయసున్న పిల్లలను ఎక్కువగా ప్రభావితం చేస్తుందనీ, ఈ వ్యాధిని సకాలంలో గుర్తించుటలో జాప్యం సరియైన చికిత్స అందకపోవటం వలన చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. రెటినోబ్లాస్టోమాను ముందుగానే గుర్తించి, చికిత్స చేస్తే, పిల్లల జీవితం, కాంతిని దృష్టిని కాపాడవచ్చుననీ తెలిపారు. బిడ్డ కంటిలో తెల్లని ప్రతిబింబం కంటి కాన్సరుకు ఒక సూచన కావచ్చు అని అలా కనిపిస్తే కంటి నిపుణుడిని వెంటనే సంప్రదించాలని చెప్పారు. ప్రపంచంలో వార్షికంగా పిల్లల కంటి కాన్సరు కేసులలో 20–25 శాతం (1500 కొత్త కేసులు) భారతదేశంలోనే ఉన్నాయన్నారు. కణితిని త్వరితంగా గుర్తించి, చికిత్స చేస్తే రెటినోబ్లాస్టోమాను నయం చేయవచ్చునని, తద్వారా ప్రాణాన్ని, కంటిని, బిడ్డ చూపును రక్షించవచ్చునని తెలిపారు.

## డెడికేషన్, డిటర్మినేషన్ డిసిప్లిన్తో 3 డి విధానం



హైపర్టెన్షన్, లేదా అధిక రక్తపోటు అనేది 130/80 ఎంఎం హెచ్జి లేదా అంతకంటే ఎక్కువ రీడింగ్ల వద్ద స్థిరంగా పెరిగిన రక్తపోటు స్థాయిల ద్వారా వర్గీకరించబడిన తీవ్రమైన వైద్య పరిస్థితి. చికిత్స చేయకుండా వదిలేస్తే, హైపర్టెన్షన్ గుండెపోటులు, స్ట్రోకులు మరియు ఇతర తీవ్రమైన హృదయ సంబంధ సమస్యలతో సహా వివిధ ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని గణనీయంగా పెంచుతుంది. అదనంగా, హైపర్టెన్షన్ ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్, పెరిఫెరల్ వాస్కులర్ డిసీజెస్, హార్ట్ ఫెయిల్యూర్ మరియు బృహద్ధమని అనూరిజమ్స్ వంటి పరిస్థితుల ప్రమాదాన్ని పెంచుతుంది. హైపర్టెన్షన్ యొక్క సమర్థవంతమైన నిర్వహణ మరియు చికిత్స మొత్తం ఆరోగ్యానికి మరియు ప్రాణాంతక పరిస్థితుల యొక్క సంబంధిత ప్రమాదాలను తగ్గించడానికి చాలా కీలకం. ఈ విషయంపై , డాక్టర్ రమేష్ గూడపాటి, కార్డియాలజీ చీఫ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్, స్టార్ హాస్పిటల్స్, మాట్లాడుతూ రక్తపోటు అనేది ప్రబలంగా ఉన్న తీవ్రమైన పరిస్థితి, దీనిని జీవనశైలి మార్పులు మరియు తగిన మందుల ద్వారా సమర్థవంతంగా నిర్వహించవచ్చు లేదా నిరోధించవచ్చు. అధిక రక్తపోటును సమర్థవంతంగా నిర్వహించడానికి డెడికేషన్, డిటర్మినేషన్ మరియు డిసిప్లిన్తో కూడిన 3డి విధానాన్ని అవలంబించడం చాలా అవసరం. డెడికేషన్ విషయానికి వస్తే, సుదీర్ఘ పోరాటంలో ఉండటానికి మనస్తత్వం మరియు ప్రేరణ చాలా ముఖ్యమైనవి. రక్తపోటు ఉన్న వ్యక్తి ఇంట్లో రక్తపోటును క్రమం తప్పకుండా తనిఖీ చేయడం మరియు మందులు తీసుకోవడం వంటి విషయాల యొక్క సుదీర్ఘ జాబితా పట్ల డెడికేటెడ్గా ఉండటానికి ఆ దిశగా చక్కని మైండ్సెట్ మరియు మోటివేషన్ కలిగి ఉండాలన్నారు. అధిక రక్తపోటు ఉన్న వ్యక్తులు తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు మరియు తక్కువ కొవ్వు పాల ఉత్పత్తులతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి, అదే సమయంలో సంతృప్త కొవ్వులు మరియు కొలెస్ట్రాల్ వినియోగాన్ని పరిమితం చేయడం ద్వారా, రక్తపోటు స్థాయిలను అదనంగా ఆహారంలో పండ్లు మరియు కూరగాయలు వంటి పొటాషియం అధికంగా ఉండే ఆహారాన్ని చేర్చడం వల్ల రక్తపోటుపై సోడియం ప్రభావాలను ఎదుర్కోవచ్చు. పొటాషియంను సప్లిమెంట్ల కంటే సహజ వనరుల నుండి పొందడం మంచిది అని వివరించారు.

## అడ్వాన్స్డ్ వెల్నెస్ సెంటర్ను ప్రారంభించిన వీఎల్ సీసీ



వెల్నెస్ అండ్ బ్యూటీ ఇండస్ట్రీలో అగ్రగామిగా ఉన్న వీఎల్సీసీ శాశ్వత కొవ్వు తగ్గింపు కోసం విప్లవాత్మక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక యాంటీ ఏజింగ్ స్కిన్ లేజర్ చికిత్సలు, కండరాల టోనింగ్, బిల్డింగ్ కోసం అధునాతన యంత్రాలతో హిమాయత్ నగర్లో తన తాజా కేంద్రాన్ని గ్రాండ్గా ప్రారంభించినట్లు ప్రకటించింది.హిమాయత్ నగర్ లోని లిబర్టీ మెయిన్ రోడ్ లో 3వ అంతస్తులో ఉన్న ఈ సెంటర్ సమగ్ర వెల్ నెస్ సొల్యూషన్స్, కూల్ స్కల్ప్ట్, కూల్ ట్రిమ్, ఎం టోన్ మరియు ఇతర స్వా ఎజనాత్మక కొవ్వు నష్ట పరిష్కారాలను పరిచయం చేయడం పట్ల వివిఎల్ సిసి యొక్క నిబద్ధతను హైలైట్ చేస్తుంది. ఈ అత్యాధునిక సాంకేతికతలు క్లయింట్లకు తాజా మరియు అత్యంత ప్రభావవంతమైన శరీర శిల్ప చికిత్సలను అందించడంలో విఎల్సిసి యొక్క అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయి.శరీర సౌందర్యంతో పాటు, విఎల్సిసి యొక్క హిమాయత్ కేంద్రం యాంటీ ఏజింగ్ స్కిన్ లేజర్ చికిత్సల కోసం కొత్త యంత్రాలను అందిస్తుంది, పిగ్మెంటేషన్ మరియు యాంటీ ఏజింగ్ సమస్యలను పరిష్కరిస్తుంది. నిపుణులచే నిర్వహించబడే ఈ చికిత్సలు యవ్వన చర్మాన్ని ప్రోత్సహిస్తాయి.హెయిర్ ట్రాన్స్ప్లాంట్ సేవలకు పెరుగుతున్న డిమాండ్ను తీర్చడానికి, విఎల్సిసి హిమాయత్ కేంద్రంలో సరసమైన మరియు సమర్థవంతమైన పరిష్కారాలను సగర్వంగా అందిస్తుంది. అనుభవజ్ఞులైన మరియు నైపుణ్యం కలిగిన నిపుణుల బృందం మద్దతుతో, క్లయింట్లు సహజంగా కనిపించే ఫలితాలను అందించే అధిక–నాణ్యత జుట్టు మార్పిడి విధానాల కోసం విఎల్సిసిని విశ్వసించవచ్చు.హిమాయత్ కేంద్రం క్లయింట్ సౌకర్యానికి ప్రాధాన్యత ఇస్తుంది, వెల్నెస్ ప్రయాణం అంతటా వ్యక్తిగతీకరించిన సంరక్షణ మరియు నిపుణుల సలహాలను అందించే టాప్ చర్మవ్యాధి నిపుణులతో కూడిన ప్రశాంతమైన వాతావరణాన్ని అందిస్తుంది.

## 22న ఆఫిస్ స్పేస్ సొల్యూషన్స్ లిమిటెడ్ పబ్లిక్ ఆఫర్




ముంబై : సిబిఆర్ఈ నివేదిక ప్రకారం భారతదేశంలో అతిపెద్ద ఫ్లెక్సిబుల్ వర్క్స్పేస్ సొల్యూషన్స్ కంపెనీ ఆఫిస్ స్పేస్ సొల్యూషన్స్ లిమిటెడ్ (కంపెనీ) మే 22, 2024న ఈక్విటీ షేర్ల ప్రారంభ పబ్లిక్ ఆఫర్ను ప్రారంభించాలని ప్రతిపాదించింది. . యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ అనేది బిడ్/ఆఫర్ ప్రారంభ తేదీకి ముందు ఒక పని దినం, అంటే మే 21, 2024. బిడ్/ఆఫర్ ముగింపు తేదీ మే 27, 2024న ఉంటుంది. ఆఫర్ ప్రైస్ బ్యాండ్ ప్రతి ఈక్విటీ షేరుకు రూ 364 నుండి ఈక్విటీ షేరుకు రూ 383కి నిర్ణయించబడింది. ఆ తర్వాత కనీసం 39 ఈక్విటీ షేర్లు మరియు 39 ఈక్విటీ షేర్ల గుణిజాలకు బిడ్లు వేయవచ్చు. ఆఫర్లో గరిష్టంగా రూ 1,280.00 మిలియన్ల వరకు గరిష్టంగా ఈక్విటీ షేర్ల తాజా ఇష్యూ మరియు రూ 12,295,699 ఈక్విటీ షేర్ల (ఆఫర్ చేసిన షేర్లు) అమ్మకానికి ఆఫర్ ఉంటుంది.

## బోస్చ్ నుంచి కొత్త సెమీ-ఆటోమేటిక్ వాషింగ్ మెషీన్



గృహోపకరణాల పరిశ్రమలో అంతర్జాతీయంగా అగ్రగామి అయిన బిఎస్హెచ్ హోమ్ అప్లయెన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ , భారతీయుల యొక్క దుస్తుల శుభ్రత అవసరాలను తీర్చడానికి అత్యంత ఖచ్చితత్వం తో రూపొందించబడిన , 'మేడ్–ఇన్–ఇండియా' సెమీ ఆటోమేటిక్ వాషింగ్ మెషీన్ల యొక్క సరికొత్త శ్రేణిని పరిచయం చేసింది. వినియోగదారు–కేంద్రీకృతత మరియు మేక్ ఇన్ ఇండియా యొక్క నైతికత పట్ల అచంచలమైన నిబద్ధతతో, అసమానమైన లాండ్రీ అనుభవాన్ని బోస్చ్ అందజేస్తుంది. అత్యుత్తమ ఫాబ్రిక్ కేర్ మరియు సౌకర్యాన్ని లైక్ ఏ బోస్చ్ గా అందిస్తుంది. నాణ్యత మరియు డిజైన్ పరంగా జర్మన్ ప్రమాణాలతో సరిసమానంగా తయారు చేయబడిన ఈ వాషింగ్ మెషీన్లు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విశ్వసనీయత మరియు పనితీరును నిర్ధారిస్తాయి.ఈ కొత్త సెమీ ఆటోమేటిక్ శ్రేణి పీకాక్ బ్లూ , వైన్, లిలక్, కోరల్ పింక్, టాన్జేరిన్ ఆరెంజ్, షాంపైన్ గోల్డ్ మరియు షైనింగ్ బ్లాక్ వంటి ఆకర్షణీయమైన రంగులలో వస్తుంది. ఈ వినూత్న శ్రేణి లో ప్రధాన ఆకర్షణగా ఆహ్లాదకరమైన డిజైన్ నిలుస్తుంది. మిగిలిన వాటికి భిన్నంగా వీటిని ఇది నిలువుతుంది. వినియోగదారులకు అదనపు ప్రయోజనాలను అందించడానికి, లాండ్రీ పనులను మరింత సమర్థవంతంగా చేయడానికి అవసరమైన వినియోగదారు కేంద్రీకృత ఫీచర్లతో ఇవి తీర్చిదిద్ద బడ్డాయి.

## ప్రపంచవ్యాప్తంగా రెడ్మి నోట్ 13 5జి సిరీస్ 15 మిలియన్ యూనిట్ల విక్రయాలు




స్మార్ట్ఫోన్ బ్రాండ్ షవోమీ, ప్రపంచవ్యాప్తంగా 15 మిలియన్ల రెడ్మి నోట్ 13 సిరీస్ యూనిట్ల విక్రయాలను అధిగమించి సరికొత్త మైలురాయిని నెలకొల్పింది. ఈ నేపథ్యంలో, అర్జెంటీనా ఫుట్బాల్ అసోసియేషన్ సహకారంతో సిరీస్పై భారీ ధర తగ్గింపును, భారతదేశంలోని వినియోగదారుల కోసం ప్రత్యేకమైన రెడ్మి నోట్ 13 ప్రో+ 5 వరల్డ్ ఛాంపియన్స్ ఎడిషన్ను షవోమీ ప్రకటించింది. షవోమీ మొత్తం శ్రేణిలో గతంలో ఎన్నడూ మునుపెన్నడూ చూడని ధరలను ప్రకటించింది. ఇప్పుడు, రెడ్మి నోట్ 13 సిరీస్ 5జి నికర ప్రభావవంతమైన ధర రూ.15,499 వద్ద విడుదల చేసింది. షవోమీ నోట్ సిరీస్ అందించే అత్యుత్తమ–శ్రేణి సాంకేతికతను ఆస్వాదించేందుకు మరింత ఎక్కువ మంది వినియోగదారులకు సాధికారతను కల్పించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.రెడ్మి నోట్ 13 5 ఇప్పుడు నికర ప్రభావవంతమైన ధర రూ.15,499కు 6జిబి+128జిబి, 8జిబి+256 జిబికి రూ.17,499 మరియు 12జిబి+256జిబికి రూ.19,499 ఆఫర్లతో అందుబాటులో ఉంటుంది. రెడ్మి నోట్ 13 ప్రో 5 ఇప్పుడు 8జిబి+128జిబికి రూ.21,999, రూ.23,999కి 8+256 మరియు ఆఫర్లతో కలిపి రూ.25,999కి 12జిబి+256జిబికి అందుబాటులో ఉంటుంది. రెడ్మి నోట్ 13 ప్రో+ 5 ఇప్పుడు నికర ప్రభావవంతమైన ధరలో రూ.27,999 8+256, 12+256కి రూ. 29,999 మరియు ఆఫర్లతో సహా రూ. 31,999కి 12+512కి అందుబాటులో ఉంటుంది.

## రికార్డ్ స్థాయిలో హైదరాబాద్లో ఇళ్ల అమ్మకం

రియల్ఎస్టేట్లో హైదరాబాద్ సత్తా చాటింది. గతేడాది నగరంలో ఇళ్ల అమ్మకాలు రికార్డ్ స్థాయిలో జరిగాయి. 2023లో భాగ్యనగరంలో ఇళ్ల అమ్మకాలు ఆల్టైమ్ గరిష్టాన్ని నమోదు చేసినట్లు నైట్ ఫ్రాంక్ ఇండియా తాజా నివేదికలో వెల్లడైంది. నైట్ ఫ్రాంక్ ఇండియా విడుదల చేసిన ఇండియా రియల్ ఎస్టేట్ – రెసిడెన్షియల్, ఆఫీస్ మార్కెట్ రిపోర్ట్ ప్రకారం.. 2023లో హైదరాబాద్లో చరిత్రాత్మక గరిష్ట స్థాయిలో 32,880 హౌసింగ్ యూనిట్లు అమ్ముడుపోయాయి. ఇవి అంతకుముందు ఏడాది కంటే 6 శాతం పెరిగాయి. ఇక హౌసింగ్ యూనిట్ల ప్రారంభంలోనూ కొత్త రికార్డును నెలకొల్పుతూ, నగరంలో రెసిడెన్షియల్ లాంచ్లు 2023లో 7 శాతం పెరిగి 46,985 యూనిట్లకు చేరుకున్నాయి. గృహ కొనుగోలుదారులు జీవనశైలి అప్గ్రేడ్లకు ప్రాధాన్యత ఇవ్వడం, సౌకర్యాలు అధికంగా ఉండే కమ్యూనిటీలవైపు మొగ్గు చూపడం వంటివి ఈ పెరుగుదలకు కారణాలుగా నైట్ఫ్రాంక్ ఇండియా పేర్కొంది. ఇక ఇళ్ల బలమైన డిమాండ్–సరఫరా, ఖరీదైన ఇళ్లకు కొనుగోలుదారుల ప్రాధాన్యత పెరగడం వంటి కారణాలు ఇళ్ల ధరల్లోనూ గణనీయమైన పెరుగుదలకు దారితీశాయి.

# ఉమెన్ సేఫ్టీ వింగ్, పోలీసు శాఖ సంయుక్తంగా టీ సేఫ్ యాప్

హైదరాబాద్ .. మహిళల భద్రత కోసం రాష్ట్ర పోలీసు యంత్రాంగం ఎన్నో కార్యక్రమాలు చేపడుతోంది. ఈ క్రమంలోనే ప్రయాణ సమయంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఉమెన్ సేఫ్టీ వింగ్, పోలీసు శాఖ సంయుక్తంగా టీ సేఫ్ యాప్ను రూపొందించారు. ఈ యాప్ ప్రయాణ సమయంలో ప్రతి అడుగున కనిపెడుతూ, పర్యవేక్షణ చేస్తూ ఉంటుంది.ప్రస్తుతం ఈ యాప్ ప్లే స్టోర్లో అందుబాటులో ఉంది. డౌన్లోడ్ చేసుకున్న తర్వాత, లాగిన్ అవ్వాల్సి ఉంటుంది.
లాగిన్ అవ్వగానే మానిటరింగ్, డయల్ 100 ఆప్షన్ కనిపిస్తుంది. మానిటరింగ్ నొక్కి, మనం చేరుకోవాల్సిన ప్రదేశం, ఏ వాహనంలో వెళ్తున్నామో ఎంటర్ చేయగానే పర్యవేక్షణ మొదలవుతుంది. ప్రయాణసమయంలో మహిళలకు భద్రత పరమైన ఇబ్బందులు తలెత్తుతే, డయల్ 100 కు చేస్తే పోలీసులు అలర్ట్ అవడమే కాకుండా మన లొకేషన్ ఆధారంగా సంబంధిత స్టేషన్కు మన వివరాలు వెళ్తాయి. 5 నిమిషాల్లోనే పోలీసులు స్పందించి మన నంబర్కు ఫోన్ చేసి, మనం స్పందించకపోతే నేరుగా లొకేషన్కు వచ్చేస్తారు. యాప్లోనే కాదు వెబ్సైట్లోను దీని సేవలను పొందవచ్చని ఆప్ వినియోగదారులు చెబుతున్నారు. క్యాబ్లో కానీ ఆటోల్లో కానీ రాత్రి సమయంలో తెలియని ప్రాంతాలకు వెళ్లినవుడు ఈయాప్ మహిళలకు ఎంతో ఉపయోగపడుతుంది. ప్రయాణం ప్రారంభించే ముందు వివరాలను నమోదు చేసి మానిటరింగ్ రిక్వెస్ట్ పెట్టుకుంటే చాలు, ఎలాంటి భయం లేకుండా మన గమ్యస్థానాలకు చేరుకోవచ్చు.
ఇంత వరకు మనం స్మార్ట్ ఉండే యాప్ గురించే చెబుతున్నాం. కానీ స్మార్ట్ ఫోన్ లేకున్నా, చిన్న ఫోన్ ద్వారా కూడా దీని సేవలను వినియోగించుకోవచ్చు. ప్రయాణం ప్రారంభించే ముందు 100కు డయల్ చేసి ఐవీఆర్ ద్వారా 8 నంబర్ను క్లిక్ చేసి వివరాలను తెలియజేస్తే సెల్ టవర్ ఆధారంగా లొకేషన్ను పోలీసులు గుర్తిస్తారు.
రిక్వెస్ట్ పెట్టిన తర్వాత ప్రతి 15నిమిషాలకు ఫోన్కు ఆటోమెటిక్ సేఫ్టీ మెసేజ్ వస్తుంది. దానికి నాలుగంకెల పాస్ కోడ్ పంపిస్తే మనం సురక్షితంగా ఉన్నామని పోలీసులు ధృవీకరిస్తారు. లేదంటే లొకేషన్ ఆధారంగా పోలీసులు మన చోటుకు వచ్చేస్తారు. ప్రయాణ సమయంలో వెళ్లాల్సిన దారిలో కాకుండా వేరే మార్గంలో వెళ్లినా, సరిహద్దు దాటి వెళ్లినా ఎక్కువ సేపు ఆగినా టీ సేఫ్ కంట్రోల్ రూం నుంచి మన లొకేషన్ ఆధారంగా సంబంధిత పోలీస్ స్టేషన్కు 100 డయల్ చేస్తారు. దీంతో వెంటనే పోలీసులు అప్రమత్తమై మనకు కాల్ వస్తుంది. మనం స్పందించి సురక్షితమని చెబితే సరిపోతుంది,
లేదంటే మన లొకేషన్ ఆధారంగా ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుంటారు. టీ సేఫ్ సేవలకు ప్రత్యేకంగా 790 పెట్రోలింగ్ కార్లు, 1085 బ్లూకోల్ట్స్ వెహికల్స్ను సిద్ధంగా ఉంచారు.

# మోడీ 'రామమందిరం-బుల్డోజర్' వ్యాఖ్యలు



● ఓటర్లను రెచ్చగొడుతున్నారన్న కాంగ్రెస్ ● కస్సుమన్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే
● ప్రధానిపై సత్వర చర్యలు ఈసీ తీసుకోవాలని డిమాండ్ ● మహారాష్ట్రలో 46 సీట్లు గెలుస్తామని ఏఐసిసి చీఫ్ ధీమా
● రాజ్యాంగ ప్రకారం అన్నింటినీ పరిరక్షిస్తామని స్పష్టీకరణ

ముంబై: లోక్సభ ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓటర్లను రెచ్చగొడుతున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. విపక్ష 'ఇండియా'కి ఓటు వేసి గెలిపిస్తే రామాలయంపై బుల్డోజర్ నడిపిస్తుందంటూ పదేపదే ప్రధాని చేస్తున్న వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్సీపీ-ఎస్పీ నేత శరద్ పవార్, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరేతో కలిసి ముంబైలో శనివారంనాడు నిర్వహించిన మీడియా సమావేశంలో ఖర్గే పాల్గొన్నారు.
"ఇప్పటి వరకూ మాదగ్గర బుల్డోజర్లు లేవు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్న వారిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి. ప్రధానమంత్రే స్వయంగా ఈ వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజలను రెచ్చగొడుతున్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజ్యాంగ ప్రకారం అన్నింటినీ పరిరక్షిస్తాం. మేము రాజ్యాంగాన్ని అనుసరిస్తాం" అని ఖర్గే స్పష్టం చేశారు. మహారాష్ట్రలో నిజమైన పార్టీకి బదులు బీజేపీకి మద్దతిస్తున్న వర్గాలకు ఎన్నికల కమిషన్ గుర్తులను కేటాయించడాన్ని ఆయన తప్పుపట్టారు. నయవంచన, కుట్రలతో మహారాష్ట్రలో చట్టవిరుద్ధంగా 'మహాయుతి' ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రధానమంత్రే స్వయంగా దీనికి మద్దతిచ్చారని, మహారాష్ట్రలో ర్యాలీలు కూడా తీశారని అన్నారు. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో చీలికలు తెచ్చే ప్రయత్నం చేస్తుంటారని ఆరోపించారు. నిజమైన పార్టీల నుంచి గుర్తులు లాక్కుని బీజేపీకి మద్దతిచ్చే పార్టీలకు వాటిని కేటాయించడం వంటి నిర్ణయాలన్నీ మోదీ ఆదేశాల మీదే జరుగుతున్నాయన్నారు.
మహారాష్ట్రలో 'ఇండియా' కూటమి పనితీరుపై ఖర్గే ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 48 సీట్లలో 46 సీట్లు తమ కూటమి గెలుచుకుంటుందని, ప్రజలే స్వయంగా ఈ విషయం చెబుతున్నారని అన్నారు. తమ కూటమి బీజేపీని ఓడించి గరిష్టంగా సీట్లు గెలుచుకోవడం ఖాయమని చెప్పారు. ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ మధ్య ఎన్నికల డైనమిక్స్పై అడిగిన ఒక ప్రశ్నకు ఖర్గే సమాధానమిస్తూ, ఢిల్లీలో రెండు పార్టీలు బీజేపీకి వ్యతిరేకంగా కలిసి పనిచేస్తున్నాయని, పంజాబ్లో వేర్వేరుగా పోటీలో ఉన్నాయని చెప్పారు. "ఇది ప్రజాస్వామ్యం. బీజేపీని ఓడించడానికి ఏమి చేయాలో అది చేస్తాం" అని ఖర్గే తెలిపారు. లోక్సభ ఐదో విడత ఎన్నికల్లో భాగంగా మహారాష్ట్రలోని 6 నియోజకవర్గాల్లో మే 20న పోలింగ్ జరుగనుంది. ధులే, దిండోరి, నాసిక్, కల్యాణ్, పాల్ఘర్, భివాండీ, థానే నియోజకవర్గాలు ఇందులో ఉన్నాయి.

# కేజ్రీవాల్ సహాయకుడు బిభవ్ అరెస్ట్

## స్వాతి మాలీవాల్పై దాడి కేసులో కీలక పరిణామం



దిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నివాసంలో తనపై దాడి జరిగిందంటూ ఆ పార్టీ ఎంపీ స్వాతి మాలీవాల్ చేసిన ఆరోపణలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, సీఎం వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్ ను నిందితుడిగా పేర్కొన్న సంగతి తెలిసిందే. తాజాగా అతడిని అరెస్టు చేశారు.
ఈ మధ్యాహ్నం కేజ్రీవాల్ నివాసానికి వెళ్లిన దిల్లీ పోలీసు బృందం.. బిభవ్ను అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం పోలీసు స్టేషన్కు తరలించింది. అనంతరం అరెస్టు చేసినట్లు పోలీసులు అధికారికంగా వెల్లడించారు. దీనిపై బిభవ్ తరఫు న్యాయవాది మీడియాతో మాట్లాడారు. తమకు పోలీసుల నుంచి ఎలాంటి సమాచారం రాలేదని అన్నారు. విచారణకు సహకరిస్తామని తాము ఈ-మెయిల్ చేసినట్లు తెలిపారు.
మే 13వ తేదీన సీఎం నివాసం లో జరిగిన ఈ ఘటన గురించి ఇటీవల స్వాతి పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా బిభవ్పై సంచలన ఆరోపణలు చేశారు. నెలసరి నొప్పితో బాధపడుతున్నానని చెప్పినా.. తనపై విచక్షణారహితంగా, పలుమార్లు దాడికి పాల్పడ్డారని తెలిపారు. దీంతో తాను తీవ్రంగా గాయపడ్డానని, నడవడం కూడా కష్టంగా ఉందని అన్నారు.
అయితే, ఈ ఆరోపణలను బిభవ్ ఖండించాడు. ముందస్తు అనుమతి లేకుండా స్వాతి సీఎం నివాసంలోకి దూసుకొచ్చారని, అడ్డుకున్న తనతో అమర్యాదగా ప్రవర్తించారని ఆరోపించారు. బిభవ్ కూడా ఆమెపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ పరిణామాల వేళ సీఎం నివాసం నుంచి స్వాతిని బయటకు పంపిస్తున్న వీడియోను ఆమ్ ఆద్మీ పార్టీ నేడు విడుదల చేసింది.

# తైవాన్ పార్లమెంట్లో డిష్యుం డిష్యుం

● విచక్షణ మరిచి ఎంపీల పరస్పర దాడులు ● చొక్కాలు పట్టుకుని కొట్టుకున్న తీరు
● సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతున్న దృశ్యాలు

తైపీ: పార్లమెంట్లో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య పరస్పర విమర్శలు.. ప్రభుత్వ తీరును నిరసిస్తూ విపక్షాల ఆందోళనలు తరచూ చూస్తునే ఉంటాం. ఇక సభ్యుల మధ్య వాగ్వాదం కూడా సరేసరి. అయితే అదంతా మర్యాదపూర్వకంగా ఉండాలి. అంతేగానీ, చట్టసభల హుందాను పెంచాల్సిన ప్రజాప్రతినిధులే విచక్షణ మరిచి ప్రవర్తిస్తే..! తైవాన్ పార్లమెంట్ లో అలాంటి ఘటనే చోటుచేసుకుంది. ఓ బిల్లుపై చర్చ సందర్భంగా ఎంపీలు పరస్పర దాడికి దిగారు. ఎత్తిపడేసి.. చొక్కాలు పట్టుకుని కొట్టుకున్నారు.
పార్లమెంట్లో సంస్కరణలకు సంబంధించి శుక్రవారం సభలో ఓ బిల్లును ప్రతిపాదించారు. ఈ సందర్భంగా విపక్షాలు కొన్ని డిమాండ్లు చేశాయి. ప్రభుత్వ నిర్ణయాలను సమీక్షించేందుకు ఎంపీలకు మరింత ఎక్కువ అధికారాలు ఉండాలని పట్టుబట్టాయి. పార్లమెంట్లో తప్పుడు ప్రకటనలు ఇచ్చే సభ్యులపై నేరాభియోగాలు మోపేలా బిల్లులో ప్రతిపాదనలు చేయడాన్ని వ్యతిరేకించాయి. ఈ బిల్లు ఓటింగ్కు రావడానికి ముందే ప్రజాప్రతినిధుల ఛాంబర్లో సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది.
ఆ తర్వాత పార్లమెంట్లో దీనిపై చర్చ జరుపుతుండగా సభ్యులు మరోసారి గొడవకు దిగారు. అది కాస్త తీవ్రమై ఎంపీలు ఒకరినొకరు తోసుకున్నారు. కొందరు టేబుల్స్ పైనుంచి దూకి స్పీకర్ సీటు వద్దకు వెళ్లి చొక్కాలు పట్టుకుని కొట్టుకున్నారు. మరికొందరు తోటి సభ్యులను ఎత్తిపడేసి ముష్టిఘాతాలకు పాల్పడ్డారు. ఈ బిల్లు ఆమోదం పొందకుండా ఉండాలని ఓ సభ్యుడు దస్త్రాలను దొంగలించి సభ నుంచి బయటకు పరిగెత్తారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు తైవాన్ మీడియాలో ప్రసారమయ్యాయి. ప్రస్తుతం ఈ వీడియోలు వైరల్గా మారాయి.



మరికొద్ది రోజుల్లో తైవాన్లో నూతన అధ్యక్షుడి ప్రమాణస్వీకార కార్యక్రమం జరగనున్న వేళ ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. ఈ ఏడాది జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీకి చెందిన లాయ్ చింగ్ తే అధ్యక్షుడిగా ఎన్నికైన సంగతి తెలిసిందే. సోమవారం (మే 20) ఆయన పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు.

# పోలీసుల పనితీరు భేష్..

## జమ్మలమడుగులో పరిస్థితులను సమీక్షించిన ఎస్పీ

కడప... కడప జిల్లా జమ్మలమడుగులో పరిస్థితులను ఎస్పీ సిద్ధార్థ కౌశల్ సమీక్షించారు. ఎన్నికల రోజు పోలీసుల పనితీరు భేష్ అంటూ ఆయన ప్రశంసించారు. జమ్మలమడుగులో ఎన్నికల రోజు తలెత్తిన వివాదాలను పోలీసులు చాకచక్యంగా అణిచివేశారని.. పోలీసులు ప్రాణాలకు తెగించి చాలెంజింగ్గా పరిస్థితులను అదుపు చేశారని చెప్పుకొచ్చారు. ఎన్నికల రోజు ఘర్షణలను సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన వెల్లడించారు.
కౌంటింగ్ తర్వాత కూడా జమ్మలమడుగులో కొన్ని ఘటనలు చోటు చేసుకుంటాయి అన్న సమాచారం ఉందన్నారు. వాటిపై కూడా ఇప్పటి నుంచే ప్రత్యేక దృష్టి సారించామని ఎస్పీ చెప్పారు. కౌంటింగ్ రోజు అవసరమైతే రాజకీయ నాయకులను ప్రజలను గృహనిర్బంధం చేయడానికి వెనకాడమని ఆయన హెచ్చరించారు. జూన్ 1 నుంచి 6వ తేదీ వరకు ర్యాలీలు, సభలు, సమావేశాలు నిషేధమని.. ఎన్నికల కౌంటింగ్ రోజు జమ్మలమడుగులో కర్ఫ్యూ విధించడానికి కూడా వెనకాడమని పేర్కొన్నారు. ఎన్నికల నియమాలను ఎవరు అతిక్రమించినా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ హెచ్చరించారు.

# తెలంగాణకు ప్రశ్నించే గొంతుకలు కావాలి



● పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్ రెడ్డిని గెలిపించాలి ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః హైదరాబాద్ : ఈరోజు తెలంగాణకు కావలసింది అధికార స్వరాలు కాదు.. ధిక్కార స్వరాలు.. ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఖమ్మం వరంగల్ నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ కేటీఆర్ ట్వీట్ చేశారు.బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి హన్మకొండ జిల్లాలోని ఒక మారుమూల గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. ప్రతిష్టాత్మక బిట్స్ పిలానిలో విద్యాభ్యాసం చేశారు. మేనేజ్మెంట్, ఎకనామిక్స్లో డ్యూయల్ మాస్టర్స్ డిగ్రీ పొందారు. అమెరికాలో ఏడేళ్ల పాటు పలు అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగం చేసిన రాకేష్ రెడ్డి.. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారని కేటీఆర్ తెలిపారు. అద్భుతమైన వాగ్ధాటి, పోరాట పటిమ, ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వం కలిగిన రాకేష్ రెడ్డి.. సమకాలీన రాజకీయాంశాలపై, ఆర్థిక స్థితిగతులపై ప్రముఖ వార్తా పత్రికల్లో ఆర్టికల్స్ రాయడమే కాకుండా నవశకానికి నాంది, ప్రగతి రథ చక్రాలు, ఫిస్కల్ ఫెడరలిజం, ద డాన్ ఆఫ్ న్యూ ఎరా, తెలంగాణ ఎకానమీ లాంటి పుస్తకాలను రచించారు. సివిల్స్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు ఇండియన్ ఎకానమీ, తెలంగాణ ఎకానమీపై గెస్ట్ లెక్చర్లు కూడా ఇచ్చారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే పేద విద్యార్థుల కోసం రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్ అనే ఫ్రీ కోచింగ్ యాప్ను రూపొందించి ఉచితంగా అందజేశారు. హన్మకొండలో మెగా జాబ్ మేళాలు నిర్వహించారు. టీవీ చర్చల్లో చురుగ్గా పాల్గొని, విద్యార్థి, నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యల, హక్కులపై బలంగా గళం విప్పారు అని కేటీఆర్ గుర్తు చేశారు. కరోనా మహమ్మారి సమయంలో, వరంగల్లో వరదలు వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలిచి తన వంతు సహాయాన్ని అందించారు. ఇండస్ ఫౌండేషన్ ద్వారా ఓరుగల్లులో కూచిపూడి, పేరిణి లాంటి నృత్య కళలను, పల్లె సంస్కృతులను, సాహిత్యాన్ని, మన జానపద కళారూపాలను పరిరక్షించడం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారు. కేసీఆర్ ఆశీస్సులతో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న రాకేష్ రెడ్డి.. ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి సరైన చాయిస్. యువకుడు, ఉన్నత విద్యావంతుడు, ప్రశ్నించే తత్వం, లోతైన విషయ పరిజ్ఞానం ఉన్న రాకేష్ రెడ్డిని పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే.. పట్టభద్రుల గొంతుకగా నిలుస్తారు. నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాడు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో మీ మొదటి ప్రాధాన్యత ఓటు రాకేష్ రెడ్డికే వేసి.. వారిని గెలిపించాలని కోరుతున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు.

# తెలంగాణలో 203 కొత్త ప్రభుత్వ పాఠశాలలు?



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో కొత్తగా 203 గ్రామ పంచాయతీల పరిధి లో ప్రాథమిక పాఠశాలలను నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించింది. పంచాయతీకి కనీసం ఒక ప్రభుత్వ పాఠశాల తప్పనిసరని, దానిపై నివేదిక సమర్పించాలని గతంలో సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు.
ఆ తర్వాత కొద్ది రోజులకే 257 పంచాయతీల్లో పాఠ శాలలు లేవని డీఈఓలు ప్రాథమిక నివేదిక అందజేశారు. వాటిల్లో 122 చోట్లే అవి అవసరమని పేర్కొన్నారు. దానిపై మరోసారి క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నివేదిక ఇవ్వాలని విద్యాశాఖ అధికారులను శుక్రవారం ఆదేశించింది.

# ధరణి కమిటీ సమావేశం

## ధరణి సమస్యలు పరిష్కరించాలని నిర్ణయం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ధరణి సమస్యల పరిష్కారం కోసం శనివారం మధ్యాహ్నం 12:30కి సచివాలయంలో ధరణి కమిటి సమావేశం అయ్యింది. ధరణి సమస్యల పరిష్కారానికి నిర్వహించిన డ్రైవ్ పై కమిటీ సమీక్షించింది. ధరణి డ్రైవ్ లో పరిష్కరించిన అప్లికేషన్లపై సమీక్ష నిర్వహించడంతో పాటు జూన్ నాలుగులోగా ఎట్టి పరిస్థితుల్లో ధరణి పెండింగ్ అప్లికేషన్స్ ను క్లియర్ చేయాలని అధికారులకు ఇప్పటికే సిఎం రేవంత్ టార్గెట్ ఇచ్చారు. ఈ క్రమంలోనే ధరణిలో మొత్తం 119 తప్పులలో స్పెషల్ డ్రైవ్ తర్వాత 76 తప్పులను పరిష్కరించాల్సి ఉందని ధరణి కమిటీ గుర్తించినట్లు సమాచారం. ప్రభుత్వం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ తర్వాత పరిష్కారమైన లక్ష అప్లికేషన్లతో పాటు పెండింగ్ అప్లికేషన్ లపై సమీక్ష చేసారు సిఎం. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ధరణి దరఖాస్తులు పరిష్కారం కాకపోవడంతో ధరణి పోర్టల్, కలెక్టర్ల లాగిన్లో కుప్పలు తెప్పలుగా పెండింగ్లో ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ధరణి దరఖాస్తుల పరిష్కారంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. నిపుణులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ సూచనల మేరకు ధరణి స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. 2.45 లక్షల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీటిని పరిశీలించడానికి ఆమోదించడానికి లేదా తిరస్కరించడానికి సంబంధిత నివేదికలు తయారు చేయబడ్డాయి. వీటిని త్వరలోనే పరిష్కరిస్తామని దేవాదాయ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హామీ ఇచ్చారు. మార్చి 16న లోక్సభ ఎన్నికల షెడ్యూల్ ఉండడంతో ధరణి దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించేందుకు కలెక్టర్లు చర్యలు తీసుకోవడం మానేశారు. ఈ క్రమంలో శనివారం కమిటీ సమావేశం కానుంది. జూన్ 4లోగా ధరణిలో సమస్యలు పరిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకున్న కమిటీ.. ఆ తర్వాత ధరణి పోర్టల్ వల్ల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కమిటీకి స్పష్టం చేసింది. తప్పులను సరిదిద్దే పనిలో కమిటీ నిమగ్నమైంది
మరోవైపు హై లోక్సభ ఎన్నికలు ముగియడంతో తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రాజెక్టులపై దృష్టి సారించింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజిల మరమత్తులపై ఫోకస్ పెట్టింది. ఈరోజు సచివాలయంలో



కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజిల మరమత్తులపై సీఎం రేవంత్ రెడ్డి కీలక సమీక్షా సమావేశం నిర్వహించింది. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శులు పాల్గొన్న ఈ సమావేశంలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజిలకు చేపట్టాల్సిన మరమత్తులపై కీలక చర్చ నిర్వహించారు. ఇవాళ్టి సమావేశంలో మరమత్తులకు సీఎం రేవంత్ రెడ్డి ఆమోద ముద్ర వేసినట్టు సమాచారం. ప్రభుత్వం చంద్రశేఖర్ అయ్యర్ అధ్వర్యంలో నియమించిన ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటి ఇప్పటికే నివేదిక ఇచ్చింది. వర్షాకాలం ప్రారంభానికి ముందే అత్యవసరంగా మరమత్తులు చేపట్టాలని నిర్ణయించింది. దాదావు 100 కోట్ల రూపాయల నిధులు ఖర్చు అవుతాయని అంచనా వేస్తున్నారు.

# తెలంగాణ ఈఏపీసెట్ ఫలితాలు విడుదల



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఈఏపీ సెట్ ఫలితాలు ఇవాళ విడుదల య్యాయి. ఉదయం 11 గంటలకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి జేఎన్టీ యూహెచ్ లో ఫలితాలను విడుదల చేశారు. ఇప్పటికే ప్రిలిమినరీ కీ, రెస్పాన్స్ షీట్, అభ్యంతరాల ప్రక్రియ పూర్తయింది.
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఇంజనీ రింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కళాశాలల్లో ప్రవేశానికి ప్రతి ఏటా టి ఎస్, ఈ ఏ పి సి ఈ టి పరీక్ష నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. నీట్ రాకముందు ఇదే పరీక్షను ఎంసెట్గా అభివర్ణించేవారు. ఇప్పుడు మెడికల్ లేకపోవడంతో ఈఏపీసెట్గా పిలుస్తు న్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏ పి సి ఈ టి 2024 పరీక్షలు మే 9వ తేదీ నుంచి మే 11వ తేదీ వరకూ జరిగాయి. మొత్తం 10 లక్షల 449 మంది హాజరు కాగా అందులో ఇంజనీరింగ్ పరీక్షకు 2,54,814 మంది హాజరయ్యారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల, వరి ధాన్యం కొనుగోళ్లపై కీలక ఆదేశాలు జారీ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద చేపట్టిన పనుల పురోగతి, వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన అంశాలపై సీఎస్ శాంతి కుమారి సమీక్షించారు. దాంతో పాటు రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం పనులు వేగవంతం చేసి పూర్తి చేస్తున్నందుకు జిల్లా కలెక్టర్లను సీఎస్ శాంతి కుమారి అభినందించారు. వేసవి సెలవుల తరువాత పాఠశాలలు పునఃప్రారంభ మయ్యే తేదీ జూన్ 12 లోగా వాటిని పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం వ్యాప్తంగా తెరిచే రోజున ప్రతి విద్యార్థికి నోట్బుక్కు, పాఠ్యపుస్త కాలు, ఒక జత స్కూల్ యూనిఫాం అందేలా తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్లను ఆదేశించారు. చిన్నపాటి మరమ్మతు పనులు, విద్యుద్దీకరణ, మరుగుదొడ్లు, తాగునీరు, ఫర్నీచర్ పనులు నాణ్యత గా జరిగేలా పర్యవేక్షించా లని అధికారులను ఆమె ఆదేశించారు.

# తెలంగాణలో జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి

## కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

హైదరాబాద్ ... మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. వరంగల్లో ఇవాళ ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా భారతదేశాన్ని మోడీ నిలిపారన్నారు. 400 సీట్లు ఎన్డిఏ కు వచ్చే వాతావరణం ఉందని, మంచి మెజార్టీతో ఎంపీగా ఆరూరి రమేష్ గెలవబోతున్నారని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణలో కూడా బీజేపీ బలపడాల్సిన అవసరం ఉందని, తెలంగాణలో జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి అని కిషన్ రెడ్డి అన్నారు. హామీలు నెరవేర్చలేని ప్రభుత్వంగా తెలంగాణ ప్రభుత్వం ఉందని, బ్యాంకుల నుండి అప్పులు తీసుకోని రుణ మాఫీకీ కాంగ్రెస్ ప్లాన్ చేస్తుందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం తెలంగాణను కాంగ్రెస్-బీఆర్ఎస్ దగా చేస్తున్నాయని, తెలంగాణ ఆర్థిక పరిస్థితి ఆగమ్యగోచరంగా మారే పరిస్థితులు ఉన్నాయని ఆయ పేర్కొన్నారు. భవిష్యత్తు లో తెలంగాణ ను రక్షించుకునే భాద్యత బీజేపీ తీసుకుంటుందని, బీజేపీ అభ్యర్థి ప్రేమెందర్ రెడ్డికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు కిషన్ రెడ్డి.
అంతేకాకుండా..బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి క్యూ కడుతున్నారు. తెలంగాణ భవన్ బాగాలేదని ఎమ్మెల్యేలను గాంధీభవన్ కు పంపించి ఏ మొఖం పెట్టుకొని ఓటు అడుగుతున్నారు. బీఆర్ఎస్-



కాంగ్రెస్ రెండు ఒక్కటేరెండు పార్టీల డిఎన్ఏఒక్కటే. బీఆర్ఎస్- కాంగ్రెస్ ప్రజల కోసం రాజకీయాల్లోకి రాలేదు..స్వంత ప్రయోజనాల కోసం రాజకీయాల్లోకి వచ్చారు. నా మీద పోటీ చేసిన దానం నాగేందర్ ప్రస్తుతం బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే. కానీ ఇప్పుడు పోటీ చేసింది కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా.. చేతి గుర్తుపై పోటీ చేశారు. దానం నాగేందర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్యాలి. పార్టీ ఫిరాయింపులపై,ఆర్థిక పరిస్థితి పై మేదావులు ఆలోచన చెయ్యాలి. తెలంగాణ సమాజం బీజేపీ కీ అండగా ఉండాల్సిన అవసరం ఉంది. బీజేపీ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయదు అని కిషన్ రెడ్డి అన్నారు.

# జూన్ 8న చేప ప్రసాదం పంపిణీకి

# ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు

తెలంగాణ, బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్లో జూన్ 8 నుంచి చేప ప్రసాదం పంపిణీ జరగనుంది. దీనికి సంబంధించిన కీలక ప్రకటన ప్రసాదం పంపిణీదారు బత్తిన ఫ్యామిలీ చేసింది. ప్రతి సంవత్సరం మృగశిర కార్తె రోజు ఇచ్చే చేప ప్రసాదం ఇచ్చేందుకు ఈ ఏడాది కూడా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. జూన్ 8న ప్రసాదం పంపిణీ చేయనున్నట్టు ప్రకటించారు. ఈ ప్రసాదం తింటే ఆస్తమా తగ్గుతుందని వేల మంది ప్రజలు నమ్ముతున్నారు. అందుకే ఈ ప్రసాదం ఎప్పుడెప్పుడు ఇస్తారా అని ఎదురు చూసే వాళ్ల సంఖ్య వేలల్లో ఉంటుంది.

# తెలంగాణ తిరుపతిగా యాదాద్రి

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన యాదాద్రి పుణ్యక్షేత్రంలో రోజు రోజుకి భక్తుల సంఖ్య పెరుగుతోంది. గత ప్రభుత్వం యాదాద్రి లక్ష్మీనరసింహుడి ఆలయాన్ని పునర్నిర్మించగా అప్పట్నుంచి రోజూ వేల సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో తిరుపతి తర్వాత అత్యధికంగా భక్తులు దర్శించే పుణ్యక్షేత్రం యాదాద్రి. ఈ మేరకు ఆలయ అధికారులు కూడా భక్తుల సౌకర్యార్థం అనేక ఏర్పాట్లు చేస్తున్నారు.

# మేడిగడ్డ పనులు షురూ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మేడిగడ్డ ప్రాజెక్టు రక్షణ పనులు ప్రారంభమయ్యా యి. వర్షాకాలంలో బరాజ్ వద్ద చేపట్టాల్సిన రక్షణ చర్యలపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణుల కమిటీ చేసిన సిఫారసుల మేరకు ఎల్ అండ్ టీ పనులను ప్రారంభించింది. వరద ప్రవాహాలకు అడ్డం కులు లేకుండా చూడాలని, గేట్లను తెరిచి ఉంచాలని, ప్రవాహానికి ఆటంకం కలిగించే ఇసుకమేటలు, రాళ్లను తొలగించాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచించింది. డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు వెంటనే పనులను చేపట్టాలని ఎల్ అండ్ టీ సంస్థకు ఇరిగేషన్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో మేడిగడ్డ బ్లాక్-7లోని 8 గేట్లను ఎత్తివేసేందుకు పనులు ప్రారంభమయ్యాయి. 8 గేట్లలో ఒక గేటును ఇప్పటికే ఎత్తి పెట్టారు.
2 గేట్లు మినహా మిగిలిన గేట్లను సాంకేతిక ఇబ్బందులు లేకుండానే ఎత్తే అవకాశం ఉందని ఎల్ అండ్ టీ అధికారులు తెలిపారు.
పగుళ్లు ఏర్పడిన 20వ పిల్లర్, దాని పక్కన ఉన్న పిల్లర్ గేట్లను ఎత్తడంలోనే జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని వారు అభిప్రాయ పడుతున్నారు.

# తెలంగాణలో రేవంత్ మార్కు

● అధికారికంగా ఇకపై టీజీ
● సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయాలు

తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయాలు తీసుకుంటూ తన ప్రత్యేకతను చాటుకుంటుంది. ఇందులో భాగంగా తీసుకున్న మరో కీలక నిర్ణయమే తెలంగాణ వాహనాల నెంబర్ ప్లేట్ల మీద టీఎస్ కు బదులుగా టీజీగా మార్చాలను కోవడం. ఈ విషయంపై ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం గెజిట్ కూడా విడుదల చేసింది. మార్చి 15వ తేదీ నుంచే రిజిస్ట్రేషన్లు కూడా ప్రారంభించారు. అవును... తెలంగాణ రాష్ట్రంలో ఇకపై టీఎస్ అనే అక్షరాలు కనిపించవు.. ఆ స్థానంలో టీజీ వచ్చి చేరింది. తాజాగా ఇది అధికారికంగా అమలులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో.. మే 31 లోపు తెలంగాణలో ప్రభుత్వ, అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు ఈ మార్పుని గుర్తించడంతోపాటు పాటించాల్సి ఉంటుంది. తక్షణమే ఈ మార్పు అమలులోకి వస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. వాస్తవానికి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత.. సీఎం గా తన మార్కు చూపించే క్రమంలో రేవంత్ రెడ్డి తీసుకున్న కీలక నిర్ణయాల్లో ఇదీ ఒకటని చెప్పుకోవచ్చు! వాహనాల నెంబర్ ప్లేట్లపై టీఎస్ స్థానంలో టీజీ అనే అక్షరాలను తీసుకొస్తామని ఆయన గతంలోనే చెప్పారు! అయితే ఇది అన్ని ప్రభుత్వ శాఖలకు వర్తించేలా ఇప్పుడు ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. ఈ నేపథ్యంలో... టీఎస్ ఆర్టీసీ, టీఎస్పీఎస్సీ వంటి సంస్థలు కూడా ఈ మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది! ఈ కీలక మార్పు ప్రక్రియకు కేంద్రం లాంఛనంగా అనుమతి ఇవ్వడంతో.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా... వెబ్ సైట్లతో పాటు అన్ని రకాల ఎలక్ట్రానిక్ డాక్యుమెంట్లు, రిపోర్టుల్లోనూ ఇకపై టీజీ అనే పదాన్నే వినియోగించాలని సీఎస్ శాంతి కుమారి ఆదేశాలిచ్చారు.





# భూవివాదంలో మల్లారెడ్డి అరెస్ట్

● బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు ● మాజీ మంత్రి అరెస్ట్‌ను ఖండించిన బీఆర్ఎస్

తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః ప్రధానంగా బీఆరెస్ అధికారంలో ఉన్న సమయంలో తెలంగాణ రాజకీయాల్లో ఫుల్ సందడిగా కనిపించిన నేతల్లో మాజీ మంత్రి మల్లారెడ్డి ఒకరనేది తెలిసిన విషయమే. ఆ సంగతి అలా ఉంటే ఓ భూ వివాదం విషయంలో తాజాగా పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. దీంతో... ఈ విషయం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఓ భూవివాదం కేసులో మాజీ మంత్రి, బీఆరెస్స్ నేత మల్లారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో... మేడ్చల్ జిల్లా జీడిమెట్ల పరిధిలోని బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా... కోర్టు వివాదంలో ఉన్న ఓ స్థలాన్ని కొందరు ఆక్రమించుకుంటున్నారని ఆరోపిస్తూ మాజీ మంత్రి మల్లా రెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో.. ఆ స్థలం చుట్టూ వేసిన భారికెడ్లను.. మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి అనుచరులు తొలగించే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులకు సమాచారం అందడంతో వారు రంగప్రవేశం చేసి బారికేడ్లను తొలగిస్తున్న వారిని అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు మల్లారెడ్డి, రాజశేఖరరెడ్డిల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ సమయంలో మల్లారెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే... సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82లో రెండున్నర ఎకరాల భూమి తనదేనంటూ మల్లారెడ్డి వాదిస్తున్నారు. అయితే... అందులోని 1.11 ఎకరాల భూమి తమదంటూ మరో 15 మంది పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం సర్వే నెం.82 లోని స్థలంలో మాజీ మంత్రి మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డికి.. అవతలి వైపు వర్గం 15మంది మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. ఆ 15 మందిలో ఒక్కొక్కరమూ సుమారు 400 గజాల చొప్పున గతంలో కొనుగోలు చేశామని, ఈ విషయంలో కోర్టు కూడా తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని ఆ 15 మంది చెబుతున్నారు. దీంతో... స్థలంపై కోర్టు ఆర్డర్ ఉన్నందున స్థలంలో ఎలాంటి గొడవలు చేయొద్దని ఇరువర్గాలకు పోలీసులు సర్దిచెప్పారు. అయితే, మల్లారెడ్డి అనుచరులు తమను భయపెడుతున్నారని 15మంది సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మల్లారెడ్డి వెర్షన్ ఇదే..!: ఈ ఘటనపై మాట్లాడిన మల్లారెడ్డి... 14 ఏళ్ల క్రితం తన అల్లుడు, తన కొడుకులు కలిసి ఈ ప్రాపర్టీని ఓ మార్వాడి సేటు దగ్గర నుంచి కొనుగోలు చేశారని చెబుతున్నారు. గతంలో ఇక్కడ ఒక ఫ్యాక్టరీ ఉండేదని.. ఈ సమయంలో కరీంనగర్ కు చెందిన కొందరు తప్పుడు పత్రాలు సృష్టించి ఈ ల్యాండ్ తమదని అంటున్నారని.. ఈ సర్వే నెంబర్లో మొత్తం 17 ఎకరాలు ఉండగా.. అందులో తాము రెండు ఎకరాలకుపైగా కొనుగోలు చేశామని అంటున్నారు. ప్రత్యర్థివర్గం వాదన ఇది..!: ఈ ల్యాండ్ వివాదంలో ప్రత్యర్థి వర్గంకు చెందిన వారు మాట్లాడుతూ... ఈ సర్వే నెంబర్లు ఉన్న ల్యాండ్ మొత్తం తనదేనని మల్లారెడ్డి అంటున్నాడని చెబుతున్నారు. వాస్తవానికి... 82/1/88 సర్వే నెంబర్ తమదని, 82/అ నెంబర్ మల్లారెడ్డిదని.. అందులో ఎకరం 29 కుంటలు మల్లారెడ్డికి ఉందని చెబుతున్నారు. సర్వే చేస్తే ఎవరు ల్యాండ్ వాళ్లకి వస్తుంది కానీ.. మల్లారెడ్డి మాత్రం ఈ సర్వే నెంబర్లో ఉన్న మొత్తం తనదే అంటున్నారని అంటున్నారు.

## ప్రధాని మోడీ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ఫైర్



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః ఉచితంగా బస్సు సౌకర్యం ఇచ్చినంత మాత్రాన ఏదో నష్టం జరుగుతున్నట్లు ప్రధాని మోదీ మాట్లాడడం సరికాదంటూ తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. ఇలా చిన్న చిన్న అంశాలపై మాట్లాడి ప్రధాని తన స్థాయిని దిగజార్చుకోవద్దని హితవు పలికారు. మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేయడాన్ని మోదీ జీర్ణించుకోలేక పోతున్నారని మంత్రి అన్నారు. కొన్ని రాష్ట్రాలు అక్కడ ఉన్న పరిస్థితులను దృాఎష్టిలో పెట్టుకుని ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నాయన్నారు. దీనివల్ల మెట్రోకు నష్టం జరుగుతుందనడం సబబు కాదన్నారు. అసలు ఆర్టీసీలో ప్రయాణానికి.. మెట్రో ప్రయాణానికి సంబంధం లేదని పొన్నం పేర్కొన్నారు. ఇప్పటికీ కూడా మెట్రోలో బోగీలు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాని మోదీ రాజకీయ లబ్ధికి సంబంధించిన ఆలోచనగా మంత్రి తెలియజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ మహిళలకు కల్పిస్తున్న ఉచిత బస్సు సౌకర్యం విషయంలో ఎలాంటి ఇబ్బంది ఉండదని స్పష్టం చేశారు. ఇంకా కొత్త బస్సులు పెంచి పథకాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ఝలక్

● కేబినెట్ సమావేశానికి అనుమతివ్వని ఎన్నికల సంఘం
● కాంగ్రెస్ ప్రభుత్వానికి తీవ్ర నిరాశే ఎదురైంది



తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర ఎన్నికల సంఘం ఝలక్ ఇచ్చింది. గత రెండు రోజుల నుంచి కేబినెట్ సమావేశం అంటూ ఊదరగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తీవ్ర నిరాశే ఎదురైంది. ఇవాళ సాయంత్రం సీఎం రేవంత్ అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగుతుందని రెండు రోజుల క్రితం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒక వైపు లోక్సభ ఎన్నికల కోడ్, మరో వైపు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో రేవంత్ కేబినెట్ సమావేశానికి కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వలేదు. ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రభావితం చేసే అవకాశం ఉందంటూ ఎన్నికల సంఘం పేర్కొంది. ఈ నెల 27న ఖమ్మం వరంగల్ నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు పోలింగ్ జరగనుంది. జూన్ 4న లోక్సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు అనంతరం ఎన్నికల కోడ్ ముగియనుంది.

# మంత్రివర్గ విస్తరణకు మరింత ఆలస్యం

● జూన్4తో ముగియనున్న ఎన్నికల కోడ్ ● ఆ తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు
● పెరిగిపోతున్న ఆశావహులు.. కేబినెట్‌లో 6 బెర్తుల ఖాళీలు



తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: తెలంగాణలో పార్లమెంటు ఎన్నికల సందడి ముగిసింది. నిన్న మొన్నటి వరకు.. మోగిన మైకులు మూగ బోయాయి. ఇక, ఇప్పుడు సర్కారు విషయంలో సందడి మొదలైంది. మంత్రి వర్గ విస్తరణ వ్యవహారం.. ఆసక్తిగా మారింది. గత ఏడాది జరిగిన ఎన్నికల తర్వాత.. కాంగ్రెస్ కేబినెట్ ఏర్పడింది. సీఎం రేవంత్ సహా 12 మంది మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు. అయితే.. కేబినెట్లో మరో ఆరు ఖాళీలు ఉన్నాయి. వీటిని భర్తీ చేసే ప్రక్రియ ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో పార్లమెంటు ఎన్నికలు వచ్చాయి. దీంతో ఈ ఎన్నికల అనంతరం కేబినెట్ను భర్తీ చేస్తా మని.. పార్టీ నుంచి సంకేతాలు వచ్చాయి. ఈ క్రమంలో అధిష్టానం దృాఎష్టిలోపడేందుకు చాలా మంది నాయకులు ఎన్నికల వేళ చెలరేగి మరీ పనిచేశారు. వీరితోపాటు.. మరి కొందరు కాంగ్రెస్ అధిష్టానాన్ని మచ్చిక చేసుకునే పనిలో ఉన్నారు. వీరిలో సికింద్రాబాద్ నుంచి పోటీలో ఉన్న దానం నాగేందర్ కూడా ఉన్నారు. ఆయన బీఆర్ ఎస్లో గెలిచి.. కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆ వెంటనే ఎంపీగా కూడా టికెట్ దక్కించుకున్నారు. కానీ, సికింద్రాబాద్లో బీజేపీ గెలిచే అవకాశం ఉంటుందన్న అంచనాల నేపథ్యంలో ఆయన కూడా మంత్రి వర్గ రేసులో ఉన్నారు. కుల సమీకరణల్లో భాగంగా కూడా గౌడ సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు కీలక నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు.

వీరితో పాటు రంగారెడ్డి జిల్లా నుంచి రామ్మోహన్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. నిజామాబాద్ జిల్లా నుంచి సుదర్శన్ రెడ్డి పేరు గట్టిగా వినిపిస్తోంది. అదేసమయంలో బీఆర్ ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కూడా పార్టీ నుంచి మారి వచ్చేందుకు సిద్ధమేనని.. అయితే..తనకు కూడా మంత్రి పదవి కావాలని పట్టుబడుతున్నారు. ఈ విషయంపైనే ఆయన రాక ఆధారపడి ఉంటుందన్న ప్రచారం కూడా జరుగుతోంది. కేసీఆర్ను దెబ్బ కొట్టాలంటే.. మల్లారెడ్డికి మంత్రి పదవి ఇచ్చి పార్టీలో చేర్చుకుంటే బెటర్ అనే దిశగా కూడా పార్టీ చర్చిస్తున్నట్టు తెలుస్తోంది. ఇలా.. మంత్రి వర్గం విస్తరణ విషయంలో తర్జనభర్జనలు జరుగుతున్నాయి. ఇదిలావుంటే.. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో జూన్ 4 వతేదీ తర్వాతే దీనిపై నిర్ణయం తీసుకు నే అవకాశం కనిపిస్తోంది. అయితే.. ఇంతలోనే స్థానిక సంస్థలకు కూడా ఎన్నికలు రానున్నాయి. వీటన్నిం టినీ పరిగణనలోకి తీసుకుంటే.. మంత్రి వర్గ విస్తరణ మరింత జాప్యం జరిగే అవకాశం లేకపోలేదని పరిశీలకులు భావిస్తున్నారు. మంత్రి వర్గం ఎప్పుడు ఏర్పడినా.. కరీంనగర్, హైదరాబాద్లకు మాత్రం స్థానం ఉంటుందని లెక్కలు వేసుకుంటున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## కాకతీయ వర్సిటీ వీసీ రమేశ్‌పై విచారణ

● బదిలీలు, బిల్లుల చెల్లింపుల్లో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు
● విజిలెన్స్ విచారణకు ఆదేశించిన రాష్ట్ర ప్రభుత్వం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ రమేష్పై రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. నియామకాలు, బదిలీలు, బిల్లుల చెల్లింపుల్లో అక్రమాలకు పాల్పడ్డారని రమేష్పై ఆరోపణలు ఉన్నాయి. పలువురు కేయూ అధ్యాపకులు కూడా ఆయనపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో వీసీ రమేష్పై విజిలెన్స్ విచారణ జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు ప్రభుత్వానికి అందిన ఫిర్యాదులను విద్యాశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం.. విజిలెన్స్ డీజీకి పంపించారు.



# అర్థం చేసుకునేవాళ్లకి చెప్పగలం

● పార్టీ మార్పు వార్తలపై విజయశాంతి క్లారిటీ ● దక్షిణ భారత ప్రాంత ప్రజల రాజకీయ భావోద్వేగాలు ఎట్లాంటివో ఉదహరించా ● వారికి విమర్శలే పని వివరణలు ఇచ్చి ప్రయోజనం లేదన్న రాములమ్మ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భీఆర్ఎస్కు సపోర్టు చేస్తూ విజయశాంతి పెట్టిన ట్విట్తో తెలంగాణ రాజకీయ వర్గాల్లో కలకలం రేగింది. ఆమె మరోసారి పార్టీ మారబోతున్నారన్న ప్రచారం ఊపందుకుంది. అయితే ఈ వార్తలపై విజయశాంతి క్లారిటీ ఇచ్చారు. దక్షిణ భారత ప్రాంత ప్రజల రాజకీయ భావోద్వేగాలు ఎట్లాంటివో గత ఇప్పటి పరిస్థితులను ఉదహరించి, దక్షిణాది ప్రాంతీయ పార్టీల పట్ల కాంగ్రెస్ అర్థం చేసుకునే తీరు, బీజేపీ దండయాత్ర విధానం గురించి తాను అభిప్రాయం వ్యక్తం చేశానన్నారు. దానిని అవగాహన చేసుకునే తత్వం లేని కొందరు ఆ పోస్ట్ పై పార్టీ మార్పు అంటూ రాజకీయ వార్తా కథనాలు వారే రాసి వ్యాఖ్యానిస్తూ తమ తమ సొంత కల్పన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. అర్థం చేసుకునే విధానం ఉన్నవారికి చెప్పగలం కాని ఉద్దేశ్యపూర్వకంగా విమర్శ చేయడమే పని పెట్టుకున్న వాళ్లకు వివరణలు ఇచ్చి ప్రయోజనం లేదని తేల్చేశారు. విజయశాంతి పార్టీ మారుతారని ప్రచారం జరగడానికి ఆమే చేసిన ట్వీటే కారణం. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఉండదని బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి ప్రకటించారు దాన్ని ఖండిస్తూ బీఆర్ఎస్ ఎప్పటికీ ఉంటుందని ప్రకటన చేశారు. సోషల్ మీడియాలో తన అభిప్రాయం చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆమె రాజకీయ కార్యక్రమాల్లో కనిపించడం లేదు. పార్లమెంటు ఎన్నికల సమయంలోనూ కాంగ్రెస్ తరవున ప్రచారంలో పాల్గొనలేదు. అడపాదడపా తన అధికారిక ట్విట్టర్ ఖాతా ద్వారా అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే కిషన్ రెడ్డి తాజా వ్యాఖలపై ట్విట్టర్ వేదికగా స్పందించారు. దీంతో అసలు మీరు ఏ పార్టీలో ఉంది ఏ పార్టీకి సపోర్ట్ చేస్తున్నారంటూ నెట్టింట ప్రశ్నల వర్షం మొదలైంది. పార్టీ మారబోతున్నారా అంటూ నెటిజన్లు ఆమెని ప్రశ్నిస్తున్నారు. కన్ఫ్యూజన్ లేకుండా క్లారిటీ ఇవ్వండి అని కామెంట్స్ చేశారు. దానికి విజయశాంతి స్పందించారు. కాంగ్రెస్ తీరుపై ఆమె అసంతృాఎప్తిలో ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. విజయశాంతి 1998 లో భారతీయ జనతా పార్టీ ద్వారా రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 2005 లో తల్లి తెలంగాణ పార్టీ ఏర్పాటు చేశారు. 2009 లో ఆ పార్టీని అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో విలీనం చేసి, ఆమె కూడా అదే పార్టీలో చేరారు. 2009 లో మెదక్ పార్లమెంటు టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఎంపీగా ఎన్నికయ్యారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కాంగ్రెస్ లో చేరారు. మళ్లీ బీజేపీ మళ్లీ కాంగ్రెస్ ఇలా పార్టీలు మారుతూ వస్తున్నారు.

## రేవంత్ టెన్షన్‌పై జోస్యం చెప్పిన మాజీ మంత్రి డీకే అరుణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: లోక్ సభ సీట్లు తగ్గుతాయని, తగ్గితే తన సీటు కు ఎసరొస్తుందని సిఎం రేవంత్ రెడ్డి టెన్షన్ లో ఉన్నారని మాజీ మంత్రి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ బిజెపి అభ్యర్థి డీకే అరుణ అన్నారు. పార్లమెంట్ సీట్లు తగ్గుతాయని ఆ టెన్షన్ లో రైతులను రేవంత్ పట్టించుకోవడం లేదన్నారు. పాలన అనుభవం రేవంత్ కు లేదు. పరిపాలన గాడి తప్పిందన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి, ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్ లో తనను టార్గెట్ చేసి మరీ ప్రచారం చేశారు. తెలంగాణలో 10 నుంచి 12 సీట్లు గెలుస్తామని డీకే అరుణ భీమా వ్యక్తం చేశారు.

## తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచనలు

● 22న నైరుతీ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం
● అది బలపడి వాయుగుండంగా మారనుందన్న వాతావరణ శాఖ అధికారులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ కూల్ న్యూస్ చెప్పింది. ఇప్పటివరకూ ఎండ తీవ్రత, వడగాల్పులతో తీవ్ర ఇబ్బందులు పడ్డ ప్రజలకు వర్షాలతో ఉపశమనం కలగనుంది. ఈ నెల 23 వరకూ ఏపీ, తెలంగాణలో ఓ మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ నెల 22న నైరుతీ బంగాళాఖాతంపై అల్పపీడనం ఏర్పడే సూచనలు ఉన్నట్లు వెల్లడించారు. ఇది బలపడి మే 24వ తేదీ నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉందని చెప్పారు. కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా శ్రీలంక వరకూ ఉపరితల ద్రోణి ఆవరించి ఉంది. సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తున ఇది కొనసాగుతోందని పేర్కొన్నారు. దీంతో కోస్తాంధ్ర, తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వెల్లడించారు. అటు, దక్షిణ అండమాన్ సముద్రంలో నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. బంగాళాఖాతంలోని ఆగ్నేయ ప్రాంతాలపై ఆదివారం నాటికి నైరుతి రుతు పవనాలు విస్తరించనున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈదురుగాలులతో వర్షాలు నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో తుఫాను తరహా వాతావరణం ఏర్పడుతుందని, మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఏపీ, తెలంగాణలో ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన వానలు పడతాయని, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. తెలంగాణలో 30 నుంచి 34 డిగ్రీల సెల్సియస్ మధ్యలో ఉష్ణోగ్రత ఉంటుందని పేర్కొంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉత్తర తెలంగాణ మినహా మిగతా ప్రాంతమంతా తేమతో ఉంది. హైదరాబాద్ లో 52 శాతం తేమ నమోదైంది.

**హైదరాబాదులో భారీ వర్షం :** మరోవైపు, హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. నగరంలోని మియాపూర్, చందానగర్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, ప్రగతినగర్, నిజాంపేట్, మేడ్చల్, కండ్లకోయ, దుండిగల్, గండిమైసమ్మ, ఎల్బీనగర్, వనస్థలిపురం తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. హైదరాబాద్ లో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలోనూ భారీ వర్షం కురిసింది. అటు, వర్షాలు కురుస్తున్న క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## మోడీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారు



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః రాజీవ్ గాంధీ బ్రతికి ఉంటే అయోధ్యలో రామాలయ నిర్మాణం ఎప్పుడో జరిగి ఉండేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడే శిలాన్యాస్ జరిగిందని వెల్లడించారు. మోదీ వచ్చాడు కాబట్టే దేవాలయం పూర్తయిందని చెప్పడం సరికాదన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... శిలాన్యాస్ ఎప్పుడు జరిగింది? అప్పుడు ఏ ప్రభుత్వం అధికారంలో ఉంది? తెలుసుకోవాలన్నారు. కాంగ్రెస్ హయాంలోనే వీహెచ్పీ శిలాన్యాస్ చేసిందని తెలిపారు. కానీ కాంగ్రెస్ పార్టీ వస్తే రామాలయాన్ని కూల్చేస్తారని ప్రధాని మోదీ ప్రచారం చేయడం దారుణమన్నారు.

ఈ వ్యాఖ్యలతో ప్రధాని మోదీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని జీవన్ రెడ్డి విమర్శించారు. ఆయన తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయోధ్యలో రామాలయం గేట్లు తెరిపించిందే రాజీవ్ గాంధీ అని తెలిపారు. ఎన్నికల కోసం దేవుడిని వాడుకోవడం సరికాదన్నారు. మతసామరస్యానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. లౌకికవాదం అంటే ఒక మతానికి పరిమితం కాదని... అన్ని మతాలకు వర్తిస్తుందన్నారు. అన్ని మతాలతో పాటు హిందువుల మనోభావాలను గౌరవించాలన్నారు. శ్రీరామచంద్రుడి పాలనను రాజీవ్ గాంధీ ఆదర్శంగా తీసుకున్నారని తెలిపారు.

హిందువుల మనోభావాలను, సంప్రదాయాలను గౌరవించే పార్టీ కాంగ్రెస్ మాత్రమే అన్నారు. రామాలయ నిర్మాణం జరగడానికి కారణం న్యాయస్థానం తీర్పే అన్నారు. ఈరోజు మోదీ న్యాయస్థానం తీర్పుకు అనుగుణంగా ముందుకు సాగారని జీవన్ రెడ్డి అన్నారు.

## రైతుల పట్ల సానుకూల నిర్ణయాలు తీసుకోవాలి : వినోద్ కుమార్

తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే కేబినెట్ సమావేశంలో రైతుల పట్ల సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నట్లు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు. సాయంత్రం జరిగే కేబినెట్లోనైనా రైతుల గురించి మంచి నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నాం. రైతుబంధు పథకం గురించి చర్చించాలి. ప్రధానితో సహా చాలా మంది రైతుబంధు పథకాన్ని స్వాగతించారు. పీఎం కిసాన్ పథకానికి స్ఫూర్తి రైతుబంధు అని పేర్కొన్నారు. పంట కోతల తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుబంధు ఇచ్చింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు రైతు భరోసా అమలు కాలేదు. రైతుభరోసా అమలు చేసి ఎకరాకు రూ. 15 వేలు ఇవ్వాలి. రైతుల పట్ల సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నానని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

వరి పండించిన రైతులకు రూ. 500 బోనస్ ఇవ్వాలి. బోనస్ను బోగస్గా మార్చకండి. నిన్న బీఆర్ఎస్ చేసిన నిరసనలకు మంచి స్పందన వచ్చింది. బోనస్, మద్దతు ధర విషయంలో రేవంత్ రెడ్డి మాట తప్పారు. మీరు ముందే చెబితే డిపాజిట్ కూడా రాకపోవు. అకాల వర్షాలతో ధాన్యం తడిసింది. వరి ధాన్యానికి కనీస మద్దతు ధర ఇవ్వాలి. రైతుల క్వింటాల్ ధాన్యం రూ. 1800కే అమ్ముకుంటున్నారు. కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి అని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.

## తెలంగాణ మీదుగా సూరత్-చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే

దేశంలో రెండవ అతి పొడవైన ఎక్స్‌ప్రెస్‌వే



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతదేశంలో డిల్లీ-ముంబై ఎక్స్ప్రెస్వే తరువాత సూరత్-చెన్నై ఎక్స్ప్రెస్వే రెండవ అతి పొడవైన ఎక్స్ప్రెస్వేగా నిలువనున్నది. 6 వరసలతో 1,271 కిమీ దూరంతో నిర్మిస్తున్న సూరత్-చెన్నై ఎక్స్ప్రెస్వే నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ మార్గం గుజరాత్లోని రెండవ అతిపెద్ద నగరమైన సూరత్ను, తమిళనాడు రాజధాని నగరమైన చెన్నైతో కలువుతుంది. ఉమ్మడి పాలమూరు జిల్లా ఆర్థికాభివృాఎద్ధికి తోడ్పడే ఈ మార్గం కర్ణాటకలోని రాయచూరు జిల్లా నుంచి తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లా మీదుగా కర్నూలు వైపు వెలుతుంది. ఈ ఎక్స్ప్రెస్వే గుజరాత్ లోని సూరత్, మహారాష్ట్రలోని నాసిక్, అహ్మద్నగర్, బీడ్, ఉస్మానాబాద్, షోలాపూర్, కర్ణాటకలోని కలబుర్గి, యాదగిరి, రాయచూరు, ఆంధ్ర ప్రదేశ్ లోని కర్నూలు, కడప, తిరుపతి నగరాలను కలువుతుంది. ఆలాగే జోగులాంబ గద్వాల జిల్లాతో పాటు ఆరు రాష్ట్రాల్లోని 16 జిల్లాల మీదుగా ఈ మార్గం వెలుతుంది. ఈ మార్గం వల్లా సూరత్ నుంచి చెన్నై వరకు ప్రస్తుతం ఉన్న 1,570 కిమీల దూరం 1,271 కిమీల తగ్గుతుండగా ప్రయాణ సమయం 35 గంటల నుంచి 18 గంటలకు తగ్గనున్నది. నరేంద్ర మోది నేతృాఎత్వంలో బిజెపి ప్రభుత్వం చేపట్టిన పెద్ద నిర్మాణ కార్యక్రమాల్లో ఈ ఎక్స్ప్రెస్ వే ఒకటిగా నిలువనున్నది. దీని అంచనా వ్యయం రూ. 45,000 కోట్లు. ఈ పెట్టుబడి దేశంలోని రవాణా వ్యవస్థ మరింత మెరుగు పరచడంతో పాటు ఆరు రాష్ట్రాల ఆర్థికాభివృాఎద్ధికి తోడ్పడుతుంది. ఎన్ హెచ్ ఎ ఐ ఈ మార్గం పనులను డిసెంబర్ 2026 నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యాన్ని నిర్ణయించుకున్నది.




# కాయ్ రాజా కాయ్

**నరాలు తెగే ఉత్కంఠ అయినా బెట్టింగులు**

**ఏపీ ఎన్నికలపై బెట్టింగుల జోరు**

**బెట్టింగ్‌లలో చేతులు మారుతున్న కోట్లాది రూపాయలు**

**ఏపీ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారనే దానిపై ఇప్పటికే బెట్టింగ్ మొదలైపోయింది. క్రికెట్ నుంచి కబడ్డీ దాకా ప్రతిదాని పైనా బెట్టింగ్ కాసే మన బెట్టింగ్ బంగా ర్రాజులు ఏపీ ఎన్నికలపైనా కోట్ల కొద్దీ పందేలు కాస్తున్నారు. ఏపీలో బెట్టింగ్ రాయుళ్లకు పండగొచ్చింది. ఎన్నికల ఫలితాలపై ప్రజల్లో ఉన్న ఆసక్తిని సొమ్ము చేసుకుంటున్నారు. కోడిపందేలు తరహాలో ఎన్నికల ఫలితాలు, మెజార్టీపై మూడో కోణాల్లో బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నారు.1:5 రేషియోలో పందేలు కాస్తూ జేబులు నింపుకుంటున్నారు. ఏపీ ఎన్నికల్లో ఏ పార్టీ గెలుస్తుంది. ఏ అభ్యర్థికి ఎంత మెజారిటీ వస్తుందనే దాని నుంచి మొదలుకుని సీట్ల సంఖ్య వరకూ ప్రతి అంశంపైనా బుకీలు పందేలు కాస్తున్నారు. ఏపీ ఎన్నికలపై ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా పొరుగున ఉన్న తెలంగాణలోనూ బెట్టింగ్ నడుస్తోంది. ప్రధాన నేతల పనితీరు, పార్టీలకు సీట్ల లెక్కలపై పెద్దఎత్తున బెట్టింగ్‌లు జరుగుతున్నాయి. ధికారంలోకి వచ్చే పార్టీ ఏదీ? ఎన్నిసీట్లు? ఏ నియోజకవర్గంలో ఎవరు గెలుస్తారు? ఏ అభ్యర్థికి ఎంత మెజార్టీ వస్తుంది? ఇలా మూడు కోణాల్లో బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నారు బెట్టింగ్ రాయుళ్లు. సిండికేట్లుగా మారి కోట్లలో పందాలు కాస్తున్నారు. మరి ముఖ్యంగా కోడిపందేలకు పేరుగాంచిన ఉమ్మడి గోదావరి జిల్లాల్లో బెట్టింగ్ రాయుళ్లు రెచ్చిపోతున్నట్లు టాక్ వినిపిస్తోంది.**


## కూటమి విజయంపైనే...

నెల రోజుల క్రితం కూటమికి 100–110 సీట్లు అని చెప్పిన వీరంతా తాజాగా లెక్కలు పెంచేశారు. ప్రస్తుతం కూటమి దూకుడును బట్టి 120–130కు పైగా స్థానాలు వస్తాయని 1:2 చొప్పున పందేలు ప్రారంభించారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసే పార్టీపై 1:5 చొప్పున అంటే లక్షకు 5 లక్షల రూపాయలు, పులివెందులలో జగన్, కుప్పంలో చంద్రబాబు సాధించే మెజారిటీపై 1:2, వైఎస్సార్సీపీ, టీడీపీ, జనసేన, బీజేపీ సాధించే సీట్లపై 1:1 చొప్పున




చొప్పున కోట్ల రూపాయలలో పందేలు సాగుతున్నాయని భీమవరం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి తెలిపారు. ప్రభుత్వ ఏర్పాటు, వచ్చే సీట్లు, ఆయా అభ్యర్థుల గెలుపు, వారి మెజారిటీలపై భారీగా బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలుస్తోంది. సర్వేల ఆధారంగా పార్టీల గెలుపుపై పందేలు కాస్తున్న పరిస్థితి. నేషనల్ మీడియా ద్వారా వచ్చిన 11 సర్వేల తరువాత పందేల్లో దూకుడు పెరిగింది. కూటమి విజయంపై జోరుగా పందేలు వేస్తున్నారు పందెం రాయుళ్లు. కూటమికి 120 నుంచి 130 వస్తాయంటూ పందేలు వేస్తున్న పరిస్థితి. 1:10 రేషియోలో బెట్టింగ్ నడుస్తోంది. గోదావరి జిల్లాలు క్లీన్ స్వీప్ అంటూ కూటమి తరువున ఎక్కువ మొత్తంలో బెట్టింగ్‌లు కాస్తున్నట్లు సమాచారం. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉమ్మడి ప్రచారం తరువాత మారిన పరిస్థితుల ఆధారంగా బెట్టింగులు పెరిగాయి. కూటమి గెలుపుపైనే ఉత్సాహంగా బెట్టింగ్ రాయుళ్లు పందేలు కాస్తున్నట్లు తెలియవచ్చింది. కాన్ఫిడెంట్‌గా కూటమి గెలుపుపై పందాలు కాస్తుండటంతో వైసీపీ మద్దతు దారులు పునరాలోచనలో ఉన్నట్లు సమాచారం.


## ప్రాధాన్యత అధినేతలకే



ఏపీ ఎన్నికలకు సంబంధించి ముఖ్యంగా పులివెందుల, పిఠాపురం, కుప్పం వంటి నియోజకవర్గాలపై భారీగా బెట్టింగ్ నడుస్తున్నట్లు టాక్. పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బరిలో ఉన్నారు. అలాగే పులివెందుల నుంచి వైఎస్ జగన్, కుప్పం నుంచి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోటీచేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ నియోజకవర్గాలపై బుకీలు ప్రత్యేక దృష్టిసారించారు. ఈ నియోజకవర్గాలలో మెజారిటీపై బెట్టింగ్ భారీగా నడుస్తున్నట్లు సమాచారం. లక్ష నుంచి 50 లక్షల వరకూ పందేలు కాస్తున్నట్లు టాక్. నారా లోకేష్ పోటీచేస్తున్న మంగళగిరిపైనా భారీగా పందేలు జరుగుతున్నాయి. కోస్తాంధ్ర ప్రాంతంలోనే సుమారుగా రూ.15000కోట్ల వరకూ బెట్టింగ్ జరిగినట్లు అంచనా. దిశ, వెబ్ డెస్క్: ఏపీలో మే 13న ఎన్నికల పోలింగ్ జరిగింది. జూన్ 4న ఫలితాలు విడుదలకానున్నాయి. అయితే గెలుపోటములపై భారీగా బెట్టింగులు జరుగుతున్నాయి. ప్రధానంగా పిఠాపురం, మంగళగిరి, కుప్పంలో కాయ్ రాజా కాయ్ అంటూ బెట్టింగులు కడుతున్నారు. మరీ ముఖ్యంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ పోటీ చేసిన పిఠాపురం నియోజకవర్గంపైనే రూ. 500 కోట్లకు పైగానే బెట్టింగులు నడుస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. పిఠాపురం అసెంబ్లీతో పాటు పార్లమెంట్కు సైతం బెట్టింగులు పెట్టినట్లు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వేల కోట్లు బెట్టింగులు జరుగుతున్నాయని పొలిటికల్ సర్కిల్స్‌లో జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతో ఎన్నికల రిజల్ట్స్ కోసం తీవ్ర ఉత్కంఠగా ప్రతి ఒక్కరూ ఎదురు చూస్తున్నారు.




## వెనక్కి తగ్గుతున్న వైఎస్సార్సీపీ మద్దతుదారులు



3 రోజుల వ్యవధిలోనే వాతావరణం తారుమారైంది. కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో తమ పార్టీ గెలవకపోతే పొలాలు రాసిస్తామంటూ సవాల్ విసిరిన వైఎస్సార్సీపీ నేతలు ఇప్పుడు ముఖం చాటేస్తున్నారు. ఇప్పటికే మధ్యవర్తుల వద్ద డబ్బు ఉంచినవారు, కమీషన్ తీసుకొని తిరిగి సొమ్ము ఇవ్వమంటూ కాళ్లబేరానికి వస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి కృాఎష్ణా జిల్లాలోని ఒక నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ అభ్యర్థి తరవున తొలుత మొగ్గు చూపిన నేతలు ప్రస్తుతం సైలెంట్ అయిపోయారు. గుడివాడలో 1:10 అంటూ చెప్పిన అధికార పార్టీ నాయకుడు రెండు రోజుల నుంచి ఫోన్ స్విచ్ఛాఫ్ చేసినట్టు ప్రచారం సాగుతోంది. కాకినాడలో వైఎస్సార్సీపీ అభ్యర్థి మెజారిటీపై తొలుత 25 లక్షల రూపాయలు పందెం అంటూ వచ్చిన ఒక వ్యాపారి ప్రస్తుతం 5 లక్షల రూపాయలతో సరిపెట్టారు.

## ఉండి నియోజకవర్గంపై భారీ బెట్టింగ్





ఆంధ్రప్రదేశ్‌లోనే మరొకరు లేనివిధంగా ఉండి నియోజకవర్గం గెలుపు ఓటమిలపై భారీ బెట్టింగులు కొనసాగుతున్నాయి. ఇక ఈసారి ఉండి నియోజకవర్గం అన్ని రకాలుగా హాట్ సీటు గా మారింది. ఉండి నుంచి టీడీపీ అభ్యర్థిగా ఈసారి రఘురామ కృష్ణంరాజు పోటీ చేస్తుండటంతో హైప్ క్రియేట్ అయింది. టీడీపీ రెబల్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు (కలవపూడి శివ), వైసీపీ అభ్యర్థి పివియల్ నరసింహరాజు బరిలో ఉండటంతో ఇక్కడ త్రిముఖ పోటీ నెలకొంది. దీంతో ఉండిలో ఆసక్తికరమైన బెట్టింగ్ జరుగుతుంది. మరీ ముఖ్యంగా ఇండిపెండెంట్ శివరామరాజుపై పందేలు భారీగా వేస్తున్నట్లు సమాచారం నర్సాపురం ఎంపీ అభ్యర్థి శ్రీనివాస వర్మ, వైసీపీ క్యాండిడేట్ ఉమా బాల గెలుపోటములపైన భారీగా బెట్టింగ్ కాస్తున్నారని తెలుస్తోంది అటు దెందులూరు అభ్యర్థుల మెజార్టీలపైన కూడా బెట్టింగ్ రాయుళ్లు పందేలు వేస్తున్నారని పేర్కొంటున్నారు.

## ప్రభుత్వం ఎవరిది?

ఎవరు గెలుస్తారు అనే చర్చ ప్రారంభమై పందెం అంటే పందెమా అనే దాకా ఇద్దరు మిత్రుల మధ్య చర్చలు సాగుతున్నాయి. అక్కడా ఇక్కడా అనే తేడా లేదు. ఎక్కడైనా ఇంతే. ప్రభుత్వం ఏర్పాటు చేసే పార్టీపై 1:5 చొప్పున అంటే లక్షకు 5 లక్షల రూపాయలు బెట్టింగ్ పెడుతున్నారని రాష్ట్ర వ్యాప్తంగా టాక్ వినిపిస్తోంది. చోటా నేతలు, కొందరు వ్యాపారులు మధ్యవర్తుల అవతారమెత్తారని సమాచారం.. ఒకటి నుంచి 5 శాతం కమీషన్ డిమాండ్ చేస్తున్నట్లు చర్చ జరుగుతోంది.. సినీ, రాజకీయ, వ్యాపార రంగాల వారితోపాటు ప్రైవేటు ఉద్యోగులు, యువకులు, చిరువ్యాపారులు 50 వేల నుంచి కోటి రూపాయల వరకు పందెం కాస్తున్నట్లు చెబుతున్నారు.. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటయ్యే ప్రభుత్వంపైనే ఎక్కువగా పందాలు జరుగుతున్నాయని పేర్కొంటున్నారు.

## ఉమ్మడి గోదావరి జిల్లాల్లో

కోడిపందేలకు వాసికెక్కిన ఉమ్మడి గోదావరి జిల్లాల్లో లక్ష రూపాయలకు లక్షన్నర, లక్షకు 5 లక్షల రూపాయలు కాయ్ రాజా కాయ్ అంటున్నారు. చోటా నాయకులు, కొందరు వ్యాపారులు మధ్యవర్తుల అవతారమెత్తారు. ఎవరు గెలిచినా తమకు 1 నుంచి 5 శాతం కమీషన్ ఇవ్వాలంటూ మాట్లాడుకుంటున్నారు. సినీ, రాజకీయ, వ్యాపార రంగాల వారితోపాటు ప్రైవేటు ఉద్యోగులు, యువకులు, చిరువ్యాపారులు 50 వేల నుంచి కోటి రూపాయల వరకు పందేలు కాస్తున్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటయ్యే ప్రభుత్వంపై కూడా భారీగా పందేలు జరుగుతున్నాయి.

## అన్నీ చరవాణిల ద్వారానే

గ్రామాలు, పట్టణాల్లో బెట్టింగ్ ల వాట్సాప్, చరవాణిల ద్వారానే ఎక్కువగా సాగిస్తున్నట్లు సమాచారం. కొందరు దీన్ని వ్యాపారంగా తీసుకుని కమీషన్లు దోచుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాల్లో ఎన్ని స్థానాలకు ఏ పార్టికీ వస్తాయి? ఏ నియోజకవర్గంలో ఏ అభ్యర్థి ఎన్ని ఓట్ల మేజార్టీతో గెలుస్తారు..? రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి ఏ పార్టీ రాబోతుంది? సీఎం ఎవరు? అన్నదానిపై జోరుగా బెట్టింగ్‌లు కాస్తున్నారు.

## కడప లోక్‌సభపై కూడా

మరోవైపు కడప లోక్ సభ నియోజకవర్గం మీద కూడా భారీగా పందేలు నడుస్తున్నాయి. కడప ఎన్నికల్లో వైసీపీ తరుపున వైఎస్ అవినాష్ రెడ్డి పోటీచేస్తుండగా.. కాంగ్రెస్ తరఫున అతని సోదరి వైఎస్ షర్మిల బరిలో ఉన్నారు. వైఎస్ వారసుల మధ్య పోటీ జరుగుతూ ఉండటంతో ఈ నియోజకవర్గంపైనా సర్వత్రా ఆసక్తి నెలకొంది. అలాగే కేశినేని బ్రదర్స్ మధ్య పోరుసాగుతున్న విజయవాడ లోక్‌సభ సీటుపైనా పందేలు జోరుగా సాగుతున్నాయి. కేశినేని నాని వైసీపీ తరుపున, కేశినేని చిన్ని టీడీపీ నుంచి పోటీచేస్తున్నారు.

## చాయ్ అడ్డాలే కేంద్రంగా బెట్టింగ్‌లు

ప్రధాన పార్టీలకు చెందిన ద్వితీయశ్రేణి నాయకులు కొందరు జోరుగా పందాలు కాస్తున్నట్లు తెలుస్తోంది.

కొన్ని ప్రాంతాల్లో చాయ్ అడ్డాలే కేంద్రంగా ఈ బెట్టింగ్‌లు కాస్తున్నారు. కౌంటింగ్‌కు ద్వితీయశ్రేణి నాయకులు కొందరు జోరుగా బెట్టింగ్‌లు కాస్తున్నట్లు సమాచారం.

మరో పదిహేను రోజుల పాటు గడువు ఉండటంతో ఈ బెట్టింగ్‌లకు పాల్పడే వారి సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది.



విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో 9391618181



## ఆ క్షణంలో నా గుండె బద్దలైంది

అంతర్జాతీయ క్రికెట్ తో పాటు ఐపీఎల్లోనూ స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి ఎన్నో ఘనతలు సాధించాడు. అయితే కెరీర్ పరంగా ఇన్ని రికార్డులు, ప్రశంసలు అందుకున్నప్పటికీ రెండు సందర్భాల్లో తన హృదయం బద్దలైందని తాజాగా ఓ ఇంటర్వ్యూలో రన్మెషీన్ వెల్లడించాడు. ప్రస్తుతం ఐపీఎల్ 17వ సీజన్లో బిజీగా ఉన్న విరాట్.. ఇటీవల జియో సినిమా ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఈ ఇంటర్వ్యూలో 2016లో జరిగిన ఐపీఎల్, టీ20 వరల్డ్కప్ టోర్నీల్లో తన హృదయం పగిలిందని చెప్పుకొచ్చాడు.
ఈ ఇంటర్వ్యూలో విరాట్ మాట్లాడుతూ.. నా జీవితంలో 2016లో రెండుసార్లు హృదయం బద్దలైంది. ఒకటి టీ20 వరల్డ్ కప్ కాగా, మరొకటి అదే ఏడాది జరిగిన ఐపీఎల్ ఫైనల్. ఈ రెండింట్లో పరాజయం పాలుకావడం నన్ను ఎంతో కుంగదీశాయి. టీమిండియాకు ప్రపంచకప్ అందించగలను అని అనుకున్నా అది నెరవేరలేదు. ఆ ఓటమి నుంచి కోలుకోవడానికి కొన్ని రోజులు పట్టింది అని కోహ్లి తెలిపాడు.కాగా, 2016 టీ20 ప్రపంచకప్లో భారత జట్టు సెమీ ఫైనల్స్ వరకు వెళ్లింది. సెమీస్ లో కరేబియన్ జట్టుతో తలపడిన భారత్ ఏకంగా 7 వికెట్ల తేడాతో ఓడిపోయింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా 192 పరుగుల భారీ స్కోర్ చేసింది. అయినా విండీస్ ఈ భారీ టార్గెట్ను సునాయాసంగా ఛేదించింది. ఈ మ్యాచ్ లో కోహ్లి అజేయంగా 89 రన్స్ కొట్టాడు. ఓవరాల్ గా ఈ టోర్నీలో రన్ మెషీన్ బ్యాట్ నుంచి 273 పరుగులు వచ్చాయి.ఇక అదే ఏడాది రెండు నెలల తర్వాత ఐపీఎల్లో బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్ (ఆర్సీబీ) ఫైనల్ కు చేరింది. ఫైనల్లో సన్రైజర్స్ చేతిలో ఓడింది. హైదరాబాద్ నిర్దేశించిన 209 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ఆర్సీబీ 10.2 ఓవర్లకు 114-0తో పటిష్ఠ స్థితిలో ఉంది. కానీ, తర్వాత వెంటవెంటనే వికెట్లు పారేసుకుని ఐపీఎల్ టైటిల్ చేజార్చుకుంది. ఈ సీజన్లో విరాట్ ఏకంగా 973 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్నాడు. ఇందులో ఏకంగా నాలుగు శతకాలు బాదాడు. ఇన్ని పరుగులు చేసినా ఆర్సీబీ టైటిల్ గెలవకపోవడం విరాట్ను తీవ్ర నిరాశకు గురి చేసింది. ఇక ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ సీజన్లోనూ విరాట్ టాప్ స్కోరర్ (661 పరుగులు) గా ఉన్న విషయం తెలిసిందే. మరికొన్ని గంటల్లో సీఎస్కేతో ఆర్సీబీ కీలక మ్యాచ్ ఆడనుంది.

# టీమిండియా హెడ్ కోచ్‌గా గంభీర్?



- టీ20 ప్రపంచకప్ 2024తో ముగుస్తున్న ప్రస్తుత కోచ్ ద్రావిడ్ పదవీకాలం
- ఈ నేపథ్యంలోనే ఇటీవల హెడ్ కోచ్ పోస్టుకు బీసీసీఐ దరఖాస్తులకు ఆహ్వానం
- ఈ క్రమంలో ఇప్పుడు కోచ్ రేసులో తెరపైకి భారత మాజీ ఆటగాడు గౌతం గంభీర్ పేరు

భారత క్రికెట్ సీనియర్ పురుషుల జట్టు హెడ్ కోచ్ పోస్టుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఇటీవల దరఖాస్తుల్ని ఆహ్వానించిన విషయం తెలిసిందే. ఈ మేరకు గత సోమవారం ఒక ప్రకటన కూడా విడుదల చేసింది. ప్రస్తుతం టీమిండియా కోచ్గా ఉన్న రాహుల్ ద్రావిడ్ పదవీకాలం 2024 టీ20 వరల్డ్కప్తో ముగుస్తుంది. అంటే జూన్ చివరి నాటికి ద్రావిడ్ కోచ్గా వైదొలుగుతారు. అందుకే కొత్త కోచ్ కోసం బీసీసీఐ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ క్రమంలో ఇప్పుడు కోచ్ రేసులో కొత్త పేరు తెరపైకి వచ్చింది. అతడు మరెవరో కాదు. భారత జట్టు మాజీ ఆటగాడు, ప్రస్తుతం ఐపీఎల్లో కోల్కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) కు మెంటార్గా వ్యవహరిస్తున్న గౌతం గంభీర్.
గంభీర్ టీమిండియాకు తదుపరి హెడ్కోచ్గా రాబోతున్నాడా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. బీసీసీఐ సైతం రాహుల్ ద్రావిడ్ వారసత్వాన్ని గౌతీకి అప్పగించేందుకు సిద్ధంగా ఉన్నట్టు బోర్డు వర్గాల సమాచారం. ఇదే విషయమై గంభీర్తో బీసీసీఐ ప్రతినిధి ఒకరు చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. అలాగే అతడిని కోచ్ పదవికి దరఖాస్తు చేసే విధంగా మంతనాలు జరిపినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం.ఇక మెన్ ఇన్ బ్లూకు హెడ్కోచ్ రేసులో ఫ్లెమింగ్, లాంగర్, పాంటింగ్, నెహ్రా ఉన్నారని వార్తలు వస్తున్నాయి. భారత్ గెలిచిన రెండు ఐసీసీ ట్రోఫీ (2007, 2011) లలో భాగమైన గౌతం గంభీర్కు ఇప్పటిదాకా కోచ్గా పనిచేసిన అనుభవం లేదు. ఐపీఎల్లో అతడు 2022, 2023 సీజన్లలో లక్నో సూపర్ జెయింట్స్కు మెంటార్గా వ్యవహరించి ఈ సీజన్లో ఆ బాధ్యతను కేకేఆర్కు నిర్వర్తిస్తున్నాడు. హెడ్కోచ్ పదవికి దరఖాస్తు చేసేందుకు ఈ నెల 27 ఆఖరి గడువు కాగా అప్పట్లోగా గౌతీ ఏ నిర్ణయం తీసుకుంటాడనేది ఆసక్తికరంగా మారింది.
కాగా, కొత్త కోచ్ పదవీకాలం ఈ ఏడాది జులై 1 నుంచి 2027 డిసెంబర్ 31వ తేదీ వరకు ఉంటుందని బీసీసీఐ ఇటీవల విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. అంటే టీమిండియాకు కొత్తగా కోచ్ పదవికి ఎంపికయిన వ్యక్తి 2027 వన్డే ప్రపంచకప్ వరకు భారత జట్టుకు ప్రధాన కోచ్గా కొనసాగుతాడు. ఇక కోచ్ ఎంపిక ప్రక్రియలో దరఖాస్తుల సమగ్ర సమీక్ష, అభ్యర్థుల షార్ట్లిస్ట్, వ్యక్తిగత ఇంటర్వ్యూ ఉంటాయి.ఇదిలాఉంటే.. గౌతం గంభీర్ మెంటర్షిప్లో కోల్కతా జట్టు ఐపీఎల్ 17వ సీజన్లో అద్భుతమైన ప్రదర్శనతో దూసుకెళ్తోంది. ఇప్పటివరకు కేకేఆర్ 13 మ్యాచ్లలో 9 గెలిచింది. దీంతో 19 పాయింట్లతో పాయింట్ల పట్టికలో టాప్లో నిలిచింది. అలాగే నెట్ రనట్ కూడా +1.428 కలిగి ఉంది. కోల్కతా ఈ సీజన్లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే), రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్), పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్) తో జరిగిన మూడు మ్యాచ్లలో మాత్రమే ఓడింది.

## ముంబైకి రోహిత్ ఆఖరి మ్యాచ్ ఆడేశాడా?

### భారత మాజీ క్రికెటర్ పోస్ట్ వైరల్!



ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ ఆ జట్టుకు లాస్ట్ మ్యాచ్ ఆడేశాడా? ఐపీఎల్లో రోహిత్ మళ్లీ ముంబయి జెర్సీలో కనిపించడా? అంటే సామాజిక మాధ్యమాలలో నెటిజన్లు ఔననే అంటున్నారు. ఇటీవల కోల్కతా నైట్రైడర్స్ (కేకేఆర్) తో మ్యాచ్ సందర్భంగా రోహిత్ మాటలే ఈ వార్తలకు బలం చేకుర్చుతున్నాయి. దీంతో ముంబై తరఫున రోహిత్ కు లక్నో మ్యాచ్ ఆఖరిదని, వచ్చే సీజన్లో ఆ జట్టులో ఉండడన్న ప్రచారం జరుగుతోంది. నాదేముంది భాయ్ ఇదే చివరిది. ఒక్కొక్కటిగా అన్నీ మారిపోతున్నాయి. అదంతా వాళ్ల మీద ఆధారపడి ఉంది. నేను వాటన్నింటినీ పట్టించుకోను. ఏదేమైనప్పటికీ అది నా ఇల్లు భాయ్. ఆ దేవాలయాన్ని నేను నిర్మించాను అని రోహిత్ కేకేఆర్ కోచ్ అభిషేక్ నాయర్ తో అన్న మాటలు ఇటీవల వైరల్ అయ్యాయి. కోల్కతా ఫ్రాంచైజీ తమ అధికారిక ఖాతాలో పోస్ట్ చేసిన ఈ వీడియో నిమిషాల్లోనే వైరల్గా మారింది. దీంతో వెంటనే కేకేఆర్ అదే రోజు ఈ పోస్ట్ ను తొలగించింది.
ఇక ముంబై ఇండియన్స్ ఘోరమైన ప్రదర్శన కారణంగా ఈ ఐపీఎల్ సీజన్లో లీగ్ దశలోనే నిష్క్రమించిన తొలి జట్టుగా నిలిచిన విషయం తెలిసిందే. శుక్రవారం లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్జీ) తో ఎంఐ తన ఆఖరి లీగ్ మ్యాచ్ ఆడింది. ఈ మ్యాచ్ సందర్భంగా భారత మాజీ క్రికెటర్ వసీం జాఫర్.. రోహిత్ శర్మపై ఓ ట్వీట్ చేశాడు. ముంబై ఇండియన్స్ జెర్సీలో రోహిత్ శర్మను చూడడం బహుశా ఇదే ఆఖరిసారి అనే ఫీలింగ్ కలుగుతుంది అని జాఫర్ తన ట్వీట్లో పేర్కొన్నాడు. ఇప్పుడీ ట్వీట్ నెట్టింట వైరల్ అవుతోంది. ముంబై తరఫున రంజీల్లో 1996 నుంచి 2015 వరకు వసీం జాఫర్ ఆడాడు. ఇక ముంబైకే ఆడిన రోహిత్తో అతనికి మంచి సంబంధాలు ఉన్నాయి. హిట్మ్యాన్ ఎదుగుదలను దగ్గరి నుంచి చూసిన వసీం ఇలా పోస్ట్ చేయడంతో నెటిజన్లు ఎమోషనల్గా ఫీల్ అవుతున్నారు. వసీం భాయ్ మీరు చెప్పేది నిజమే కావొచ్చు అంటూ నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. ఇక లక్నోతో మ్యాచ్ జరుగుతున్నంతసేపు 'రోహిత్.. రోహిత్' నినాదాలతో వాంఖడే స్టేడియం మార్మోగిపోయింది. రోహిత్ సైతం ఈ మ్యాచ్ లో మెరుపు ఇన్నింగ్స్ (38 బంతుల్లో 68 పరుగులు) తో అదరగొట్టాడు. అతడికి ముంబై తరఫున ఇదే లాస్ట్ మ్యాచ్ అని భావించిన ఆడియెన్స్ రోహిత్ ఔటైన తర్వాత నిలబడి చప్పట్లతో గ్రాండ్ గా సెండాఫ్ ఇవ్వడం గమనార్హం.

# ధోనీ వల్లే కోహ్లి స్టార్ క్రికెటర్ అయ్యాడు : సునీల్ గవాస్కర్



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి, దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఐపీఎల్ 2024 సీజన్లో ఈ ఇద్దరి మధ్య చిన్నపాటి వాగ్వాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. విరాట్ కోహ్లి స్ట్రైక్రేట్పై గవాస్కర్ విమర్శలు గుప్పించగా.. కోహ్లి తనదైన శైలిలో తిప్పికొట్టాడు.కోహ్లి వ్యాఖ్యలపై గవాస్కర్ కూడా ఘాటుగా స్పందించాడు. దాంతో ఈ ఇద్దరి మధ్య సైలెంట్ వార్ నడుస్తోంది. ఇక ఈ సీజన్ ఫస్టాఫ్లో దారుణంగా విఫలమైన ఆర్సీబీ సెకండాఫ్లో దుమ్మురేపుతోంది. తొలి 8 మ్యాచ్లో ఒకే విజయం సాధించిన ఆర్సీబీ.. తర్వాత 5 మ్యాచ్లకు ఐదు గెలిచింది. ఈ వరుస విజయాలతో ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చిన ఆర్సీబీ.. చెన్నై సూపర్ కింగ్స్తో డూ ఆర్ డై మ్యాచ్కు రెడీ అయ్యింది. ఈ మ్యాచ్లో విజయం సాధించడంతో పాటు మెరుగైన రన్ రేట్ సాధిస్తేనే ఆర్సీబీకి ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కనుంది. దాంతో ఈ మ్యాచ్పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.
ఈ హైటెన్షన్ మ్యాచ్ నేపథ్యంలో అధికారిక బ్రాడ్ కాస్టర్ స్టార్ స్పోర్ట్స్తో మాట్లాడిన సునీల్ గవాస్కర్.. విరాట్ కోహ్లి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ధోనీ కారణంగా కోహ్లి స్టార్ క్రికెటర్ అయ్యాడని, అతనే లేకుంటే కోహ్లి ఈ స్థాయికి చేరేవాడు కాదని చెప్పాడు.'కెరీర్ ఆరంభంలో విరాట్ కోహ్లి ఇబ్బందులు పడ్డాడు. అతను నిలకడగా రాణించలేకపోయాడు. ఓ మ్యాచ్ ఆడితే మరో మ్యాచ్లో విఫలమయ్యాడు. అలాంటి పరిస్థితుల్లో విరాట్ కోహ్లికి ధోనీ అండగా నిలిచాడు. అతనికి వరుసగా అవకాశాలు ఇచ్చి అతనికి ఎక్స్ట్రా మూమెంటమ్ ఇచ్చాడు. దాంతోనే విరాట్ కోహ్లి ఈ స్థాయికి చేరగలిగాడు.'అని సునీల్ గవాస్కర్ చెప్పుకొచ్చాడు.
ఇక చెన్నై సూపర్ కింగ్స్ జట్టే ప్లే ఆఫ్స్ చేరుతుందని జోస్యం చెప్పాడు. ఎట్టి పరిస్థితుల్లో ఆర్సీబీ చేతిలో సీఎస్కే ఓడిపోదన్నాడు. కీలక మ్యాచ్లు గెలవడం సీఎస్కేకు వెన్నతో పెట్టి విద్య అని, ఆ జట్టుకు ఎన్నో ప్లే ఆఫ్స్, ఫైనల్స్ ఆడిన అనుభవం ఉందని గుర్తు చేశాడు.శనివారం జరిగే మ్యాచ్లో సీఎస్కే 201 పరుగుల లక్ష్యాన్ని విధిస్తే 18.1 ఓవర్లలోనే ఛేధించాలి. ఆర్సీబీ ముందుగా బ్యాటింగ్ చేసి 200 పరుగులు చేస్తే 18 పరుగుల తేడాతో విజయం సాధించాలి.అయితే ఈ మ్యాచ్కు వర్షం ముప్పు ఉంది. బెంగళూరు నగరంలో శనివారం వర్షం పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ములతో కూడిన వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ పేర్కొంది. ఇది ఆర్సీబీ అభిమానులను ఆందోళనకు గురి చేస్తోంది. ఎందుకంటే ఒకవేళ వర్షం కారణంగా మ్యాచ్ రద్దు అయితే, ఇరు జట్లకు చెరో పాయింట్లు లభిస్తుంది.

## వచ్చే సీజన్‌లో హార్దిక్‌పై బీసీసీఐ నిషేధం



ముంబై ఇండియన్స్ నయా కెప్టెన్ హార్దిక్ పాండ్యకు బిగ్ షాక్ తగిలింది. ఐపీఎల్ -2025 సీజన్లో తొలి మ్యాచ్కు హార్దిక్పై బీసీసీఐ నిషేధం విధించింది. అంతేగాక రూ. 30 లక్షల భారీ జరిమానా చెల్లించాలని ఆదేశించింది. అసలేం జరిగిందంటే.. వాంఖడే వేదికగా శుక్రవారం లక్నో సూపర్ జెయింట్స్తో జరిగిన మ్యాచ్లో ముంబై 18 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.
తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 214 పరుగులు చేసింది. నికోలస్ పూరన్ (75; 29 బంతుల్లో, 54, 86), కేఎల్ రాహుల్ (55; 41 బంతుల్లో, 34, 36) అర్ధశతకాలతో రాణించారు. నువాన్ తుషారా (3/28), పీయూష్ చావ్లా (3/29) చెరో మూడు వికెట్లతో సత్తాచాటారు. అనంతరం ఛేదనలో ముంబై 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 196 పరుగులు చేసింది. రోహిత్ శర్మ (68; 38 బంతుల్లో, 104, 36), నమన్ ధిర్ (62★; 28 బంతుల్లో, 44, 56) పోరాడారు. రవి బిష్ణోయ్ (2/37), నవీనుల్ (2/50) తలో రెండు వికెట్లు తీశారు. అయితే ఓటమి అనంతరం ముంబై కెప్టెన్ హార్దిక్పై ఐపీఎల్ నిర్వాహకులు భారీ జరిమానా విధించారు. స్లో ఓవర్ రేటు కారణంగా రూ. 30 లక్షలు కోత విధిస్తున్నట్లు తెలిపారు. హార్దిక్తో పాటు ముంబై ఇండియన్స్ ఆటగాళ్లకు ఫైన్ వేశారు. ఇంపాక్ట్ ప్లేయర్ రోహిత్ శర్మతో సహా రూ. 12 లక్షలు లేదా మ్యాచ్ ఫీజులో 50 శాతం.. ఏదీ తక్కువగా ఉంటే అది జరిమానా విధిస్తున్నామని పేర్కొన్నారు.స్లో ఓవర్ రేటు కారణంగా హార్దిక్ జరిమానాకు గురికావడం ఇది మూడో సారి. ఈ సీజన్లో అంతకుముందు రెండు సార్లు అతను ఫైన్ కట్టాడు. అయితే ఐపీఎల్ నిబంధనల ప్రకారం మూడోసారి స్లో ఓవర్ రేటుకు కారణమైన కెప్టెన్పై బీసీసీఐ.. లీగ్లో ఓ మ్యాచ్కు నిషేధం విధిస్తుంది. ఈ సీజన్లో ఇప్పటికే ముంబై ఇండియన్స్ మ్యాచ్లు ముగిశాయి. దీంతో వచ్చే సీజన్ ప్రారంభ మ్యాచ్కు హార్దిక్ దూరం కానున్నాడు. అంటే ఐపీఎల్-2025లో మొదటి మ్యాచ్కు హార్దిక్పై నిషేధం విధించారు.

# రోహిత్‌కు నీతా అంబానీ స్పెషల్ అవార్డు.. బుజ్జగింపులు షురూ!



ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మతో అంబానీ ఫ్యామిలీ బుజ్జగింపులు షురూ చేసింది. ముంబై ఫ్రాంచైజీకి రోహిత్ గుడ్ బై చెబుతాడనే భయంతో వేగంగా చర్యలు చేపడుతోంది. హిట్ మ్యాన్ ముంబై జట్టుతోనే ఉండేలా ఆ ఫ్రాంచైజీ సహయజమాని నీతా అంబానీ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. కాస్త సమయం దొరికితే చాలు, రోహిత్తో ఆమె కబుర్లు చెబుతున్నారు.
రోహిత్ శర్మను కాదని హార్దిక్ పాండ్యకు సారథి బాధ్యతలు అందించన విషయం తెలిసిందే. ఈ నిర్ణయంతో ముంబై ఇండియన్స్ జట్టులో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. జట్టు రెండు గ్రూప్లుగా ఏర్పడింది. ఆటగాళ్ల మధ్య సమన్వయం లోపించి ముంబై ఘోర పరాజయాలను మూటగట్టుకుంది. ఐపీఎల్-2024లో కేవలం నాలుగు విజయాలతో పాయింట్ల పట్టికలో ముంబై పదో స్థానంతో సీజన్ను ముగించింది. అంతేగాక ఫ్రాంచైజీ నిర్ణయంపై రోహిత్ తీవ్ర అసంతృప్తితో ఉన్నాడని, ఈ సీజన్ ముగిసిన వెంటనే ముంబై ఇండియన్స్తో బంధానికి ముగింపు పలుకుతాడని జోరుగా ప్రచారం సాగింది. శుక్రవారం లక్నో సూపర్ జెయింట్స్తో ముంబై తమ ఆఖరి లీగ్ మ్యాచ్ ఆడింది. కథనాలకు తగ్గట్లుగానే.. ఈ మ్యాచ్లో ఔటై పెవిలియన్కు చేరుతున్న రోహిత్కు స్టేడియంలోని ప్రేక్షకులంతా స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చారు. ఇదంతా చూస్తే రోహిత్కు ముంబై ఫ్యాన్స్ ఫేర్వెల్ ఇస్తున్నట్లుగా అనిపించింది.
దీంతో మ్యాచ్ ముగిసిన వెంటనే మైదానంలో రోహిత్తో కలిసి నీతా అంబానీ ప్రత్యేకంగా మాట్లాడారు. ముంబై ఫ్రాంచైజీతోనే ఉండమని రోహిత్కు సర్దిచెప్పినట్లుగా తెలుస్తోంది. అంతేగాక డ్రెస్సింగ్ రూమ్లో హిట్ మ్యాన్కు నీతా ప్రత్యేక అవార్డు ఇచ్చారు. రోహిత్ 38 బంతుల్లో 68 పరుగులు చేశాడని, స్పెషల్ ఇన్నింగ్స్ ఆడాడని, అందుకే ఈ అవార్డు అని చెప్పారు.
కానీ వాస్తవానికి రోహిత్ కంటే కుర్రాడు నమన్ ధిర్ అద్భుతంగా ఆడాడు. 28 బంతుల్లో అజేయంగా 62 పరుగులు చేశాడు. ముంబైను దాదాపు గెలిపించేంత పనిచేశాడు. ముంబై ఓటమి ఖాయమని భావించిన తరుణంలో గొప్పగా పోరాడి మ్యాచ్ స్వరూపాన్ని మార్చాడు. కానీ నమన్కు అవార్డు ఇవ్వకుండా రోహిత్కు ప్రత్యేక మెడల్స్ ఇవ్వడం గమనార్హం. ఇదంతా చూస్తుంటే రోహిత్తో బుజ్జగింపులు చేస్తున్నట్లుగా అనిపిస్తుందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

### హైదరాబాద్‌లో స్కూల్ విద్యార్థులతో కలిసి

## ప్యాట్ కమిన్స్ గల్లీ క్రికెట్..



ఐపీఎల్ 2024లో సన్రైజర్స్ హైదరాబాద్ కు కెప్టెన్ వ్యవహరిస్తున్న ఆస్ట్రేలియా స్టార్ బౌలర్ ప్యాట్ కమిన్స్ హైదరాబాద్ లో సందడి చేశాడు. చంపాపేట పరిధిలోని కర్మన్ఘాట్లో ఉన్న ఓ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి శుక్రవారం సరదాగా క్రికెట్ ఆడాడు. ఇందుకు సంబంధించిన ఓ చిన్న వీడియో క్లిప్ నెట్టింట వైరల్ గా మారింది. స్కూల్ ఆవరణలోని గ్రౌండ్ లో కమిన్స్ బ్యాట్ పట్టగా ఓ విద్యార్థి బౌలింగ్ చేయడం ఆ వీడియోలో కనిపించింది. వేసవి సెలవుల నేపథ్యంలో పాఠశాల ఏర్పాటు చేసిన బూట్ క్యాంపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమిన్స్ హాజరై విద్యార్థులను ఇలా ఉత్తేజపరిచాడు. ప్యాట్ కమిన్స్ గత కొన్ని రోజులుగా హైదరాబాద్ సంస్కృతిలో భాగమయ్యేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఇప్పటికే పలుమార్లు రోడ్డు పక్కన అమ్మే పావ్ బాజీ లాంటి డిషెస్‌ను అతను ఎంతో ఇష్టంగా తిన్నాడు. కుటుంబ సభ్యులతో కలసి హైదరా బాదీ బిర్యానీని కూడా టేస్ట్ చేశాడు. కొద్దికొద్దిగా తెలుగులోనూ మాట్లాడి అభి మానులను అలరిస్తున్నాడు. తాజాగా అల్లు అర్జున్ నటిస్తున్న పుష్ప 2 చిత్రంలో పాపులర్ అయిన హుక్ స్టెప్ ను వేసి చూపించి ఫ్యాన్స్ ను ఫిదా చేశాడు.

## రోహిత్ చెప్పింది కరెక్ట్.. జైషా ఏం చేస్తాడో మరి?



ఇంపాక్ట్ సబ్స్టిట్యూట్ ప్లేయర్ రూల్పై టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి కీలక వ్యాఖ్యలు చేశాడు. ఇది బౌలర్ల పాలిట శాపంగా మారుతుందని అన్నాడు. ఈ నిబంధనతో ప్రతి బంతి బౌండరీకి వెళ్లేలా పరిస్థితి తయారైందని అన్నాడు. అలాగే ధోనీతో ఇవాళ తనకి చివరి మ్యాచ్ అవుతుందేమో అని పేర్కొన్నాడు. 'జియో సినిమా'తో ఆసక్తికర విషయాలను కోహ్లి పంచుకున్నాడు.
మ్యాచ్లో సందర్భాన్ని బట్టి ఓ ఆటగాడికి బదులుగా మరో ప్లేయర్ను జట్టులోకి తీసుకురావడమే ఇంపాక్ట్ సబ్స్టిట్యూట్ రూల్. టాస్ సమయంలో కెప్టెన్ తుది జట్టుతో పాటు అయిదుగురు పేర్లను సబ్స్టిట్యూట్ ఫీల్డర్లుగా ప్రకటిస్తాడు. ఈ అయిదుగురులో ఒకరు ఇంపాక్ట్ ప్లేయర్గా బరిలోకి దిగవచ్చు. అయితే ఈ నిబంధనపై విమర్శలు వెల్లువెత్తున్నాయి.
ఈ రూల్తో ఆల్రౌండర్లు వెలుగులోకి రాలేకపోతున్నారని, ఇది భారత క్రికెట్ భవిష్యత్కు ప్రమాదకరమని మాజీలు, ప్రస్తుత క్రికెటర్లు పేర్కొన్నారు. అంతేగాక ఇది బౌలర్లకు తీవ్ర నష్టాన్ని గురిచేస్తుందని అన్నారు. ఇంపాక్ట్ ప్లేయర్ రూల్తో జట్టులో అదనపు బ్యాటర్ వస్తుండటంతో, మిగిలిన బ్యాటర్లు స్వేచ్ఛగా విధ్వంసం సృష్టిస్తున్నారు. అందుకే ఈ సీజన్లో భారీ స్కోరు నమోదవుతున్నాయని మాజీల వాదన. అలాగే అదనపు బౌలర్ను తీసుకోవడంతో ఆల్రౌండర్లు బౌలింగ్ చేయలేకపోతున్నారు.
ఇంపాక్ట్ ప్లేయర్ రూల్పై తాజాగా విరాట్ కోహ్లి కూడా స్పందించాడు. "ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధన గురించి రోహిత్ శర్మ చెప్పిన వ్యాఖ్యలతో నేను ఏకీభవిస్తున్నాను. దాని వల్ల ప్రతి బంతి ఫోర్ లేదా సిక్సర్గా మారుతుందేమో అని బౌలర్లు అభిప్రాయపడుతున్నారు. దీని గురించి బీసీసీఐ కార్యదర్శి జై షా స్పందించాడని, పునఃసమీక్షిస్తామని వెల్లడించాడని తెలిసింది. ఏం జరుగుతుందో చూడాలి"
"ధోనీతో నేను మళ్లీ ఆడే అవకాశం ఉండొచ్చు. లేదా ఇదే చివరి మ్యాచ్ కావొచ్చు. ఎవరికి తెలుసు? అయితే ఇది అభిమానులకు ఎంతో ఆస్వాదించే క్షణాలు. భారత్ తరఫున మహీతో కలిసి ఎన్నో ఏళ్లుగా కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాను. అతను ఎన్నో మ్యాచ్లను గెలిపించాడని అందరికీ తెలుసు" అని కోహ్లి అన్నాడు. చిన్నస్వామి స్టేడియం వేదికగా ఇవాళ చెన్నై సూపర్ కింగ్స్తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనున్న విషయం తెలిసిందే. ప్లేఆఫ్స్కు చేరుకోవడానికి ఇరు జట్లకు ఈ మ్యాచ్ ఎంతో కీలకం.

## ఇది ముగిసింది... మా మామ టీమ్‌కు వెళ్తున్నా : కేఎల్ రాహుల్

ఐపీఎల్-2024ను లక్నో సూపర్ జెయింట్స్ విజయంతో ముగించింది. వాంఖడే వేదికగా ముంబై ఇండియన్స్తో జరిగిన మ్యాచ్లో లక్నో 18 పరుగుల తేడాతో నెగ్గింది. 14 మ్యాచ్లో ఏడింట్లో గెలిచి 14 పాయింట్లు సాధించింది. సీఎస్కేతో సమానమైన పాయింట్లు సాధించినప్పటికీ నెట్ రన్ రేటు కారణంగా ఆ జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించింది. విజయానంతరం లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ కేఎల్ రాహుల్ మాట్లాడాడు. ప్లేఆఫ్స్కు అర్హత సాధించకపోవడం నిరాశ కలిగిస్తుందని అన్నాడు. "సీజన్ ప్రారంభంలో మా జట్టు ఎంతో బలమైనది, అన్ని విభాగాల్లో పటిష్టమైనదిగా భావించాను. కానీ జట్టులో ఆటగాళ్లకు గాయాలయ్యాయి. ఇది ప్రతి టీమ్కు జరుగుతుంటుంది. సమష్టిగా మేం సత్తాచాటలేకపోయాం. ఇవాళ మ్యాచ్లో చేసిన ప్రదర్శన మరిన్ని మ్యాచ్లోనూ చేయాల్సింది. కానీ దురదృష్టవశాత్తు చేయలేకపోయాం"
"జట్టులోని భారత పేసర్ల కోసం మా ఫ్రాంచైజీ ఎంతో పెట్టుబడి పెట్టింది. ఇది కేవలం రెండు నెలలు మాత్రమే కాదు, ఏడాది మొత్తానికి ఖర్చు చేసింది. మోర్నె మోర్కెల్ దగ్గర శిక్షణ కోసం మయాంక్ యాదవ్, యుద్విర్ సింగ్లను దక్షిణాఫ్రికా పంపించాం. వాళ్ల కష్టం ఫలించింది. నికోలస్ పూరన్ గొప్పగా ఆడాడు. మా అంతర్జాతీయ సీనియర్ ఆటగాళ్లు తమ స్థానాల్లో ఆడుతూ ఒత్తిడి జయించాలని అనుకున్నాం."ఈ సీజన్లో నా బ్యాటింగ్ గురించి ఎంతో నేర్చుకున్నాను. ముందు రోజుల్లో టీ20 ఫార్మాట్ మ్యాచ్లు తక్కువగా ఉన్నాయి. పొట్టి ఫార్మాట్లో తిరిగి టీమిండియాలో చోటు దక్కించుకోవాలి. మిడిలార్డర్ లేదా ఇతర స్థానంలోనా అని తెలియదు. ఇక ఇప్పుడు మా మామ టీమ్కు వచ్చాను. ఆయనతో కలిసి వరల్డ్ కప్లో 'శర్మ జీ కా బేటా'కి సపోర్ట్ చేస్తాను" అని కేఎల్ రాహుల్ అన్నాడు.

# లేడీ మన్నార్‌తో బాలయ్య





నందమూరి బాలకఎష్ణ దాదావు రెండు నెలల రాజకీయాల తర్వాత ఎట్టకేలకు సినిమా షూటింగ్ లో జాయిన్ అయ్యాడు. బాబీ దర్శకత్వంలో రూపొందుతున్న ఇంకా టైటిల్ ఖరారు కాని సినిమాలో కీలక పాత్రలో శ్రీయా రెడ్డి నటిస్తుంది అంటూ చాలా రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం బాలయ్య తో పాటు శ్రీయా రెడ్డి కూడా షూటింగ్ లో పాల్గొంటుందని చిత్ర యూనిట్ సభ్యుల ద్వారా సమాచారం అందుతోంది. ఈ మధ్య కాలంలో శ్రీయా రెడ్డిని అత్యంత పవర్ ఫుల్ పాత్రల్లో చూశాం. ముఖ్యంగా సలార్ లో రాధా రమా మన్నార్ పాత్రలో ఆమె నటనకు ఎంతటి ప్రశంసలు దక్కాయో అందరూ చూశారు. కనుక ఆ స్థాయి పవర్ ఫుల్ పాత్రనే దర్శకుడు బాబీ కూడా తన సినిమాలో ఇచ్చినట్లుగా తెలుస్తోంది. బాలయ్య సినిమాలో విలన్స్ గా పవర్ ఫుల్ పాత్రల్లో మగాళ్లు కనిపిస్తారు. అయితే ఈసారి లేడీ విలన్‌తో బాలయ్య ఢీ కొట్టే అవకాశాలు కనపిస్తున్నాయి. ప్రస్తుతం ఇద్దరి కాంబో సన్నివేశాల చిత్రీకరణ జరువుతున్న నేపథ్యంలో ఎప్పుడెప్పుడు వీరి కాంబో సన్నివేశాలు స్క్రీన్ పై చూస్తామా అంటూ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బాలయ్య మరియు బాబీ మూవీ కి సంబంధించిన విడుదల తేదీ విషయంలో అతి త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయి. వాల్తేరు వీరయ్య సినిమా తర్వాత బాబీ దర్శకత్వంలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. పైగా బాలయ్య కూడా వరుసగా మూడు విజయాల తర్వాత ఈ సినిమాను చేస్తున్నాడు. ఎలా చూసినా కూడా ఈ సినిమా పక్కా కమర్షియల్ హిట్ అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

# డైరెక్టర్స్ డే కు రండి
## సీఎం ను ఆహ్వానించిన దర్శకులు



దర్శకరత్న దాసరి నారాయణరావు జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే డైరెక్టర్స్ డే సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు. డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రసిడెంట్ వీరశంకర్ తో పాటు అనిల్ రావిపూడి, హరీష్ శంకర్, వశిష్ట.. పలువురు డైరెక్టర్స్ సీఎం రేవంత్ రెడ్డిని కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్చం అందచేసి ఈవెంట్ కి ఆహ్వానించారు. అయితే సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించడానికి రామ్ గోపాల్ వర్మ కూడా వెళ్లడం విశేషం. ఆర్జీవీ కూడా సీఎం రేవంత్ ని కలవడం చర్చగా మారింది. అసలు ఇలాంటి అసోసియేషన్ కార్యక్రమాలకు ఎప్పుడూ రాని ఆర్జీవీ ఇప్పుడు సీఎం రేవంత్ ని ఆహ్వానించడానికి వెళ్లడంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఆర్జీవీ గతంలో రేవంత్ ని అభినందిస్తూ పలుమార్లు ట్వీట్స్ కూడా చేసారు. సీఎం రేవంత్ రెడ్డి, ఆర్జీవీ ఉన్న ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీంతో డైరెక్టర్స్ డే ఈవెంట్లో ఆర్జీవీ, సీఎం రేవంత్ కూడా పాల్గొనబోతున్నట్టు తెలుస్తుంది.

# సిరివెన్నెల సీతారామశాస్త్రికి నివాళిగా
## నా ఉచ్ఛ్వాసం కవనం కర్టెన్ రైజర్



దిగ్గజ సినీ గీత రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రికి నివాళిగా రూపొందిన కార్యక్రమం నా ఉచ్ఛ్వాసం కవనం. శఎతిలయ ఫౌండేషన్ నిర్వహణలో ఈ కార్యక్రమానికి రామ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. సిరివెన్నెల పాటల అంతరంగాన్ని ఆవిష్కరించే ఈ కార్యక్రమం ఈటీవీలో ప్రతి ఉదయం 9.30 గంటలకు ప్రసారం కానుంది. తాజాగా నా ఉచ్ఛ్వాసం కవనం ప్రోగ్రాం కర్టెన్ రైజర్ ఈవెంట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు. ప్రముఖ దర్శకుడు కఎష్ణవంశీ ఈ కార్యక్రమానికి హాజరై టీజర్ ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా సిరివెన్నెల సీతారామశాస్త్రి సోదరుడు శ్రీరామ్ శాస్త్రి మాట్లాడుతూ – మనమంతా ఒక కారణంతో ఈ భూమ్మీదకు వస్తాం. అలా ఒక బఎహత్తరమైన బాధ్యతతో పుట్టారు అన్నయ్య సీతా రామశాస్త్రి. తన కర్తవ్యాన్ని ముగించి వెళ్లిపోయారు. ఉన్నంతకాలం శ్రమ చేస్తూనే ఉన్నారు. ఎన్నో విలువైన పాటలను మనకు అందించారు. ఆ పాటలతో సమాజాన్ని మేల్కొలిపారు. అన్నయ్య సినిమా పాటల రచయిత కాకుండా ఇంకా గొప్ప స్థాయిలో ఉండేవారని కొందరు అంటారు కానీ అన్నయ్య ఆ మాట ఒప్పుకోడు. సినిమా మాధ్యమం వల్లే ఇంత విస్తఎతంగా తన పాట ప్రజల్లోకి వెళ్లిందని అనేవారు అన్నారు. దర్శకుడు కఎష్ణవంశీ మాట్లాడుతూ –నాకు సీతారామశాస్త్రి గారు చాలా కాలంగా తెలుసు. ఆయన పరిచయం ఒక అదఎష్టంగా భావిస్తా. నేను ఏ సినిమా మొదలుపెట్టినా ముందు సీతా రామశాస్త్రి గారి దగ్గరకు వెళ్లి పాటల గురించి డిస్కస్ చేస్తుండేవాడిని. నా కొత్త సినిమా మొదలుపెట్టా లని ఆరేడు నెలల నుంచి ప్రయత్నిస్తున్నా. కానీ పాటలు ఏం చేయాలో అర్థం కావడం లేదు. శాస్త్రి గారు లేకపోవడం వల్ల అనాథగా మారిన భావన కలుగుతోంది. శాస్త్రి గారి గురించి ఇంత మంచి ఈ కార్యక్రమం శ్రీరామ్ కు , పార్థసారధి నా కతజ్ఞతలు చెబుతున్నా అన్నారు.

# హనీమూన్ ఎక్స్‌ప్రెస్ లోని మూడో పాటను విడుదల



ఎన్ ఆర్ ఐ ఎంటర్టైన్మెంట్స్ (యు ఎస్ ఎ) సమర్పణలో న్యూ రీల్ ఇండియా ఎంటర్టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకం పై చైతన్య రావు, హెబ్బా పటేల్ హీరో, హీరోయిన్ గా నటించిన చిత్రం హనీమూన్ ఎక్స్ప్రెస్. తనికెళ్ల భరణి మరియు సుహాసిని ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి బాల రాజశేఖరుని రచయిత దర్శకుడు. కళ్యాణి మాలిక్ సంగీతం అందించగా కె కె ఆర్ మరియు బాల రాజ్ సంయుక్తంగా ఈ రొమాంటిక్ కామెడీ ని నిర్మించారు. ఇప్పటికే హనీమూన్ ఎక్స్ప్రెస్ చిత్రం నుంచి సంగీత దర్శకుడు కళ్యాణి మాలిక్ స్వరపరిచిన రెండు రొమాంటిక్ మెలోడీ పాటలు విడుదలై ఇంటర్నెట్ లో ట్రెండింగ్ లో నిలిచాయి. ఇప్పుడు ఈ చిత్రం నుంచి మూడో పాటను యాక్షన్ హీరో అడివి శేష్ చేతుల మీదుగా విడుదల చేశారు చిత్ర యూనిట్. గూఢచారి 2 మరియు డెకాయిట్ చిత్రాలతో బిజీగా ఉన్నా అడివి శేష్, దర్శకుడు బాల గారి చిరకాల పరిచయం వలన అన్నపూర్ణ 7 ఎకరాల ప్రాంగణంలో హనీమూన్ ఎక్స్ప్రెస్ లో క్యూట్ గా స్వీట్ గా అనే అందమైన లిరికల్ పాటను వీక్షించి విడుదల చేశారు. అనంతరం అడివి శేష్ మాట్లాడుతూ క్యూట్ గా స్వీట్ గా పాట చాలా స్వీట్ గా ఉంది, సాహిత్యం చాలా బాగుంది అని కొనియాడారు. చిత్రం మంచి విజయం సాధించాలి అని కోరుకున్నారు.

# యమసందడిగా ఐ-20



పి.ఎన్.ఆర్ ప్రొడక్షన్స్ సమర్పణలో ఆవిష్కార్ మూవీ క్రియేషన్స్ పతాకంపై సూగూరి రవీంద్ర దర్శకత్వంలో పి.బి.మహేంద్ర నిర్మించిన న్యూ ఏజ్ యాక్షన్ థ్రిల్లర్ ఐ – 20. బివేర్ ఆఫ్ గర్ల్స్ అనేది ఉప శీర్షిక. కొమ్ము మనోహర దేవి సహ నిర్మాత. సూర్యరాజ్ – మెరీనా సింగ్ జంటగా నటించిన ఈ చిత్రం పాటలు, ప్రచారచిత్రం ప్రసాద్ ల్యాబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విడుదల చేశారు. ప్రముఖ ఆడియో సంస్థ మధుర ఆడియో ద్వారా ఈ చిత్రం పాటలు లభ్యం కానున్నాయి. తెలుగు నిర్మాతల మండలి అధ్యక్షులు కె.ఎల్.దామోదర్ ప్రసాద్, ప్రముఖ దర్శక నిర్మాత లయన్ సాయి వెంకట్, ప్రముఖ దర్శకులు వి.సముద్ర ముఖ్య అతిథులుగా హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. సినిమా ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# మక్కల్ సెల్వన్ ఏసీఈ ఫస్ట్ లుక్

విజయ్ సేతుపతి, రుక్మిణి వసంత్ లీడ్ రోల్స్‌లో ఆరుముగ కుమార్ దర్శకత్వంలో ఓ కమర్షియల్ ఎంటర్టైనర్ రూపొందుతోంది. యోగి బాబు, పి.ఎస్. అవినాష్, దివ్య పిళ్లై, బబ్లూ, రాజ్కుమార్తో పాటు పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కరణ్ బహదూర్ రావత్ సిని మాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, జస్టిన్ ప్రభాకరన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైనింగ్ ఎ.కె. ముత్తు, ఆర్. గోవిందరాజ్ ఎడిటింగ్. 'ఏసీఈ' అనే డిఫరెంట్ టైటిల్ తో రూపొందుతున్న ఈ కంప్లీట్ కమర్షియల్ ఎంటర్టైనర్ 7సిఎస్ ఎంటర్‌టైన్మెంట్ గ్రాండ్‌గా నిర్మిస్తుంది. సోషల్ మీడియా, ఇంటర్నెట్‌లో రివీల్ చేసిన ఫస్ట్ లుక్ లో విజయ్ సేతుపతి యూత్‌ఫుల్ లుక్, స్మోకింగ్ పైప్, డైస్ వేస్తూ కని పించి అందరినీ ఆకర్షించారు. ఇది సినిమా గురించి అభిమానులలో క్యూరియాసిటీని పెంచింది. స్టార్ కాస్ట్, ఆకట్టుకునే నేపథ్య సంగీతం, విజయ్ సేతుపతి ఆన్ స్క్రీన్ ప్రెజెన్స్ని ప్రజెంట్ చేసిన ఈ సినిమా టీజర్ అభిమానులను ఆకట్టుకుంది. జూదం, తుపాకులు, పేలుళ్లు, రాబరీస్, బైక్ ఛేజింగ్ వంటి అంశాలు అలరించాయి. టీజర్లో యోగి బాబు కామిక్ రియాక్షన్ హ్యూమర్ రేకెత్తిస్తుంది. ఇది సినిమా హిలేరియస్ క్రైమ్–కామెడీ థ్రిల్లర్‌గా ఉంటుందని తెలియ జేస్తుంది. ఈ విజువల్ గ్లింప్స్, టైటిల్ ప్రివ్యూ, జస్టిన్ ప్రభాక రన్ కంపోజ్ చేసిన అద్భుతమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో పాటు యానిమేటెడ్ ఫార్మాట్లో పాత్రల యొక్క ముఖ్యమైన అంశాలు రివీల్ చేయడం వల్ల ఆన్‌లైన్‌లో సంచలనం సఎష్టిస్తోంది.



# సుమయా రెడ్డి బర్త్ డే స్పెషల్ పోస్టర్



అనంతవురం నుంచి వచ్చిన అచ్చమైన, స్వచ్ఛమైన తెలుగమ్మాయి సుమయా రెడ్డి నిర్మాతగా, హీరోయిన్గా, కథా రచయితగా డియర్ ఉమ చిత్రంతో తన అదఎష్టాన్ని పరీక్షించుకోబో తున్నారు. సుమయా రెడ్డి, పఎథ్వీ అంబర్ హీరో హీరోయిన్లుగా సుమ చిత్ర ఆర్ట్స్ బ్యానర్ మీద సుమయా రెడ్డి నిర్మించిన చిత్రం డియర్ ఉమ. ఈ చిత్రానికి సాయి రాజేష్ మహాదేవ్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదల చేసిన పోస్టర్, టీజర్, నవ్వుతుంటనే అనే సాంగ్ అందరినీ ఆకట్టుకున్నాయి. సుమయా రెడ్డి పుట్టిన రోజు (మే 18) సందర్భంగా డియర్ ఉమ నుంచి స్పెషల్ పోస్టర్ మరియు సాంగ్ను రిలీజ్ చేశారు. సుమయా రెడ్డి బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన నీవెవ్వరో అనే మెలోడీ పాట శ్రోతలను ఆకట్టుకునేలా ఉంది. ఈ మూవీ నుంచి వస్తోన్న ప్రతీ అప్డేట్ ఆడియెన్స్లో అంచనాలు పెంచేస్తోంది. మంచి ఫీల్ గుడ్ లవ్ స్టోరీని చూడ బోతున్నామనే హింట్ను చిత్ర యూనిట్ ఇస్తోంది. ఈ మూవీతో కథా రచయితగా సుమయా రెడ్డి తన అభిరుచిని చాటుకునేలా ఉన్నారు.

# ఇట్లు మీ సినిమా పోస్టర్

లిటిల్ బేబీస్ క్రియేషన్స్ పతాకంపై నోరి నాగ ప్రసాద్ నిర్మాతగా, హరీష్ చావా దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రం ఇట్లు... మీ సినిమా. అభిరామ్, వెన్నెల, మనోహర్, పవన్, కృాఎష్ణ, మంజుల హీరో హీరోయిన్లుగా, ఎఫ్2 ఫేమ్ ప్రదీప్, అమ్మ రమేష్ ప్రధాన పాత్రలలో నటిస్తున్నారు. ఇటీవల సీనియర్ దర్శకుడు కోదండరామి రెడ్డిగారి చేతులమీదుగా ఇట్లు... మీ సినిమా పోస్టర్ లాంచ్ చేశారు. నలుగురు యువకులు తమకున్న ఫ్యాషన్ తో, సినిమా రంగానికి వచ్చి వాళ్లు ఎదుర్కొన్న సవాళ్లు ఏంటి, వాళ్ళు సినీ ఇండస్ట్రీలో సక్సెస్ అయ్యారా లేదా అన్నది కదాంశం. లవ్, రొమాన్స్, కామెడీ, సెంటిమెంట్ కలగలసిన చిత్రం ఇట్లు... మీ సినిమా. ప్రతి సినిమా వ్యక్తి ఇది నా కథ, అని ఫీలయ్యే లాగా ఉంటుంది. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంది. మీరావలి అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ప్రస్తుతం ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలు జరువుకుంటోంది అన్నారు.



# జూన్ 14న నీ దారే నీ కథ

వంశీ జొన్నలగడ్డ దర్శకత్వం వహించిన, ఈ సంగీత ఆధారిత కథ ఆకర్షణీయమైన సినిమాటిక్ అనుభవాన్ని అందిస్తుంది, యువత మరియు ఆకర్షణీయమైన కథాంశంతో మనసును కదిలించే సంగీతాన్ని మిళితం చేస్తుంది. ఈ చిత్రం అభిరుచి, స్నేహం, మన కలలను సాధించాలనే సంకల్పం తండ్రీ కొడుకుల మధ్య ఉన్న బంధం వంటి ఇతివ ఎత్తాలను కలిగి ఉంది. ప్రేక్షకులు భావోద్వేగాల రోలర్కోస్టర్ లా ఫీల్ అవుతారు.



# మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ సంతాన ప్రాప్తిరస్తు

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా సంతాన ప్రాప్తిరస్తు సినిమా ఇవాళ హైదరాబాద్ లో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా సంతాన ప్రాప్తిరస్తు సినిమా తెరకెక్కనుంది. ఈ సినిమా ముహూర్తవు సన్నివేశానికి నిర్మాత, వ్యాపారవేత్త అంబికా కఎష్ణ కెమెరా స్విచ్ఛాన్ చేయగా...వసుధ ఫౌండేషన్ ఛైర్మన్ మంతెన వెంకట రామరాజు క్లాప్ నిచ్చారు. మధుర శ్రీధర్ రెడ్డి ఫస్ట్ షాట్ డైరెక్షన్ చేశారు. ఇద్దరు ప్రొడ్యూసర్స్ స్క్రిప్ట్ ను దర్శకుడు సంజీవ్ రెడ్డికి అందజేశారు.



# సిద్దార్థ్ 40 అనౌన్స్ మెంట్


సక్సెస్ ఫుల్ పాన్–ఇండియన్ యాక్టర్ సిద్ధార్థ్ చిత్ర పరిశ్రమలో 21 సంవత్సరాల అద్భుతమైన ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. ప్రతి పరిశ్రమలో శాశ్వత ప్రభావాన్ని చూపారు. అతను ఎంచుకునే కథలు, పాత్రల, అసాధారణమైన పెర్ఫార్మెన్స్ తో అద్భుతంగా అలరిస్తున్నాయి. బాలీవుడ్లో 'రంగ్ దే బసంతి'తో చెరగని ముద్ర వేశారు. తెలుగులో 'బొమ్మరిల్లు'తో ప్రేక్షకుల మన్ననలు పొందారు. తమిళ పరిశ్రమలో పలు జోనర్లలో మెరిసి.. సినిమా, నటనపై తనకున్న గొప్ప అభిరుచిని చూపించారు సిద్ధార్థ్. ఆయన లేటెస్ట్ ప్రాజెక్ట్ 'చిత' ప్రేక్షకుల హఎదయాల్లో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. ఇప్పుడు, సిద్ధార్థ్ 'సిద్ధార్థ్ 40'( వర్కింగ్ టైటిల్) పేరుతో మరో ఎక్సయిటింగ్ మూవీ కోసం కోసం మంచి యూనిట్ తో



చేతులు కలిపారు. ఈ అప్ కమింగ్ ప్రాజెక్ట్ను '8 తొట్టక్కల్'తో పేరుపొందిన శ్రీ గణేష్ దర్శకత్వం వహిస్తున్నారు. బ్లాక్ బస్టర్ హిట్ 'మావీరన్' నిర్మాత అరుణ్ విశ్వ శాంతి టాకీస్పై తెలుగు– తమిళ్‌లో ఈ చిత్రాన్ని నిర్మించ నున్నారు. హీరో సిద్ధార్థ్ మాట్లాడుతూ యూనివర్సల్ ఆడియన్స్ అభిరుచులను ఆస్వాదించే మంచి కంటెంట్ను అందించాలనే దఎక్పథాన్ని కలిగి ఉన్న మన పరిశ్రమలోని యంగ్ టీంతో కలిసి పని చేస్తున్నందుకు నేను చాలా సంతోషంగా ఉన్నాను. సినిమా ఔత్సాహికులు, ఫ్యామిలీస్ 'చిత్త'పై తమ ప్రేమను కురిపించారు ఇది వారి భావాలను హత్తు కుని, మంచి కథలను ఎంచుకోవడానికి నాలో మరింత బాధ్యతను నింపింది. నేను చాలా స్క్రిప్ట్ విన్నాను, శ్రీ గణేష్ చెప్పిన కథ నాకు ఎంతగానో నచ్చింది. ప్రేక్షకులపై ప్రభావం చూపే సినిమాలను తీయడమే నిర్మాతల ఆనందం. అలాంటి మంచి నిర్మాత అరుణ్ విశ్వతో పని చేయడం ఆనందంగా వుంది. ఆయన మంచి సినిమాతో పరిశ్రమను ఉన్నతంగా తీర్చిదిద్దాలని కలలు కనే నిర్మాత. మా అంకితభావం, పాషన్ తో ప్రేక్షకులకు ఆహ్లాదకరమైన అనుభూతిని అందించే అద్భుతమైన సినిమాని అందిస్తాయనే నమ్మకం నాకుంది అన్నారు.

# సిల్క్ శారీ ప్రీ రిలీజ్ ఈవెంట్ 24న రిలీజ్

వాసుదేవ్ రావు, రీవా చౌదరి, ప్రీతి గోస్వామి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా సిల్క్ శారీ. ఈ చిత్రాన్ని చాహత్ బ్యానర్ పై కమలేష్ కుమార్ నిర్మిస్తున్నారు. సరికొత్త రొమాంటిక్ లవ్ స్టోరితో దర్శకుడు టి. నాగేందర్ రూపొందిస్తున్నారు. సిల్క్ శారీ సినిమా ఈ నెల 24న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో నటుడు మురళీ మోహన్, హీరో శ్రీకాంత్, నటులు శివాజీ రాజా, ఉత్తేజ్ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత కమలేష్ కుమార్ మాట్లాడుతూ – సిల్క్ శారీ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు వచ్చిన పెద్దలు మురళీ మోహన్, హీరో శ్రీకాంత్, నటులు శివాజీ రాజా, ఉత్తేజలకు థ్యాంక్స్ చెబుతున్నా. ఒక మంచి మూవీతో టాలీవుడ్ లోకి నిర్మాతగా అడుగుపెట్టడం సంతోషంగా ఉంది. ఇకపైనా మా చాహత్ బ్యానర్ పై రెగ్యులర్ గా సినిమాలు రూపొందిస్తాం. మీ సపోర్ట్ కావాలని కోరుకుంటున్నా.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.